www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
12 అనంతపురం
సోమవారం 21 ఆగస్టు 2017



- ముందస్తు ప్రణాళికల అమలులో నిర్లక్ష్యం
- జిల్లాకు 1.12 లక్షల క్వింటాళ్ల విత్తనాల పంపిణీ లక్ష్యం..
- ఉచితంగా ఏడు రకాల విత్తనాల పంపిణీకి నిర్ణయం
- ఇప్పటి వరకు జిల్లాలో 8,600 క్వింటాళ్ల నిల్వలు
- ప్రతిరోజూ 2వేల క్వింటాళ్ల వరకు సరఫరా చేస్తున్న ఏపీసీడ్స్
- జిల్లాలో ఐదు రకాలే నిల్వ.. అందులోనూ అరకొరే..
- ఆశించిన స్థాయిలో సరఫరా అయ్యేనా..?
- గ్రామాల వారీగా షెడ్యూల్ ఇవ్వకుండా పంపిణీ మొదలు
- మంత్రి ఆదేశాలతో వ్యవసాయ అధికారుల అప్రమత్తం

ప్రత్యామ్నాయ

'విత్తన సంకటం'..!


5లో





> నార్పల మండలం కేశేపల్లి గ్రామానికి చెందిన ఓ యువకుడు నాలుగు రోజుల క్రితం అనంతపురం నగరంలో రెడీమేడ్ దుస్తులు కొనుగోలు చేసేందుకు వచ్చాడు. రెండు ప్యాంట్లు, ఒక షర్ట్ తీసుకున్నాడు. ఒక్కో దానిపై రూ.850 నుంచి రూ.900 వరకు ఎంఆర్‌పీ ఉంది. మూడింటిపైనా డిస్కౌంట్ పోనూ రూ. 2400 ఇవ్వాలన్నాడు. అయితే అంత ధర ఇవ్వలేననడంతో చివరికి ఆ మూడింటినీ రూ.1900లకు విక్రయించాడు. ఆ మేరకు బిల్లు కూడా ఇచ్చాడు. అందులోనే జీఎస్టీ కూడా ఉంది. అంటే ఎంఆర్‌పీకి, విక్రయించే ధరకు ఎంత తేడా ఉందో అర్థం చేసుకోవచ్చు. దీన్ని బట్టి జీఎస్టీ ముసుగులో ఎంత మోసానికి పాల్పడినా దిక్కులేదనే విషయం స్పష్టమవుతోంది.

అంతా GST అయోమయమే



అనంతపురం జిల్లాపరిషత్తు: కొత్త చట్టంతో కొంగొత్త సమస్యలు పుట్టుకొస్తున్నాయి. వస్తు సేవల పన్ను(జీఎస్టీ)విధానం అన్నివర్గాల్లో అయోమయం సృష్టిస్తోంది. కొన్నివర్గాల్లో భయాందోళనలు కలిగిస్తోంది. జీఎస్టీ అమలుపై అధికారులకు కూడా పూర్తిస్థాయిలో అవగాహనలేదు. వ్యాపారవర్గాల్లోనూ గందరగోళ పరిస్థితి నెలకొంది. 50 రోజుల క్రితమే అమల్లోకి వచ్చినా.. జీఎస్టీపై అన్నివర్గాల్లో ఇంకా అవగాహన రాలేదు. పన్నుల శాఖ అధికారులు ఆశాఖ కిందిస్థాయి అధికారులు, ఉద్యోగులకు జీఎస్టీపై అవగాహన కల్పిస్తున్నప్పటికీ అది కొంత వరకే అర్థమవుతున్నట్లు తెలుస్తోంది. పూర్తిస్థాయిలో అవగాహన కలగడం లేదని ఆ శాఖ వర్గాలే చెబుతున్నాయి. జీఎస్టీ అమలుకు ముందు ఎంతధరకు విక్రయించేవారో అదే ధరకే ప్రస్తుతమూ విక్రయిస్తూ కొందరు వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. జీఎస్టీ ఇంకా అమలు కావడం లేదంటూ కొన్ని వ్యాపార సముదాయాల్లో పాత బిల్లులే ఇచ్చి సరిపెడున్నారు. జీఎస్టీతో కలిపి ... మిగతా 5లో



టీడీపీలో సీనియర్ కార్యకర్తను..

మా ప్రజలకు ఆత్మబంధువును



- రాష్ట్రస్థాయి పదవులూ నిర్వహించా
- రైతుబాంధవుడిగా గుర్తింపు పొందా
- అదే దృష్టితోనే మార్కెట్ యార్డు అభివృద్ధి
- పారిశ్రామిక ప్రగతి కూడా అదేస్థాయిలో
- బీటీపీకి కృష్ణా నీరు తేవడం మా కల

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే హనుమంతరాయచౌదరి

'నేను టీడీపీలో సీనియర్ కార్యకర్తను. పార్టీ ఆవిర్భావం నుంచి అంకితభావంతో పనిచేస్తున్నా. పార్టీ అధికారంలో ఉన్నప్పుడే కాకుండా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా జిల్లా అధ్యక్షుడిగా కార్యకర్తలకు అం దుబాటులో ఉంటూ పనిచేశా. కాంగ్రెస్ హయాంలో టీడీపీ నాయకులపై దారుణ హత్యాకాండ జరిపిన సమయంలో కూడా నేను భయపడకుండా సంఘటన స్థలాలకు వెళ్లి ఆ కుటుంబాలకు ధైర్యం చెప్పాను. పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడికి నమ్మకమైన వ్యక్తిగా మెలిగాను. ఎమ్మెల్యేగా మూడేళ్లుగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నా..' అని కళ్యాణదుర్గం శాసనసభ్యుడు ఉన్నం హనుమంతరాయ చౌదరి పేర్కొన్నారు. టీడీపీ ప్రభుత్వంలో మూడేళ్ల ప్రగతిపై ఆయన ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో పలు విషయాలు వివరించారు.

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, అనంతపురం

పెద్దాయన...

ప్రగతికి ముద్దుబిడ్డ ఆయన

6&7లో

వాసవీ భజన మందిరం కూల్చివేత ఘటన

10 మంది నిందితుల అరెస్ట్



అరెస్టు వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు (వివరాలు 8లో)

ఆశా..నిరాశేనా?

- నెలకు రూ. 2 వేలకు మించని వేతనం
- అదనపు బాధ్యతలతో ఉక్కిరిబిక్కిరి
- నిరసనలు తెలిపినా ఫలితం శూన్యం

3

'ఉమ్మడి'గా అమలుకు ఉద్యమిద్దాం

పదోన్నతులపై కమిటీకి ప్రాతిపాదనలు.. సదస్సులో ఉపాధ్యాయ సంఘాల నిర్ణయం (10లో)

జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో

విజేత గుంతకల్లు

మహిళల విజేత ఎస్ఎస్‌బీఎన్ డిగ్రీ కాలేజీ

అనంతపురం స్పోర్ట్స్: బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీల పురుషుల విభాగంలో గుంతకల్లు జట్టు.. మహిళల విభాగంలో ఎస్ఎస్‌బీఎన్ డిగ్రీ కాలేజీ జట్టు విజేతలుగా నిలిచాయి. స్థానిక అశోక్‌నగర్‌లోగల ఇండోర్ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు ఉత్కంఠ భరితంగా సాగాయి. క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభమై 75 వసంతాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని బీజేవైఎం ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. మహిళల విభాగంలో విజేతగా ఎస్ఎస్‌బీఎన్ డిగ్రీ కాలేజీ జట్టు, రన్నర్స్‌గా ఆర్డీటీ ఆత్మకూరు జట్టు, తృతీయ స్థానంలో ఎస్కేపీ కాలేజీ గుంతకల్లు, నాలుగవ స్థానంలో కూడేరు జట్టు నిలిచాయి. పురుషుల విభాగంలో విజేతగా గుంతకల్లు జట్టు, రన్నర్స్‌గా ఎస్కేయూ జట్టు, తృతీయ స్థానంలో ఎస్ఎస్‌బీఎన్ డిగ్రీ కాలేజీ జట్టు, నాలుగవ స్థానంలో వివేకానంద క్లబ్ జట్టు నిలిచాయి.

సమాజాభివృద్ధి క్రీడలు ముఖ్యం

: బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంకాల్‌రెడ్డి

సమాజాభివృద్ధికి క్రీడలు చాలా ముఖ్యమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంకాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం జరిగిన ముగింపు సమావేశానికి ముఖ్య అతిథులుగా అంకాల్‌రెడ్డితో పాటు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు హరీష్‌రెడ్డి, డీఎస్‌డీఓ బాషామొహిద్దీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అంకాల్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం క్రీడాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తోందన్నారు. అనంతరం విజేతలకు రూ. 10 వేలు, రన్నర్స్‌కు రూ. 8 వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో ప్రతాప్‌రెడ్డి, మహిళా విభాగం నేత మల్లీశ్వరి, శ్రీరూప, బీజేవైఎం కార్యదర్శి ఓబులేసు, సయ్యద్‌బాబా, రమేష్ పాల్గొన్నారు.

సమస్యలపై పోరాడుతాం

నూతన అధ్యక్షుడు సూర్యనారాయణ వెల్లడి

అనంతపురం వైద్యం: జిల్లాలోని వివిధ శాఖల ఇంజినీరింగ్ విభాగాల్లో పనిచేసే ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తామని నూతనంగా నియమితులైన జిల్లా అధ్యక్షుడు సూర్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటరమణ పేర్కొన్నారు. స్థానిక హెచ్చెల్సీ కాలనీలో ఏపీ ఇంజినీరింగ్ విభాగాల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నూతన కమిటీ నియామక కార్యక్రమం నిర్వహించారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మురళి, ఎన్నికల పరిశీలకుడు ప్రసాద్‌రెడ్డి సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ నూతన అధ్యక్షుడిగా సూర్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వెంకటరమణ, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాసులు, సెక్రటరీగా అబ్దుల్‌ఖాదర్, ట్రెజరర్‌గా శ్రీనివాసులు, జాయింట్ సెక్రటరీగా గోవిందనాయక్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎంవీఎన్ ప్రసాద్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.

మా ప్రజలకు ఆత్మబంధువును : ఉన్నం

ఆంధ్రజ్యోతి : మీరు స్వతహాగా రైతు కదా? ఇప్పుడు రైతులు పడుతున్న ఇబ్బందులపై మీ స్పందన?

ఉన్నం: అవును..నేను రైతునే. వారి కష్టాలు నాకు బాగా తెలుసు. నీళ్లుంటే జిల్లాలో బంగారం పండించవచ్చు. ఒకప్పుడు వేరుశనగ బాగా పండేది. రాను రాను.. వర్షాలు తగ్గిపోయాయి. వేరుశనగ సరిగా పండకపోవడంతో.. రైతులు క్రమంగా పండ్లతోటల వైపు దృష్టి సారించారు. అందుకే నేనూ మామిడి మొక్కలు పెంచాలని ప్రచారం చేశా. ఉపాధిహామీ కింద మొక్కలు అందజేశాం కూడా. ప్రభుత్వం అమలు చేస్తున్న డ్రిప్, స్ప్రింక్లర్లు పండ్లతోటల పెంపకానికి బాగా ఉపయోగపడుతున్నాయి. జిల్లాలో పండే పండ్లకు సరైన గిట్టుబాటు ధరతోపాటు నిల్వ చేసుకునేందుకు స్టోరేజీలు ఏర్పాటు చేయాలి. టమోటాకు కళ్యాణదుర్గం పెట్టింది పేరు. ఒకప్పుడు టమోటా మార్కెట్‌కు మదనపల్లి కేంద్రంగా ఉండేది. ఇప్పుడు కళ్యాణదుర్గం ఆ స్థానంలోకి వచ్చింది.

ఆంధ్రజ్యోతి : రైతుల బాధలు తెలిసిన ప్రజాప్రతినిధిగా మీరు వారికెలా అండగా నిలుస్తున్నారు?

ఉన్నం: కళ్యాణదుర్గం మార్కెట్‌లో రైతులకు అన్ని వసతులూ కల్పించాం. పండ్లు నిల్వ ఉంచడానికి స్టోరేజీతోపాటు మందులు లేకుండా మాగబెట్టుకునేందుకు ప్రత్యేక గది కూడా నిర్మించాం. కార్యాలయాన్ని సాంకేతికపరంగా అభివృద్ధి చేశాం. రైతులు తమ పంటలు నిల్వ ఉంచుకునేందుకు 50 మెట్రిక్ టన్నుల గోడౌన్ నిర్మించాం. దూర ప్రాంతాలనుంచి కొనుగోలు చేయడానికి వచ్చే వ్యాపారుల కోసం అన్ని వసతులతో అతిథిగృహం నిర్మించాం. రైతులు సహకరిస్తే కళ్యాణదుర్గం మార్కెట్‌యార్డును జిల్లాలో నెంబర్‌వన్ చేస్తాం. ఆన్‌లైన్ ట్రేడింగ్ అందుబాటులోకి తెచ్చాం. జిల్లాలో అనంతపురం, హిందూపురం తరువాత కళ్యాణదుర్గంలోనే అలాంటి అవకాశం ఉంది. ప్రస్తుతం టమోటాకు మంచి ధర ఉంది.

ఆంధ్రజ్యోతి: రైతుల పంటలు, మార్కెట్ వంటి వాటి గురించి బాగా వివరిస్తున్నారు. ఆ రంగంలో మీ అనుభవం?

ఉన్నం: మార్క్‌ఫెడ్ అధ్యక్షుడిగా పనిచేశాను. 1998 సెప్టెంబరు 28న ఆ బాధ్యతలు స్వీకరించాను. అప్పట్లో రైతుల నుంచి నాలుగు వేల లారీల కందిబేడలు, మిరపకాయలు కొన్నాం. రాష్ట్రంలో సామాన్యుడు అధికధరల బారిన పడకుండా చింతపండుతో సహా మార్క్‌ఫెడ్ తరపున రైతులనుంచి సేకరించాం. తిరిగి ప్రజలకు సరసమైన ధరలకు విక్రయించేలా చర్యలు తీసుకున్నాం. ఇలా నిత్యావసర సరుకులను వ్యాపారులు, దళారులు కలిసి పెంచకుండా కన్నేసి ఉంచాం.

ఆంధ్రజ్యోతి: మరి ఇప్పుడు మార్క్‌ఫెడ్ పరిస్థితి ఎలా ఉంది? నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి కదా? అప్పటికీ ఇప్పటికీ తేడా ఏమిటి?

ఉన్నం: ఇప్పుడు మార్క్‌ఫెడ్ నిర్వీర్యమయింది. నిత్యావసర వస్తువుల ధరలను అదుపుచేసే దిశగా అది నడవడం లేదు. దాన్ని బలోపేతం చేయాల్సి ఉంది. దీనిపై స్వయంగా సీఎం చంద్రబాబే దృష్టి సారించాలి. ప్రస్తుతం అది సరిగా లేదు కాబట్టే రాష్ట్రంలో నిత్యావసరాల ధరలు బాగా పెరిగి పోయాయి. రాష్ట్రాన్ని పదేళ్లపాటు పాలించిన కాంగ్రెస్ దాన్ని నిర్వీర్యం చేసింది. ఆ దశనుంచి ఇంకా కోలుకోలేదు.



ఆంధ్రజ్యోతి : విద్యాభివృద్ధికి మీరు చేస్తున్న కృషి?

ఉన్నం: విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నాం. అందులో భాగంగానే పాఠశాలల్లో మౌలిక వసతులు పెంపొందించడంతో పాటు ఉపాధ్యాయుల కొరత లేకుండా చూస్తున్నాం. బాలికల విద్యను ప్రోత్సహించడం కోసం సైకిళ్లు అందజేస్తున్నాం. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించడానికి ఉపాధ్యాయులకు గట్టి ఆదేశాలిచ్చాం. విద్యార్థుల సంఖ్యనుబట్టి పాఠశాల భవనాల నిర్మాణానికి కృషి చేస్తున్నాం. అందులో భాగంగానే రూ. నాలుగు కోట్లతో ప్రభుత్వ పాలిటెక్నిక్ భవనాన్ని ఆధునికంగా నిర్మించాం.

ఆంధ్రజ్యోతి: ప్రభుత్వ సంక్షేమపథకాలను ప్రజలకు చేరువ చేయడంలో మీ కృషి?

ఉన్నం: చంద్రన్న బీమా, సీఎం సహాయనిధి, కార్మికశాఖ సంక్షేమ పథకాల ద్వారా గతంలో ఎన్నడూ లేనివిధంగా మూడేళ్లలోనే సుమారు రూ. 9కోట్ల మేరకు ఆయా కుటుంబాలకు లబ్ధి కల్పించాం. ఈ విషయంలో జిల్లాలోనే ప్రథమస్థానంలో ఉన్నాం. నియోజకవర్గంలో ఏడాదిలోపే చంద్రన్న బీమా పథకం కింద రూ. 3.80 కోట్లు పంపిణీచేశాం. అలాగే సీఎం సహాయనిధి కింద రూ. రూ.3కోట్లు, కార్మిక శాఖ పరిధిలో రూ. 2.60 కోట్లు అర్హులకు అందజేశాం.

ఆంధ్రజ్యోతి: ఎమ్మెల్యేగా ప్రజాసేవలో మీరు ఎలాంటి తృప్తి పొందుతున్నారు.?

ఉన్నం: కిందిస్థాయి నుంచి ఎదిగిన వాడిని. ఎమ్మెల్యేగా సంతృప్తి చెందుతున్నా. పార్టీ కోసం పనిచేశాను. ఎన్నో పదవులు చేపట్టాను. 1998-2004 మధ్య మార్క్‌ఫెడ్ ఛైర్మన్‌గాను, 2000-2009 మధ్య పార్టీ జిల్లా అధ్యక్షుడిగాను, 2009-2011 మధ్య రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగాను పనిచేశాను. ఇవన్నీ నాకు సంతృప్తినిచ్చాయి.

ఆంధ్రజ్యోతి: నియోజకవర్గంలో పారిశ్రామికాభివృద్ధి ఎలాఉంది?

ఉన్నం: ప్రత్యేకమైన పరిశ్రమలేవీ లేవు. గాలిమరల్లో మాత్రం మంచి అభివృద్ధినే సాధించాం. రైతుల భూములకు విలువ వచ్చింది. కొందరికి ఉద్యోగాలు వచ్చాయి. ఇక వ్యవసాయానుబంధ పరిశ్రమలపై దృష్టి సారిస్తున్నాం. టమోటా జ్యూస్ ఫ్యాక్టరీకోసం కృషి చేస్తున్నాం. సోలార్ పవర్ ప్లాంట్ కూడా మా నియోజకవర్గంలో ఉంది.

ఆంధ్రజ్యోతి: మున్సిపాలిటీలో అభివృద్ధి జరగడం లేదనే విమర్శలున్నాయి? దీనికి మీ సమాధానం?

ఉన్నం: మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనేది నా లక్ష్యం. పట్టణంలో 30 అడుగులు ఉన్న రోడ్లను 70అడుగులకు విస్తరింపజేశాం. ఒక్క రూపాయి కూడా పరిహారం అందించకుండా ప్రజలందరినీ ఒప్పించి అభివృద్ధి పనులు చేపడుతున్నాం. శరవేగంగా పనులు పూర్తిచేసి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాం. ప్రతి కౌన్సిలర్ ఆ యా వార్డుల్లో రూ. 50 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయించాం. 117గ్రామాల్లో శ్రీరామిరెడ్డి, సత్యసాయి పథకాల ద్వారా నీటిని అందిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: మీ స్థానంలో ఎమ్మెల్యే అధికారాన్ని మీ తనయుడే చెలాయిస్తున్నాడనే విమర్శలున్నాయి?

ఉన్నం: వయస్సు రీత్యా హైదరాబాద్, విజయవాడ ప్రాంతాల్లో తిరిగి అభివృద్ధి పనుల మంజూరు చూడడం నాకు కొంత ఇబ్బందికరం. ఈ విషయం సీఎం చంద్ర బాబుకు కూడా తెలుసు. అందుకే నా కుమారుడు మారుతీచౌదరి నాకు తోడ్పాటు అందిస్తున్నాడు. దీనివల్ల మాకు ఇబ్బంది గానీ.. ప్రజలకు, ఇతరులకూ ఏం ఇబ్బందో నాకు అర్థం కావడం లేదు. ప్రజలు నాకు ఓట్లేసి గెలిపించారు. దీనికి నేను, నా కుమారులు కలిసి పూర్తి సమయం ప్రజలకు సేవలందిస్తున్నాం. గిట్టని వారు చేసే విమర్శలు పరిగణనలోకి తీసుకోకూడదు. అయినా నా కుమారుడు నా అనుమతి లేకుండా ఏపనీ చేయడనే విషయం గమనించాలి. అంతేతప్ప దాన్ని పెత్తనం చెలాయింపు అనడం సరికాదు.

ఆంధ్రజ్యోతి: భైరవానితిప్ప(బీటీపీ) ప్రాజెక్టు మీ ప్రాంతానికి వరం లాంటిది. దీనికి కృష్ణాజలాలు తీసుకురావడంలో మీ ప్రయత్నం ఏమిటి?

ఉన్నం: 2.6 టీఎంసీల సామర్థ్యం గల బీటీపీ ప్రాజెక్టు నేడు నిర్జీవంగా మారింది. దానికి పునరుజ్జీవం పోయాలని సీఎం చంద్రబాబుకు పలుమార్లు విన్నవించాం. ఈ విషయంలో మంత్రి కాలవ శ్రీనివాసులు కృషి చాలాఉంది. వేదావతి నదిపై దీన్ని నిర్మించారు. 15 ఏళ్ల క్రితం వరకు కర్ణాటక నుంచి ఆ నదికి నీరు ప్రవహించేది. జలాశయం కూడా నిండేది. పైన కర్ణాటకలో ప్రాజెక్టులు నిర్మించడంతో నీరు ఆగిపోయింది. దీంతో మా ప్రాంతం క్రమంగా ఎడారిగా మారిపోయే ప్రమాదంలో పడింది. ఈ విషయాలు సీఎం చంద్రబాబుకు వివరించాం. హెచ్ఎన్ఎస్ఎస్ కాలువను వెడల్పు చేసి బీటీపీకి నీరిస్తానని సీఎం హామీ ఇచ్చారు. ఆయన జన్మదినం సందర్భంగా కాలువ వెడల్పు పనుల జీవో చేతబట్టుకుని వచ్చి జిల్లా కలెక్టర్‌కు అందించారు. త్వరలోనే బీటీపీకి నీరు వస్తుంది. దీనివల్ల 150 చెరువులకు నీరివ్వడంతోపాటు సుమారు 18వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుంది. జిల్లాలోని పశ్చిమభాగం సస్యశ్యామలమవుతుంది.

ఆంధ్రజ్యోతి: పార్టీ కార్యాలయ భవనాలేమయినా నిర్మించారా?

ఉన్నం: వివిధ పనుల నిమిత్తం పట్టణానికి వచ్చే కార్యకర్తలకు ఆశ్రయం కల్పించడానికి జిల్లాలోనే మొట్టమొదటిసారిగా కళ్యాణదుర్గం పట్టణ నడిబొడ్డున ఓ అద్దె ఇంట్లో పార్టీ కార్యాలయం ఏర్పాటుచేశాం. క్రమేపీ ఆ భవనాన్ని కొనుగోలు చేసి అభివృద్ధి చేశాం. అన్ని మండల కేంద్రాల్లోనూ పార్టీ కార్యాలయాలను అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నాం. బ్రహ్మసముద్రం, శెట్టూరు మండల కేంద్రాల్లో పార్టీకి సొంత భవనాలు నిర్మించే ప్రయత్నం చేస్తున్నాం. అందులో భాగంగా శనివారమే ఆయా మండల కేంద్రాల్లో భూమిపూజ కూడా చేశాం.

ఆలయ సమాచారం

కసాపురం

శ్రావణమాసాన్ని పురస్కరించుకుని కసాపురంలోని శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయంలో సోమవారం తెల్లవారుజామున 4 గంటలకు అభిషేకాలు, అలంకారాలు, పూజా కార్యక్రమాలు. 5 గంటలకు సర్వదర్శనం. మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన, మహా మంగళ హారతి. మధ్యాహ్నం ఆలయం మూసివేత. 2 గంటలకు ఆలయంలో పూజల పునఃప్రారంభం. సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు జరుగుతాయి. రాత్రి 8 గంటలకు మహామంగళ హారతి.



ఖాద్రి

శ్రీ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో 21 న సోమవారం ఉదయం 5.30 గంటల నుంచి 7 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది. 7.30 గంటల నుంచి 10 గంటల వరకు అభిషేకాలు ఉంటాయి. 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది. 4.30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది.



మినీ లోకం



నేటి నుంచి రాష్ట్రస్థాయి

సబ్ జూనియర్ ఫుట్‌బాల్ టోర్నీ

అనంతపురం స్పోర్ట్స్: జిల్లా ఫుట్‌బాల్ సంఘం ఆధ్వర్యంలో ఆర్డీటీ సహకారంతో సోమవారం నుంచి అనంత క్రీడా గ్రామంలో రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ ఫుట్‌బాల్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఫుట్‌బాల్ సంఘం కార్యదర్శి నాగరాజు తెలిపారు. టోర్నీలో ఆంధ్రాకు చెందిన 13 బాలురు జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. టోర్నీని లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తామన్నారు.

మహిళ అదృశ్యం

ఆంధ్రజ్యోతి, అనంతపురం : నగర శివారులోని రుద్రంపేటలో నివాసముంటున్న కవిత అనే మహిళ అదృశ్యమైంది. ఆమేరకు ఆమె భర్త పుల్లయ్య ఆదివారం రాత్రి నాల్గవ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సదరు మహిళ మూడ్రోజుల క్రితం ఇంట్లో నుంచి బయటకు వెళ్లింది. ఆ తరువాత ఇంటికి చేరలేదు. దీంతో కవిత భర్త పుల్లయ్యతో పాటు కుటుంబీకులు ఆమె కోసం బంధువులతో వాకబ్ చేశారు. అయినప్పటికీ ఆచూకీ లభ్యం కాలేదు.

దీంతో నాల్గవ పట్టణ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. బాధితుడు పుల్లయ్య ఫిర్యాదు మేరకు నాల్గవ పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆశా..నిరాశేనా?

నెలకు రూ. 2 వేలకు మించని వేతనం

అదనపు బాధ్యతలతో ఉక్కిరిబిక్కిరి

నిరసనలు తెలిపినా ఫలితం శూన్యం

జిల్లాలో 3,500 మంది ఆశావర్కర్ల అవస్థలు

నేడు ఢిల్లీలో ప్రధాని దృష్టికి సమస్యలు

అనంతపురం వైద్యం: గ్రామస్థాయి వైద్యసేవల్లో కీలకంగా వ్యవహరించే ఆశా కార్యకర్తలకు నిరాశే ఎదురవుతోంది. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు వ్యాక్సిన్ తదితర వైద్యసేవలందించడంతో పాటు.. ఇతర బాధ్యతలన్నీ నిర్వర్తిస్తున్నా.. అరకొర వేతనంతోనే వారు జీవనం సాగించాల్సి వస్తోంది. నెలంతా కష్టపడ్డా కనీసం రూ. 2 వేలు కూడా సక్రమంగా రావడం లేదు. దీంతో వారి పరిస్థితి దయనీయంగా మారింది. తెలంగాణ రాష్ట్రంలో మాదిరిగా ఇక్కడా నెలకు కనీస వేతనం రూ. 6 వేలు చొప్పున ఇవ్వాలని ఎంతోకాలంగా డిమాండు చేస్తున్నా పాలకుల్లో మాత్రం కదలిక రావడం లేదు. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఆశా వర్కర్లందరూ కలిసి తమ సమస్యలపై సోమవారం ఢిల్లీలో ధర్నా నిర్వహించి నిరసన తెలియజేసి ప్రధానమంత్రి నరేంద్రమోదీకి వినతి పత్రం అందించేందుకు సమాయత్తమయ్యారు.

జిల్లాలో సుమారు 3,500 మంది..

జిల్లావ్యాప్తంగా సుమారు 3500 మంది ఆశాకార్యకర్తలు పనిచేస్తున్నారు. ఇటీవల మరికొంతమందిని ప్రభుత్వం నియమించింది. ఐదేళ్లుగా ప్రభుత్వం.. వారికి యూనిఫాం కూడా ఇవ్వడం లేదు. 104 వైద్యసేవల్లో వీరు కీలకంగా వ్యవహరిస్తున్నారు. మూడేళ్లుగా 104 సేవలకు ఇచ్చే గౌరవ వేతనం కూడా వారికి అందలేదు. గత ఏడాది 104 సేవలను ప్రైవేట్ సంస్థకు అప్పగించడంతో బకాయి వేతనాల గురించి ఎవరిని అడగాలో తెలియక అయోమయంలో పడ్డారు. కనీసం నెలకు రూ. 500 అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేడు. ఈఏడాది జూన్ నెలలో కనీస వేతనాల కోసం ఆశా వర్కర్లు ధర్నాలు చేశారు. నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. అయినా పాలకుల్లో ఏ మాత్రం చలనం లేదు.

అరకొర వేతనం..

ఆశాకార్యకర్తలకు పనిని బట్టి ప్రభుత్వం వేతనాలిస్తోంది. తమ పరిధిలోని గర్భిణీని తొలిసారిగా ఆస్పత్రికి తీసుకెళ్లి పేరు నమోదు చేయిస్తే రూ. 50లు, ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లి పురుడు పోయిస్తే రూ. 75 నుంచి రూ. 150 వరకు బ్యాంకు ఖాతాల్లో జమచేస్తారు. ఇలా వచ్చే మొత్తం కలిపితే నెలకు రూ. 500 నుంచి రూ. 1500 వరకు మాత్రమే గిట్టుబాటవుతోందని, ఇదికూడా సక్రమంగా రావ డం లేదని ఆశా కార్యకర్తలు వాపోతున్నారు. జిల్లాలో మే, జూన్, జూలై నెలల నుంచి ఆ వేతనాలు కూడా రాక అవస్థలు పడుతున్నామని వాపోయారు. తెలంగాణ ప్రభుత్వం నెలకు రూ. 6 వేల కనీస వేతనం ఇస్తోందని, ఇక్కడ కూడా అలాగే ఇవ్వాలని ఆశాకార్యకర్తలు డిమాండు చేస్తున్నారు. అయినా ప్రభుత్వం ఎందుకనో తమపై కనికరించడం లేదేనని వాపోతున్నారు.

నెలకు రూ. 6 వేల వేతనం ఇవ్వాలి: శాంతమ్మ



ప్రభుత్వం మాతో వెట్టిచాకిరీ చేయించుకుంటోంది. ఎంత పనిచేసినా నెలకు రూ. 2 వేలు కూడా రావడం లేదు. అదికూడా ప్రతినెలా చెల్లించడం లేదు. ఎప్పటికైనా ప్రభుత్వం గుర్తించకపోతుందా అనే ఆశతో పనిచేస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులతోనే కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాం. తెలంగాణలో ఇస్తున్నట్లు ఇక్కడా నెలకు రూ. 6 వేలు చొప్పున వేతనం ఇవ్వాలి. ఇతర సమస్యలు కూడా పరిష్కరించాలి.

న్యాయం చేయాలి: మంజుల



చాలీచాలని వేతనాలతో విధులు నిర్వర్తిస్తున్నాం. మాకు ప్రభుత్వం న్యాయం చే యాలి. ఎంత పనిచేసినా నెలకు రూ. 2 వేలు కూడా రావడం లేదు. ఉపాధి కూలీలకు కూడా నెలకు రూ. 6 వేలు వస్తోంది. కాబట్టి ప్రభుత్వం స్పందించి తక్షణమే ఆశావర్కర్లకు రూ. 6 వేలకు వేతనాలు పెంచాలి.

నేడు ప్రధానికి వినతి పత్రం: నాగవేణి



మూడు నెలలుగా అరకొర వేతనాలు ఇవ్వకుండా ఆశావర్కర్లను అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారు. తెలంగాణలో ఇస్తున్నట్లు రూ. 6 వేలు చొప్పున వేతనాలివ్వాలి. కేరళలో అయితే రూ. 7500 చొప్పున ఇస్తున్నారు. కనీస వేతనాల కోసం ఆశా కార్యకర్తలందరూ కలిసి సోమవారం ఢిల్లీలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీని కలిసి వినతి పత్రం అందజేసి న్యాయం చేయాలని కోరుతాం.

నేడు జిల్లాస్థాయి మీకోసం

అనంతపురం కలెక్టరేట్: కలెక్టరేట్‌లో సోమవారం జిల్లాస్థాయి మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టరేట్ ఏఓ విజయలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ వీరపాండ్యన్, జేసీరమామణి, జేసీ-2 ఖాజామొహిద్దీన్, డీఆర్ఓ మల్లీశ్వరితోపాటు పలువురు ఉన్నతాధికారులు హాజరై ఫిర్యాదుదారుల నుంచి అర్జీలు స్వీకరిస్తారన్నారు.

48 మండలాల్లో వర్షం

అనంతపురం కలెక్టరేట్: జిల్లావ్యాప్తంగా శనివారం 48 మండలాల్లో వర్షం కురిసింది. డీ హీరేహాళ్ 21.9, బొమ్మనహాళ్ 45.0, వజ్రకరూరు 24.3, తాడిపత్రి 20.5, శింగనమల 25.7, పామిడి 28.6, గార్లదిన్నె 27.8, ఉరవకొండ 26.2, బ్రహ్మసముద్రం 30.2, పుట్లూరు 23.3 మిమీ వర్షపాతం నమోదైంది. మిగిలిన మండలాల్లో 1.0 మిమీల నుంచి 16.9 మిమీ మధ్య వర్షపాతం నమోదైంది. ఆదివారం అనంతపురం, ధర్మవరంలో చిరుజల్లులు పడ్డాయి. ఈనెల సాధారణ వర్షపాతం 88.7 మిమీలుకాగా ఇప్పటి వరకు 63.9 మిమీ వర్షపాతం నమోదైంది.

సీపీఎస్ రద్దుకు

అమరావతిలో మిలియన్ మార్చ్

అనంత నుంచి అధిక సంఖ్యలో తరలిరావాలి

ఉద్యోగులు, ఉపాధ్యాయులకు నాయకుల పిలుపు

అనంతపురం అర్బన్: కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను పూర్తిగా రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండు చేస్తూ సెప్టెంబర్ 1న అమరావతిలో మిలియన్ మార్చ్ నిర్వహించనున్నట్లు నాయకులు జయరామప్ప, రామాంజనేయులు, చాముండేశ్వరీ, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పేర్కొన్నారు. స్థానిక ఉపాధ్యాయ భవన్‌లో ఆదివారం సీపీఎస్ ఉద్యోగ సంఘాల నేతల సమావేశం జరిగింది. తొలుత మిలియన్ మార్చ్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ..2004 సెప్టెంబర్ ఒకటి నుంచి సీపీఎస్ విధానం తీసుకు వచ్చారన్నారు. దీనివల్ల భవిష్యత్తుకు భద్రత లేకుండాపోయిందన్నారు. కొన్నేళ్లుగా పోరాటాలు సాగిస్తున్నా పాలక ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. ఈ నేపథ్యంలో సీపీఎస్ విధానం పూర్తిగా రద్దు చేయాల్సిందేనని డిమాండు చేస్తూ.. సెప్టెంబర్ 1న అమరావతిలో నిరసన కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించామన్నారు. కార్యక్రమంలో సీపీఎస్ సంఘాల నాయకులు ప్రేమ్‌నాథ్, మారుతి, వెంకటనారాయణ, రవీంద్రనాథ్‌రెడ్డి, రామన్నతో పాటు అన్ని మండలాల నాయకులు పాల్గొన్నారు.

రేపు రెడ్డీస్ ల్యాబ్ జాబ్‌మేళా

అనంతపురం అర్బన్: రెడ్డీస్ ల్యాబ్‌లో ఉద్యోగాలు కల్పించడం కోసం మంగళవా రం జాబ్ మేళా నిర్వహించనున్నట్లు డీఆర్‌డీఏ పీడీ వెంకటేశ్వర్లు, జేడీఎం సూర్యనారాయణ తెలిపారు. ఏడాదికి రూ. 1.45 ల క్షల వేతనం చెల్లించనున్నారన్నారు. ఇంటర్‌లో ఎంపీసీ, బైపీసీ చదివి ఉండి 60 శా తం మార్కులతో పాసైన అభ్యర్థులు ఇం దుకు అర్హులన్నారు. ఎంపికైన వారికి హైదరాబాద్‌లో ఉద్యోగాలు కల్పిస్తారన్నారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు మంగళవా రం ఉదయం 10 గంటలకు టీటీడీసీలో హాజరుకావాలని కోరారు.

గోపాల మిత్రల జీవితాలతో ఆటలాడొద్దు

తిరిగి విధుల్లోకి తీసుకోండి

గోపాల మిత్రల సంఘం డిమాండ్

అనంతపురం కలెక్టరేట్: గోపాల మిత్రల జీవితాలతో ఆటలాడొద్దని గోపాల మిత్రల సంఘం నాయకులు వెంకటేష్ డి మాండ్ చేశారు. ఆదివారం రెండో రోజు గోపాల మిత్రల సంఘం ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ పరిధిలోని డీవీఎల్‌డీఏ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ఏడాది అన్యాయంగా 67 మంది గోపాల మిత్రలను తొలగించారన్నారు. దీని మూలంగా గోపాల మిత్రల కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. ఈ క్రమంలోనే గోపాల మిత్ర నరసింహులు ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడన్నారు. ప్రస్తుతం అనంతపురం సర్వజన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడన్నారు. మిగిలిన వారి పరిస్థితి కూడా చాలా దుర్భరంగా ఉందన్నారు. ఈ విషయాలను సంబంధిత అధికారులు పట్టించుకోకుండా నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గోపాల మిత్రలకు అన్యాయం చేసిన డీఎల్‌డీఏ ఈఓ తిరుపాల్‌రెడ్డి, సూపర్ వైజర్‌ను తక్షణం ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తొలగించిన గోపాల మిత్రలను తిరిగి విధుల్లోకి తీసుకునేంత వరకు ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తీసుకోండి

కంబదూరు: వినాయకచవితి పండుగ సందర్భంగా వినాయక విగ్రహాల ఏర్పాటుకు ముందస్తుగా పోలీసు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ నరసింహుడు ఆదివారం విలేకర్లకు తెలిపారు. వినాయక విగ్రహాల ఏర్పాటుకు కమిటీని ఏర్పాటు చేసుకుని ప్రశాంతంగా పండుగను జరుపుకోవాలన్నారు. నిమజ్జనంలో మద్యం సేవించినా, ఘర్షణలకు పాల్పడినా అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఎటువంటి వారిపైన అయినా పోలీసుల చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చెక్‌డ్యాంలకు జలకళ

సత్ఫలితాలిస్తున్న నీరు - చెట్టు

ఇంకుడు గుంతల్లోనూ నీరు

రీచార్జ్ అవుతున్న బోర్లు

బ్రహ్మసముద్రం: నీరు - చెట్టు కార్యక్రమం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోంది. వంకలలో మట్టిని తీసి నేరుగా చెక్‌డ్యాంలు, చెరువుల్లోకి నీరు పొయ్యేలా పనులను చేపట్టారు. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో చెక్‌డ్యాంలు, ఇంకుడు గుంతల్లో నీరు చేరి జలకళను సంతరించుకున్నాయి. భూగర్భ జలాలు అడుగంటి పొలాలు బీళ్లుగా మారడంతో దిక్కుతోచని స్థితిలో రైతులు ఉన్నారు. చేసేందుకు పని లేక, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లలేక ప్రభుత్వం కల్పించే ఉపాధి హామీ పనుల ద్వారా జీవనం సాగిస్తున్నారు. వర్షాలు కురిసి చెక్‌డ్యాంలలోకి నీరు రావడంతో తమ బోర్లలోకి నీరు వచ్చి పంటను సాగుచేసుకోవచ్చని ఆశతో ఎదురుచూస్తున్నారు. ఇకముందు కూడా ఇలాంటి వర్షాలు వస్తే భూగర్భజలాలు పెరిగి బోర్లలో నీరు వస్తాయని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. అయితే కొన్ని చోట్ల వంకలకు కట్టిన చెక్‌డ్యాంలు నాసిరకంగా ఉండడం, నీరు రాగానే నిల్వ లేకుండా వృథాగా పోతున్నాయన్నారు. చేపట్టే పనులపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, నాసిరకంగా నిర్మించి ఆదాయాన్ని పొందడం కాంట్రాక్టర్లు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం చేపట్టిన నీరు - చెట్టు కార్యక్రమంలో ఇంకుడు గుంతలు, చెరువుల్లో మట్టి తీయడం, చెక్‌డ్యాంలలో కూడా మట్టిని తీసి నీరు నిల్వ ఉండేలా చేయడంతో కురిసిన వర్షపు నీరు నిల్వ ఉండి భూగర్భ జలాలు పెరగుతాయని, నీరు - చెట్టు కార్యక్రమం సత్ఫలితాలనిస్తోందన్నారు. మండలంలోని సూగేపల్లి, కోనాపురం, సంతేకొండాపురం గ్రామాలలో కురిసిన భారీ వర్షానికి చెక్‌డ్యాంలు, ఇంకుడు గుంతలు కళకలాడుతున్నాయని ఆయా గ్రామాల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.




కొండాపురంలో వర్షపు నీటితో కళకళలాడుతున్న చెక్‌డ్యాంలు

లోకల్ గైడ్ localguide

ఎమ్మెల్యే డైరీ

కళ్యాణదుర్గం టౌన్: శాసనసభ్యులు, ఉన్నం హనుమంతరాయ చౌదరి సోమవారం నంద్యాలలో ఉంటారు. స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండరు.

కళ్యాణదుర్గం మార్కెట్‌లో కూరగాయల ధరలు



టమోట 40, పచ్చిమిర్చి 60, వంకాయలు 60, లావుమిర్చి 50, ఎర్రగడ్డలు 40, ఆలుగడ్డలు 20, బెండ 30, బీరకాయలు 30, బీన్స్ 40, కాకర 40, చౌడేకాయలు 30, క్యాబేజి 30, బీట్‌రూట్ 40, క్యారెట్ 60

కళ్యాణదుర్గం సినిమాలు

సౌభాగ్య : జయజానకీ నాయక, **వెంకటేశ్వర :** నేనే రాజు నేను మంత్రి **నూర్‌ముబారక్ :** ఫిదా

భజన మందిరం కూల్చివేతపై వైసీపీ నిరసన



మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం రూరల్: హిందూపురంలో భజన మందిరాన్ని కూల్చివేసి విగ్రహాన్ని అపహరించడం ఆర్యవైశ్య మనోభావాలను దెబ్బతీయడమేనని వైసీపీ పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం వైసీపీ మండల పార్టీ కన్వీనర్ తిరుమల వెంకటేశులు, జిల్లా మైనార్టీ సెల్ నాయకులు దాదాఖలందర్‌తో పాటు పలువురు వైసీపీ నాయకులు భజనమందిరం కూల్చివేతను నిరసిస్తూ మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. గుర్తుతెలియని వ్యక్తులు భజన మందిరాన్ని కూల్చివేయడం, కన్యకాపరమేశ్వరి విగ్రహాన్ని అపహరించడం అనైతికమన్నారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కారకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మారుతి, ఎంఎస్ రాజు, పరమేశ్వరప్ప, సోమనాథ్, సంతోష్, అంజి, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆర్యవైశ్యుల శాంతియుత నిరసన

కళ్యాణదుర్గం రూరల్: ఆర్యవైశ్యుల మనోభావాలను దెబ్బతీసే విధంగా హిందూపురలో చోటుచేసుకున్న సంఘటన పునరావృతం కాకుండా చూడాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు జయం పురుషోత్తం పేర్కొన్నారు. ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ హిందూపురంలో అర్ధరాత్రి భజన మందిర కూల్చివేయడం, కన్యకాపరమేశ్వరి విగ్రహం ధ్వంసం చేయడం, అపహరించడం అప్రజాస్వామికమన్నారు. ఆర్యవైశ్యుల కులదైవమైన వాసవీ మాత భజన మందిరాన్ని కూల్చివేయడాన్ని నిరసిస్తూ సోమవారం శాంతియుత నిరసన చేపడుతున్నట్లు తెలిపారు.

నేడు తహసీల్దార్ కార్యాలయంలో మీకోసం

కంబదూరు: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం మీకోసం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ రఫీక్ అహమ్మద్ తెలిపారు. అన్ని శాఖల అధికారులు హాజరై ప్రజాసమస్యల పరిష్కారానికి కృషిచేయాలని కోరారు. గైర్హాజరైన అధికారులపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు.

రేపు బసంపల్లిలో మారెమ్మ జాతర

శెట్టూరు: మండల పరిధిలోని బసంపల్లిలో మంగళవారం మారెమ్మ జాతరను ఘనంగా నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రతి ఏటా భాద్రపద మాసంలో మారెమ్మ జాతరను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని, అందులో భాగంగానే జాతరను నిర్వహిస్తున్నామన్నారు.

బీజేపీ పటిష్టత కోసం కృషి చేస్తాం

ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు



మల్లికార్జున

కళ్యాణదుర్గం రూరల్: బీజేపీ జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడిగా పట్టణానికి చెందిన బీజేపీ నాయకుడు కరణం మల్లికార్జున నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన చేశారు. ఇటీవల జిల్లా కేంద్రంలో జరిగిన బీజేపీ సమావేశంలో బీజేపీ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు అమర దేవేంద్రనాథ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంకాల్‌రెడ్డిలు తనను ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడిగా ఎంపికచేశారన్నారు. ఎన్నో ఏళ్లుగా బీజేపీ కార్యకర్తగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్న తన సేవలను గుర్తించి ఇచ్చిన పదవిని సద్వినియోగం చేసుకుంటానన్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణానికి వెనుకబడిన వర్గాల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. ఇందుకు కృషిచేసిన పట్టణ అధ్యక్షుడు ముప్పూరి దేవరాజు, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి ఆవులన్న పవన్, సీనియర్ నాయకులు సుబ్రమణ్యం, నరసింహాయాదవ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

రేపు సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు

కంబదూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం క్రెడిట్ క్యాంపు రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శివారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఇప్పటికే సమాచారం అందించామన్నారు. దరఖాస్తుదారులందరూ తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

బస్సు షెల్టర్ లేక ప్రయాణికుల ఇక్కట్లు

కుందుర్పి: మండల కేంద్రంలో బస్ షెల్టర్లు లేక ప్రయాణికుల అవస్థలు ఇబ్బందికరంగా మారాయి. వివిధ గ్రామాల నుండి మండల కేంద్రానికి వచ్చి బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణీకులకు బస్‌షెల్టర్లు లేకపోవడంతో వారి ఇబ్బందులు వర్ణణాతీతంగా మారాయి. ప్రధానంగా స్థానిక సిండికేట్ బ్యాంకు వద్ద ఎప్పుడు చూసినా రద్దీగా ఉంటుంది. ఇక్కడ బస్‌షెల్టర్ లేకపోవడంతో ప్రయాణీకులు ఎండలో బస్సులు కోసం వేచిచూడాల్సిన దుస్థితి నెలకొంది. అదేవిధంగా మార్కెట్ వద్ద కూడా బస్ షెల్టర్ లేకపోవడంతో వారపు సంతకు వచ్చే ప్రజలు, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో వ్యాపార సముదాయాలు, చెట్ల కింద నిలబడి బస్సుల కోసం వేచిచూడాల్సి ఉంది. మండల కేంద్రంలో మూడు బస్సు షెల్టర్లను ఏర్పాటు చేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించినా ప్రయోజనం శూన్యంగా మారింది. మహిళలు, బాలింతలు, గర్భవతుల అవస్థలు వర్ణణాతీతంగా మారాయి. ఎండలతో ప్రయాణీకులకు నిలువ నీడలేక అవస్థలు పడుతున్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని సిండికేట్ బ్యాంకు వద్ద ప్రయాణీకులు అధిక సంఖ్యలో వేచి ఉంటారు. ఆ ప్రాంతంలో మరుగుదొడ్లు కూడా లేకపోవడంతో వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైె అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రద్దీగా ఉన్న ప్రాంతాల్లో బస్ షెల్టర్లు ఏర్పాటుచేయాలని ప్రజలు కోరుతున్నారు.



రోడ్డుపైనే నిలిచిన బస్సులు, ఇతర వాహనాలు

ఎండలో వేచి ఉండాలంటే ఇబ్బంది



గ్రామీణ ప్రాంతాల నుండి మండల కేంద్రానికి వచ్చి తిరుగు ప్రయాణమై గ్రామానికి చేరుకోవాలంటే బస్సులు కోసం మండుటెండలో పడిగాపులు కాస్తున్నాం. మండల కేంద్రంలోనే బస్సు షెల్టర్లు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందిగా మారింది.

\- నరేష్, గ్రామస్తుడు

బస్‌షెల్టర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం

ప్రయాణీకుల సౌకర్యార్థం కోసం కుందుర్పి గ్రామంలో బస్ షెల్టర్లు ఏర్పాటు చేసేందుకు కృషిచేస్తాం. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నిధులను మంజూరు చేయించి ఏర్పాటుచేస్తాం.

\-పెద్దనరసింహప్ప, సర్పంచ్, కుందుర్పి

బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం

శెట్టూరు: మండల పరిధిలోని చెర్లోపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్లిన ఉపాధాయ్యులను ఆదివారం ఘనంగా సన్మానించారు. ప్రస్తుత ప్రధానోపాధ్యాయుడు ఓబులపతి, విద్యార్థులు, గ్రామస్తులు బదిలీపై వెళ్లిన 11మంది ఉపాధ్యాయులను దుశ్శాలువాలు, పూలమాలలతో సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యనందిస్తే ఉపాధ్యాయులకు సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

ప్రత్యామ్నాయ 'విత్తన సంకటం'..!



అనంతపురం కలెక్టరేట్: కరువు జిల్లాలో ప్రత్యామ్నాయ విత్తనాల సరఫరా పరిస్థితి సంకటంగా మారింది. పాలకులు, సంబంధిత వ్యవసాయ ఉన్నతాధికారుల ముందస్తు ప్రణాళికల లోపం మూలంగానే ఈ పరిస్థితి తలెత్తిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ ఏడాది ఖరీఫ్ ఆరంభంలో వర్షాభావ పరిస్థితుల కారణంగా మెట్టసాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గింది. జూలై నెలాఖరు వరకు 1.98 లక్షల హెక్టార్లలో వేరుశనగ సాగయింది. ఆ సమయానికి వేరుశనగ సాగుకు అదును సమయం దాటిపోయింది. మరోవైపు ఈ నెలారంభం నుంచి జిల్లావ్యాప్తంగా ఓ మోస్తరు వర్షాలు కురవడం మొదలైంది. ఈ నేపథ్యంలో అ దును సమయం దాటిపోయినప్పటికీ రైతులు వేరుశనగ విత్తుకున్నారు. ఈనెలలో మరో 1.03 లక్షల హెక్టార్లలో వేరుశనగ సాగయింది. మొత్తం ఇప్పటి వరకు 3.01 లక్షల హెక్టార్లలో వేరుశనగ సాగైనట్లు వ్యవసాయ శాఖ రికార్డులు చెబుతున్నాయి. జూలై వరకు నెలకొన్న విపత్కర పరిస్థితుల నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇదే క్రమంలో అప్పట్లోనే వ్యవసాయశాఖ అధికారులు జిల్లాలో ఖరీఫ్‌లో మిగిలి పో యిన విస్తీర్ణానికి 1.12 లక్షల క్వింటాళ్ల ప్రత్యామ్నాయ విత్తనాలు అవసరమని ప్రతిపాదనలు పంపారు. అయితే వాటి సరఫరా టెండర్లు ఖరారు చేయడంలో ప్రభుత్వం, సంబంధిత వ్యవసాయ ఉన్నతాధికారులు తీవ్ర జాప్యం చేస్తూ వచ్చారు.

ఈనెల రెండో వారం ఆరంభంలో ఎట్టకేలకు ప్రత్యామ్నాయ విత్తనాల సరఫరా ధరలు ఖరారు చేశారు. ఆ తర్వాత వరుసగా మూడు రోజులు సెలవులు రావడంతో విత్తన సరఫరాపై వ్యవసాయ శాఖ అధికారులు దృష్టి పెట్టలేదు. ఈనెల 15వ తేదీ జిల్లాకు 1.12 లక్షల క్వింటాళ్ల విత్తనాలు తెప్పించాలని ఏపీ సీడ్స్‌కు అధికారికంగా ఉత్తర్వులు అందజేశారు. అప్పటి నుంచి ఏపీసీడ్స్ అధికారులు జిల్లాకు

ముందస్తు ప్రణాళికల అమలులో నిర్లక్ష్యం

జిల్లాకు 1.12 లక్షల క్వింటాళ్ల విత్తనాల పంపిణీ లక్ష్యం..

ఉచితంగా ఏడు రకాల విత్తనాల పంపిణీకి నిర్ణయం

ఇప్పటి వరకు జిల్లాలో 8,600 క్వింటాళ్ల నిల్వలు

ప్రతిరోజూ 2వేల క్వింటాళ్ల వరకు సరఫరా చేస్తున్న ఏపీసీడ్స్

జిల్లాలో ఐదు రకాలే నిల్వ..

అందులోనూ అరకొరే..

ఆశించిన స్థాయిలో సరఫరా అయ్యేనా..?

గ్రామాల వారీగా షెడ్యూల్ ఇవ్వకుండా పంపిణీ మొదలు

మంత్రి ఆదేశాలతో

వ్యవసాయ అధికారుల అప్రమత్తం

ప్రత్యామ్నాయ విత్తనాలు తెప్పించడంపై దృష్టి పెట్టారు. అయితే దీనిపై వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు ముందస్తు ప్రణాళికలు అమలు చేయకపోవడం వల్లే ప్రస్తుతం జిల్లాకు తగిన విత్తనాలు తెప్పించలేకపోయారనే విమర్శలు వినిపిస్తున్నాయి. విత్తన సరఫరాను పర్యవేక్షించాల్సిన జిల్లా యంత్రాంగం ఆ మేరకు చొరవ తీసుకోలేదనే వాదనలు వినిపిస్తున్నాయి. ఎవరి పర్యవేక్షణలో లోపమున్నప్పటికీ... ఆ పర్యవసానం కరువు రైతులపై పడుతోంది.

గ్రామాల వారీగా షెడ్యూల్ ఇవ్వకుండా పంపిణీ మొదలు

ప్రత్యామ్నాయ విత్తనపంపిణీపై వ్యవసాయ శాఖ ఆది నుంచి నిర్లక్ష్యం వహిస్తూ వస్తోందనే విమర్శలున్నాయి. రెండు రోజుల క్రితం జిల్లాలో ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ ప్రక్రియ మొదలుపెట్టారు. జిల్లాలో విత్తన నిల్వలున్నప్రాంతాల్లో పంపిణీ మొదలు పెట్టాలని వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు ప్రకటించారు. అయితే ఆయా మండలాల్లో ఏఏ గ్రామాల రైతులు పంపిణీ కేంద్రానికి రావాలనే సమాచారం ముందస్తుగా ఇవ్వకుండా పంపిణీ మొదలుపెట్టారు.

తీరా పంపిణీ తొలిరోజు మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత విత్తన పంపిణీలో అలసత్వంపై వ్యవసాయ శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి ఆదేశాలతో పంపిణీలో లోపాలను అధికారులు సరిచేసుకున్నా రు. అప్పటికప్పుడు అన్నిమండలాల్లో పంపిణీ కేంద్రాల వద్ద బ్యానర్లు ఏర్పాటు చేయాలని ఏఓలకు సమాచారం అందించారు. గ్రామాల వారీగా షెడ్యూల్ తయారు చేసి... ఆయా గ్రామాల్లో నిర్దేశించిన తేదీల్లోనే రైతులు పంపిణీ కేంద్రాలకు వచ్చేలా ముందస్తు సమాచారం ఇవ్వాలని ఆదేశించడం గమనార్హం. సాధారణంగా విత్తన పంపిణీ అంటే అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉంటుంది. అయితే ఆ దిశగా వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు జాగ్రత్తలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహించారనేందుకు లోపాలను సరిచేసుకోవడమే నిదర్శనంగా చెప్పవచ్చు.

ఐదు రకాలే నిల్వ... అందులోనూ అరకొరే...

ప్రభుత్వం ఏడు రకాల ప్రత్యాయ్నాయపంటలైన కంది, ఉలవలు, అలసంద, కొర్ర, మేతజొన్న, పెసలు, అనప విత్తనాలను వందశాతం సబ్సిడీతో రైతులకు ఉచితంగా పంపిణీ చేయాలని నిర్ణయించింది. మిగిలిన ప్రత్యామ్నాయ పంటలపై క్వింటాల్ రూ.5వేల సబ్సిడీతో పంపిణీ చేసేందుకు నిర్ణయించారు. జిల్లాకు ఈ ఏడాది 1.12 లక్షల క్వింటాళ్ల ప్రత్యామ్నాయ విత్తనాలు సరఫరా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే ఇప్పటివరకు 8,600 క్వింటాళ్లు మాత్రమే జిల్లాకు తెప్పించగలిగారు. కంది 5250కుగాను 1400 క్వింటాళ్ల విత్తనాలు తెప్పించారు. ఉలవలు 50వేలకు గాను 2,800, అలసందలు 18990కు గాను 1800, మేత జొన్న 4,500కు గాను 600, పెసలు 11వేలకు గాను 2వేల క్వింటాళ్లు మాత్రమే జిల్లాకు తెప్పించారు. రైతులకు ఉచితంగా అందించే వాటిలో కొర్ర 2512, అనప 562 క్వింటాళ్లు లక్ష్యం కాగా ఇప్పటివరకు అసలే సరఫరా చేయలేదు. విత్తనపంపిణీ చేపట్టిన 15మండలాల్లోనూ కేవలం మూడు నుంచి ఐదు రకాల విత్తనాలు మాత్రమే సిద్ధంగా ఉంచి..సరిపెట్టారు. మరోవైపు మిగతా ప్రత్యామ్నాయ విత్తనాలు మొక్కజొన్న, సజ్జ, ప్రొద్దుతిరుగుడు విత్తనాలు ఆశించిన స్థాయిలో మండల కేంద్రాల్లో నిల్వ చేయలేకపోయారు. విత్తన పంపిణీ మొ దలు చేపట్టాలంటే తగిన మోతాదులో విత్తనాలు నిల్వ చేసుకుని ఉండాలి. ఆ మేరకు విత్తన నిల్వలు లేకపోయినా వ్యవసాయ శాఖ అధికారులు హడావుడిగా విత్తన పంపిణీ చేపట్టారు. కనీసం పంపిణీ చేపట్టిన మండలాల్లోనైనా తొలి రెండు రోజులకు సరిపడా విత్తనాలు కూడా లేకపోవడం విస్మయానికి గురిచేస్తోంది. ఎలాంటి ముందస్తు ప్రణాళికలు లేకుండా గుడ్డెద్దు.. చేన్లో పడ్డ చందంగా సంబంధిత అధికారులు వ్యవహరించడం మూలంగానే విత్తన పంపిణీకి ఆదిలోనే అంతరాయం కలిగే పరిస్థితులు తలెత్తాయనే వాదనలు ఆ శాఖ వర్గాల నుంచే వినిపిస్తున్నాయి.

ఆశించిన స్థాయిలో సరఫరా అయ్యేనా..?

గతంలో ఎన్నడూ లేనివిధంగా జిల్లా రైతులకు ప్రభుత్వం ఉచితంగా ప్రత్యామ్నాయ విత్తనాలు అందించేందుకు సిద్ధమైంది. ఇదివరకే విత్తన పంపిణీ మొదలయింది. రెండోరోజు సోమవారం పలు మండలాల్లో విత్తన పంపిణీ జరగనుంది. అయితే ఇప్పటివరకు తగిన మోతాదులో ప్రత్యామ్నాయ విత్తనాలు జి ల్లాకు తెప్పించలేదు. ఏపీసీడ్స్ ఆధ్వర్యంలో ప్రత్యామ్నాయ విత్తనాలను జిల్లాకు సరఫరా చేస్తున్నారు. మొత్తం 1.12 లక్షల క్వింటాళ్ల సరఫరాకు రూ.87 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. అయితే ప్రతిరోజూ ఏపీ సీడ్స్ అధికారులు 2 వేల క్వింటాళ్ల వరకు విత్తనాలు జిల్లాకు సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోంది. ఓ వైపు జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు పడుతున్నాయి. ఈ ఖరీఫ్‌లో ఖాళీగా ఉన్న భూముల్లో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకునేందుకు రైతులు సిద్ధమయ్యారు. వర్షాలు పడిన సమయంలో భూమిలో తేమ అరకముందే విత్తనంవేసుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే విత్తనాలపై రైతులు ఆశలు పెట్టుకున్నారు. ప్రతిరోజూ వ్యవసాయశాఖ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఆదివారం పలు మండలాల్లో గ్రామాల వారీగా ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ కోసం షెడ్యూల్ ప్రకటించడంతో ఆయా తేదీల్లో పంపిణీ కేంద్రాలకు వెళ్లేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. మరికొన్ని మండలాలకు ఇప్పటివరకు ఒక్క గింజ కూడా విత్తనాలు రాకపోవడంతో ఆయా ప్రాంతాల్లో వ్యవసాయ అధికారులు షెడ్యూల్ ప్రకటించలేదు. దీంతో తమ గ్రా మాలకు ఎప్పుడు షెడ్యూల్ ఇస్తారోనని రైతులు వేచిచూస్తున్నారు. ఈ ఖరీఫ్‌లోఈ క్రాపింగ్ ఆధారంగా వేరుశనగ సాగు చేయని రైతులకు బయోమెట్రిక్ ద్వారా ప్రత్యామ్నాయ విత్తనాలు ఇస్తామని అధికారులు ప్రకటించారు. కాగా జిల్లాకు విత్తన సరఫరా నత్తనడకన సాగుతుండడంతో పంపిణీ నిర్వహణ అస్తవ్యంగా మారే ప్రమాదం లేకపోలేదు. మరోవైపు ఎప్పటిలోగా జిల్లాకు తగిన మోతాదులో విత్తనాలు తెప్పిస్తారో చెప్పలేని స్థితిలో ఆ శాఖ అధికారులు కొట్టుమిట్టాడుతున్నారు. ఏపీసీడ్స్ అధికారులు సైతం సరైన సమాధానం చెప్పలేని స్థితిలో ఉన్నారు. ఇప్పటికైనా ప్రత్యామ్నాయ విత్తన సరఫరాపై పాలకులు, జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ పెట్టకపోతే సకాలంలో జిల్లాకు విత్తనాలు సరఫరా కావడం కష్టమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరి ఏమేరకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తారో వేచిచూడాల్సిందే.

అంతా అయోమయమే..

(మొదటి పేజీ తరువాయి)

ఎంత బిల్లు వేస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. ఏఏ వస్తువులపై ఎంత శాతం జీఎస్టీ పడుతుందో చెప్పలేని పరిస్థితుల్లో అధికారులున్నారు. పన్నుల శాఖ, సెంట్రల్ ఎక్సైజ్, వ్యాట్ అధికారులు కూడా ఇదే అయోమయంలో ఉన్నారు. నియమనిబంధనలు, అనుసరించాల్సిన పద్ధతులపై వారికి అవగాహన లేదని తెలుస్తోంది.

రూ.200 దాటినా బిల్లులేవీ..?

దుకాణాల్లో వస్తువులను ఇష్టారాజ్యంగా విక్రయిస్తున్నారు. ఎంఆర్‌పీకీ, విక్రయిస్తున్న ధరలకు పొంతనే ఉండడం లేదు. ప్రతి దుకాణంలోనూ బిల్లులు ఇవ్వాల్సిందే. ప్రజలు నిత్యావసర వస్తువులను ఎక్కువగా కిరాణా దుకాణాల్లోనే కొనుగోలు చేస్తారు. జనరల్ స్టోర్స్ లాంటి దుకాణాల్లోనూ రూ.200 దాటితే బిల్లు ఇవ్వాలి. కానీ చీటీలపైనే రాయిస్తూ.. బిల్లులివ్వకుండా మాయ చేస్తున్నారనే విమర్శలున్నాయి. ప్రతి వస్తువునూ అధిక ధరకు విక్రయిస్తున్నా అడిగేనాథుడు లేడు. బస్టాండు, సినిమా థియేటర్లు వంటి చోట్ల అయితే ఇక చెప్పనవసరం లేదు.

కొత్త ధరల స్టిక్కర్లేవీ..?

జీఎస్టీ అమల్లోకి వచ్చినప్పటికీ ధరలపై ఇంకా స్పష్టత రాలేదు. ప్రజలు, వినియోగదారుల్లో ఇది విస్మయం కలిగిస్తోంది. ఈనెల ఒకటవ తేదీ నుంచి పాత నిల్వలున్న సరుకులపై కొత్త ధరలకు సంబంధించిన స్టిక్కర్లు వేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. ధరలు తగ్గిన విషయం వినియోగదారులు గుర్తిస్తారని భావించి కేంద్రం ఆ ప్రకటన చేసింది. అయితే వ్యాపారులు మాత్రం చేతి వాటం ప్రదర్శిస్తున్నారు. ధరలు తగ్గిన వస్తువులను పాత ధరలకు, ధరలు పెరిగిన వస్తువులను కొత్త ధరలకు విక్రయిస్తున్నారు. ఏది పాత ధరో, ఏది కొత్త ధరో తెలియని ప్రజలు, వినియోగదారులు వారి చేతిలో మోసపోతున్నారు. వస్తువులను డీలర్ ఎంత ధరకు కొనుగోలు చేస్తున్నాడు.. ఎంత ధరకు విక్రయిస్తున్నాడనే విషయం వినియోగదారుడికి ఎప్పటికీ అర్థం కాదు. దీంతో వ్యాపారులు దోపిడీకి తెరలేపుతున్నారు. ధరలపై స్పష్టత రానంతవరకు వినియోగదారుడు మోసపోతూనే ఉంటాడనడంలో ఎలాంటి సందేహం లేదు. జీఎస్టీ నెట్‌వర్క్‌లో భాగంగా ప్రైవేట్ సంస్థలకు అధిక వాటాలు ఉండడంపైనా కొన్ని వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. జీఎస్టీతో పాటు అమల్లోకి రావాల్సిన యాంటీ ప్రాఫిటీరింగ్ చట్టం ఇంకా అమలు చేయకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో వినియోగదారుల హక్కుల రక్షణకు భంగం వాటిల్లుతోందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

రిటర్నులపై డీలర్లలో గందరగోళం..

కొత్త చట్టం అమలు నేపథ్యంలో వ్యాపారుల్లో గందరగోళం నెలకొంది. ముఖ్యంగా రిటర్నులు దాఖలు చేసే విషయంలో వారు ఆందోళనకు గురవుతున్నారు. జిల్లాలో 14 వేల మంది డీలర్లున్నారు. ఇందులో 13 వేల మంది వరకు జీఎస్టీ కిందికి వస్తారని అధికారులు చెబుతున్నారు. డీలర్లు ప్రతి నెలా మూడు రిటర్నులు దాఖలు చేయాల్సి ఉంటుంది. మొదటిది అమ్మకాలకు సంబంధించిన రిటర్న్ జీఎస్‌టీఆర్-1ను 10వ తేదీలోపు, కొనుగోళ్లకు సంబంధించిన రిటర్న్ జీఎస్‌టీఆర్-2ను 15వ తేదీలోపు, మంత్లీ రిటర్న్ జీఎస్‌టీఆర్-3ను 20వ తేదీలోపు దాఖలు చేయాలి. అయితే ఆగస్టు 20 దాటినా సాంకేతిక సమస్యలతో పోర్టల్ ఓపెన్ కాని కారణంగా చాలామంది రిటర్నులు దాఖలు చేయలేదు. దీంతో 25 వరకు ఆ గడువు పొడిగించినట్లు తెలిసింది. కాగా, రిటర్నుల వ్యవహారం చూ సేందుకు తప్పనిసరిగా కంప్యూటర్, ఆపరేటర్‌ను కేటాయించాల్సిందే. ఇదంతా తలనొప్పి వ్యవహారమనే అభిప్రాయం ఆ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

మరో రెండు నెలల్లో స్పష్టత వస్తుంది

- శేషాద్రి, అసిస్టెంట్ కమిషనర్, వాణిజ్య పన్నులశాఖ

కొత్తచట్టం జీఎస్టీ అమలులో మొదట్లో కొంత గందరగోళం ఉండవచ్చు. ఇప్పటికే జీఎస్టీపై అధికారులు, ఉద్యోగులు, డీలర్లకు అవగాహన కల్పించాం. మరో నాలుగైదు నెలల్లో అంతా సర్దుకుంటుంది. జూలై నెలకు సంబంధించి డీలర్లు ఈనెల 25లోగా రిటర్నులు దాఖలు చేయాలి. ఎంత పన్ను ఉందో అంతా చెల్లించాలి. అవి అందిన తరువాత పరిస్థితి ఎలా ఉంటుందనేది తెలుస్తుంది. ధరలపై కూడా రెండు నెలల్లో స్పష్టత వస్తుంది.

రెడీమేడ్ దుస్తులపై ఎమ్మార్పీ మోసాలు

రూ.1000లోపు విలువైన రెడీమేడ్ దుస్తులకు 5 శాతం, ఆపై ధరలున్న వాటికి 12 శాతం జీఎస్టీ విధించారు. జిల్లా కేంద్రంతో పాటు వివిధ పట్టణాల్లో భారీ స్థాయిలో రెడీమేడ్ దుస్తుల దుకాణాలున్నాయి. పెద్ద నగరాల నుంచి వాటిని తక్కువ ధరకు తెచ్చి వాటిపై పేర్కొన్న ఎంఆర్‌పీతో మోసాలకు పాల్పడుతున్నారు. అదే స్థాయిలో చెప్పుల పరిస్థితి కూడా ఉంది. బ్రాండెడ్ చెప్పులకు మాత్రమే కచ్చితమైన ధర ఉంటోంది. రూ.800లోపు విలువైన చెప్పుల ఎంఆర్‌పీ ధరకి, వాటి అసలు ధరకు పొంతనే ఉండడం లేదు. జీఎస్టీ వేసినా.. చివరికి వినియోగదారుడికిచ్చే మొత్తానికే ఆ బిల్లు వేస్తున్నారు. పప్పులు హోల్‌సేల్‌గా కిలో రూ.88లకు విక్రయిస్తుండగా.. మరికొన్నిచోట్ల రూ.104 వరకు విక్రయిస్తున్నారంటే తేడా ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చు. జీఎస్టీతో ధరల్లో తేడాలుండవని, రోజూ మారుతుంటాయని దుకాణదారులు చెప్పడం గమనార్హం. జీఎస్టీతో సబ్బుల ధర కూడా తగ్గాలి. అయినా పాత రేట్లకే అమ్ముతున్నారు. విద్యుత్ బల్బులు, ట్యూబ్ లైట్లు, విద్యుత్ మోటార్లపై 27శాతం ఉన్న పన్ను 18 శాతానికి తగ్గించారు. కానీ కొన్ని ప్రాంతాల్లో వాటిని పాత రేట్లకే విక్రయిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇంకా టూత్ పేస్టులు, షాంపూలు, షేవింగ్‌క్రీమ్, డియాడరెంట్స్‌పై ఉన్న 27 శాతాన్ని 18 శాతానికి తగ్గించారు. అలాగే నూనెలపై కూడా తగ్గించారు. కానీ వాటిని పాత ధలరకే విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక హోల్‌సేల్ దుకాణాల నుంచి సాధారణ జనరల్ స్టోర్స్‌లోకి వచ్చేసరికి వస్తువుల ధరల్లో ఎంతో తేడా ఉంటోంది.

ఆంధ్రజ్యోతి

- ప్రజా సంక్షేమం, అభివృద్ధే ఉన్నం ధ్యాస, శ్వాస..
- దుర్గం ఎమ్మెల్యేల గెలుపులో కీలకపాత్ర
- నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే నేత..

3rd ANNIVERSARY

సర్పంచ్ నుంచి మార్క్‌ఫెడ్ చైర్మన్.. ఎమ్మెల్యే దాకా..

గ్రామ సర్పంచ్‌గా, కళ్యాణదుర్గం మండలాధ్యక్షుడిగా మండల అభివృద్ధికి ఎన్నో పనులు చేపట్టారు. రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి, అప్పటిదాకా నిర్వీర్యమైన ఆ సంస్థను అభివృద్ధి పథంలో నడిపించారు. రైతులకు గిట్టు బాటు ధరలు కల్పించడంతోపాటు ముఖ్యమంత్రి మన్ననలు కూడా పొందారు. పార్టీ క్లిష్ట సమయంలో ఉన్నపుడు జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికై, ఎన్నో సవాళ్లను ఎదుర్కొని తన కంటూ ప్రత్యేకమైన పేరు సంపాదించుకున్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో పార్టీ ఆవిర్భావం నుంచి క్రియాశీలకంగా ఉంటున్నారు. పార్టీయే ఉన్నం, ఉన్నం హనుమంతరాయచౌదరే పార్టీ అనే విధంగా జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందారు. నియోజకవర్గాన్ని తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా మలిచిన ఘనత హనుమంతరాయ చౌదరిదేనని ఎవర్నడిగినా చెబుతారు. తన ఒక్కడితోనే పార్టీ అభివృద్ధి చెందదనీ, కిందిస్థాయి నుంచి ప్రతి కార్యకర్త, నాయకుడు కలిసికట్టుగా పనిచేస్తేనే బలోపేతం అవుతుందని ఎన్నో సందర్భాల్లో చెబుతూ తన నిగర్వితనాన్ని చాటుకున్నారు.


డ్రిప్ ద్వారా సాగుచేసిన టమోటా పంట


కార్యకర్తలతో కలిసిమెలసి వస్తున్న ఉన్నం....

ఆంధ్రజ్యోతి ప్రతినిధి - అనంతపురం - కళ్యాణదుర్గం

పెద్దాయన
ప్రగతికి ముద్దుబిడ్డ ఆయన


తనయుడు మారుతీతో ఉన్నం...


ఎమ్మెల్యే వేయించిన కళ్యాణదుర్గం నుంచి శెట్టూరు వెళ్లే రహదారి



రూ.154 కోట్లతో రోడ్ల నిర్మాణాలు..

కుందుర్పి బ్రాంచి కెనాల్‌కు రూ.1361 కోట్లు

మహిళా సంఘాలకు రూ.186 కోట్లు

కంబదూరు మండలాభివృద్ధికి రూ.100 కోట్లు..

నీరు - చెట్టు కింద రూ.31 కోట్లు:

గ్రామీణ తాగునీటి సరఫరాకు రూ.12 కోట్లు:

రూ.173 కోట్లతో ఉపాధి పనులు..

రైతులకు ట్రాన్స్‌కో సేవల నిమిత్తం రూ. 26 కోట్లు


1250 ఎన్టీఆర్ గృహాలు..

గృహ నిర్మాణ శాఖ ద్వారా నియోజకవర్గంలో 2016-17కిగాను 1250, 2017-18, 2018-19కిగాను 2200 గృహాలు మంజూరు చేయించారు. చంద్రన్న బీమా, ముఖ్యమంత్రి సహాయనిధి, పింఛన్ల పంపిణీ, డీఆర్‌డీఏ (వెలుగు), ఐసీడీఎస్, రెవెన్యూ, విద్యుత్, సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ తదితర ప్రభుత్వ పథకాల ప్రయోజనాన్ని లబ్ధిదారులకు అందజేసి, ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. నియోజకవర్గం దినదినాభివృద్ధి సాధిస్తుండటానికి పార్టీ సీనియర్ నాయకులతో పాటు ఎమ్మెల్యే తనయుల కృషి, తపన అమోఘమని ప్రజలు ప్రశంసిస్తున్నారు.

రిజర్వ్‌డ్ నియోజకవర్గంలో.. దళితులను ప్రోత్సహిస్తూ..

కళ్యాణదుర్గం ఎస్సీల రిజర్వ్‌డ్ నియోజకవర్గం. పార్టీ ఆవిర్భావం అనంతరం మొట్ట మొదటి సారి 1983లో టీడీపీ అభ్యర్థి టీసీ మారెప్పకు 23వేలు, 1987లో బీసీ గోవిందప్పకు 4వేలు, 1994లో బీసీ గోవిందప్పకు 56 వేల మెజార్టీ ఓట్లు రావడానికి, 1999లో విశ్రాంత ఉపాధ్యాయురాలు శారదాంబ 25 వేల ఓట్లతో గెలవడానికి, 2004లో బీసీ గోవిందప్ప 9వేల ఓట్లతో గెలవడానికి ఉన్నం హనుమంతరాయచౌదరి నిబద్ధత, కలుపుగోలుతనం, పార్టీ పట్ల విధేయత, అంకితభావాలే కారణమనేది సుస్పష్టం. 2009 ఎన్నికల్లో అప్పటి మంత్రి రఘువీరారెడ్డితో తలపడి కేవలం 4వేల ఓట్ల తేడాతో ఉన్నం ఓటమి చవిచూశారు. అనంతరం 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలోనే అత్యధిక మెజార్టీ (22, 319) ఓట్లతో ఉన్నం హనుమంతరాయ చౌదరి ఎమ్మెల్యేగా గెలుపొందారు.


బైరవానితిప్ప ప్రాజెక్టు వద్ద ఉన్నం..


మార్కెట్ యార్డులో ఎమ్మెల్యే కట్టించిన స్టాక్‌పాయింట్లు

రైతుల కోసం గోదాముల నిర్మాణం

రైతుల సౌకర్యార్థం ప్రతి మండలంలోనూ రూ.20.40లక్షలతో గోదాములు నిర్మించే ప్రక్రియ కొనసాగుతోంది. 126 అంగన్‌వాడీ కేంద్రాల భవన నిర్మాణాలకు ఒక్కో దానికి రూ.7లక్షల ప్రకారం నిధులు మంజూరు చేయించారు. ప్రస్తుతం 63 కేంద్రాలు నిర్మాణ దశలో ఉన్నాయి. చంద్రన్న బాట కింద నియోజకవర్గంలో 28 కిలోమీటర్లు సీసీ రోడ్లు నిర్మించారు. మరో 17 కిలో మీటర్ల రోడ్లు నిర్మాణ దశలో ఉన్నాయి. కంబదూరు మండలానికి రూ.100 కోట్ల నిధులు మంజూరవగా.. ఏటా 33 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాలకు రవాణా సౌకర్యం కల్పించడానికి మండలంలోని కాపర్లపల్లి నుంచి మౌక్తికాపురానికి కోటి రూపాయలతో తారు రోడ్డు వేయించారు. కళ్యాణదుర్గం, శెట్టూరు మండల కేంద్రాల్లో రూ.75 లక్షలతో షాదిఖానాలు నిర్మించారు.

కరువు జిల్లాలో అత్యంత వెనుకబడిన కళ్యాణదుర్గం నియోజకవర్గం అభివృద్ధిలో సుస్థిరత కనబరుస్తోంది. ఆరు దశాబ్దాల చరిత్ర కలిగిన నియోజకవర్గంలో చాలాకాలం నుంచీ అభివృద్ధి మేడిపండులాగానే ఉండిపోయింది. 2014 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన ఉన్నం హనుమంతరాయచౌదరి పార్టీలో తనకున్న పట్టు, అనుభవంతో అభివృద్ధి పనులను మంజూరు చేయించుకోవడంలో తన మార్కు వేసుకున్నారు. మున్సిపాలిటీ రోడ్ల విస్తరణ దగ్గర నుంచి పారిశ్రామికంగా అభివృద్ధి దిశలో పయనిస్తోంది. 1983లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటిదాకా జరిగిన వివిధ ఎన్నికల్లో టీడీపీ గెలుపునకు ఉన్నం హనుమంతరాయ చౌదరి అంకితభావం, పార్టీ పట్ల విధేయత, కార్యకర్తలు, నాయకులపై ఆప్యాయత, ముఖ్యంగా నీతి, నిజాయితీలే కారణమని పార్టీ శ్రేణులు స్పష్టం చేస్తున్నాయి. అలుపెరగని యోధుడిగా నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పరితపిస్తున్నాడన్న పేరు ఉన్నం సొంతం చేసుకున్నారు. నియోజకవర్గంలో అందరికీ ఆత్మీయుడిగా ఏ గ్రామంలో ఏ శుభ కార్యం జరిగినా తప్పక హాజరవుతారు. మృతి చెందిన పార్టీ కార్యకర్తలు, నాయకుల ఇళ్లకు వెళ్లి, ఓదార్చి ధైర్యం చెప్పడం ఆయన నైజం. అవినీతికి ఆమడదూరంలో ఉంటారు. అవినీతి, అక్రమాలకు పాల్పడే కార్యకర్తలను, నాయకులను మొహంపైనే దండించడం ఆయన నీతినిజాయితీకి నిదర్శనం. ఎమ్మెల్యే అనే దర్పం దరికి రానీయకుండా, ఎల్లప్పుడూ ప్రజలతో మమేకమై వారి సమస్యలను పరిష్కరించేందుకు నిర్విరామంగా కృషిచేస్తూ తెలుగుదేశం పార్టీకి కొండంత అండగా నిలిచిన ఉన్నం గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పలు పదవులు చేపట్టి వాటికి వన్నె తెచ్చారు.

రహదారులకు ప్రాధాన్యం..

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో రహదారుల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యమిచ్చారు. నియోజకవర్గం నుంచి కర్ణాటకకు వెళ్లే రోడ్లు అధ్వాన్నస్థితిలో ఉండేవి. వాటి రూపురేఖలు మార్చడానికి ఉన్నం నడుం బిగించారు. కళ్యాణదుర్గం నుంచి శెట్టూరు మీదుగా కర్ణాటక సరిహద్దు వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ.45 కోట్లు, కళ్యాణదుర్గం నుంచి కుందుర్పి మీదుగా కర్ణాటక సరిహద్దులోని నాగేపల్లి గేటు వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ.57 కోట్లు మంజూరు చేయించారు. ప్రస్తుతం రోడ్డు పనులు జోరుగా సాగుతున్నాయి. కళ్యాణదుర్గం - మడకశిర రోడ్డుకు రూ.15 కోట్లు, వేపులపర్తి నుంచి ఎరడికెర రోడ్డుకు రూ.6 కోట్లు మంజూరు చేయించగా, పనులు సాగుతున్నాయి. కళ్యాణదుర్గం పట్టణంలో రోడ్ల నిర్మాణానికి 17.50 కోట్లు సాధించారు. అవి ప్రస్తుతం కొనసాగుతున్నాయి. గ్రామీణ రోడ్లకు రూ.12 కోట్లు మంజూరయ్యాయి.


బోరంపల్లిలో పాలిటెక్నిక్ కళాశాల

వ్యవసాయ యాంత్రీకరణపై ఆసక్తి..



వ్యవసాయ రంగంపై ఎంతో మక్కువ చూపే ఎమ్మెల్యే ఆ రంగంలో యాంత్రీకరణపై దృష్టి సారించారు. స్వయంగా రైతు అయిన హనుమంతరాయచౌదరి తోటి రైతులు కూడా వ్యవసాయ యాంత్రీకరణను అందుకోవాలని కోరారు. ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్, రుణమాఫీ నిధులపై అధికారులతో నిర్మొహమాటంగా చర్చించి, రైతుల ఖాతాల్లోకి జమ చేయించడంలో ఎమ్మెల్యే పాత్ర కీలకమైనదని ఆ వర్గాలు ప్రశంసిస్తున్నాయి. 2016-17లో 22 చిన్న ట్రాక్టర్లు, 8 పెద్ద ట్రాక్టర్లను మంజూరు చేయించి, వాటిని రైతులకు పంపిణీ చేశారు. అర్హులందరికీ విత్తన వేరుశనగ, నవధాన్యాలను పంపిణీ చేయించి, రైతు బాంధవుడిగా గుర్తింపు పొందారు.

జిల్లాలో కళ్యాణదుర్గం నియోజకవర్గం..
ఏ ప్రతిపక్ష నేతా విమర్శించలేదు..
ఆ సాహసం కూడా చేయలేదు..
ఎందుకంటే.. అక్కడ పెద్దాయన ఉన్నాడు..

అక్రమార్కులు.. తప్పుచేసినోళ్లు..
ఆయన ఇంటి గడప కూడా తొక్కలేరు..
ఆయన కంట కూడా పడరు..
ఎందుకంటే ఆయన పెద్దాయన..

అప్పయ్యా.. అంటూ
ఆప్యాయంగా పిలిచే ఆ స్వరం..
తప్పు చేసినోళ్లపై శివాలెత్తుతుంది..
కన్న కొడుకైనా క్షమించదు..
ఎందుకంటే ఆయన పెద్దాయన..

కొండకోనల్లో చెట్లు నాటిస్తున్నాడు..
ఊరూరికీ రోడ్లు వేయిస్తున్నాడు..
నీరు తెచ్చి, కరువు నేలను
తడపాలని తపిస్తున్నాడు..
ఎందుకంటే.. అభివృద్ధి
ఏంటో తెలిసిన పెద్దాయన..

అన్నదాతలంటే అపారమైన ప్రేమ..
వారు ఏదడిగినా.. చేసేసే మమకారం..
ఎంత సాయమైనా వెనకాడని నైజం..
ఎందుకంటే.. రైతు బిడ్డ ఆయన..

అందరి పెళ్లికి వెళ్తాడు..
ఆత్మ బంధువుగా..
ఎవరికి కష్టమొచ్చినా..
వెంటనే వస్తాడు.. పెద్దదిక్కుగా..
మంచీచెడులు తెలిసినోడు..
ప్రపంచాన్ని చదివినోడు..
అందుకే.. ఆయన పెద్దాయన..

ఎమ్మెల్యే ఉన్నం నేతృత్వంలో అభివృద్ధి దిశగా కళ్యాణదుర్గం..

భారీ ఎత్తున ఉపాధి పనులు..


నియోజకవర్గంలో రూ.173కోట్లతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టారు. 5477 ఫారం ఫాండ్లను నిర్మించారు. 4344 మంది రైతులు 13,549 ఎకరాల్లో పండ్లతోటలు సాగు చేయడం ద్వారా రాష్ట్రస్థాయిలోనే నియోజకవర్గం ప్రథమస్థానంలో నిలవడం ఎమ్మెల్యే చొరవకు నిదర్శనం. రైతులకు సేంద్రీయ ఎరువులపై అవగాహన కల్పించి, 2442 మంది వర్మీకంపోస్టు యార్డులు నిర్మించుకునేలా కృషి చేశారు. వాటర్‌షెడ్ పథకం కింద 392 చెక్‌డ్యాంలకు మరమ్మతులు చేపట్టారు. ప్రజల దాహార్తి తీర్చడానికి మూడేళ్లలో 435 బోర్లు, 232 విద్యుత్ పంపుసెట్లు, 53,472 మీటర్ల పైపులైన్లు, 23 విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయించారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం ద్వారా 2014-15లో 386.72 లక్షలు, 2015-16లో రూ.260.60 లక్షలు, 2016-17లో రూ.290.92 లక్షలు వెచ్చించి, వివిధ అభివృద్ధి పనులు చేపట్టారు.


బీటీపీ ప్రాజెక్టు రోడ్డు...


లబ్ధిదారులకు చంద్రన్న బీమా పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

వలసల నివారణపై తొలిగా దృష్టి..


ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఉన్నం హనుమంతరాయచౌదరి నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించారు. కరువుకు నిలయమైన కళ్యాణదుర్గం నియోజకవర్గంలో బతుకుతెరువు కోసం కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలకు పలు కుటుంబాలు తరలి వెళ్లారు. చెరువులకు సాగునీరందిస్తే వలసల నివారణ సాధ్యమని భావించిన ఆయన ఆ దిశగా ప్రయత్నాలు చేపట్టారు. జీడిపల్లి రిజర్వాయర్ నుంచి బీటీపీకి, అక్కడి నుంచి నియోజకవర్గంలోని 114 చెరువులకు నీరందించడానికి ప్రణాళికలు రూపొందించడంలో కీలకపాత్ర పోషించారు. ముఖ్యమంత్రి వద్ద ఉన్న చనువుతో నియోజకవర్గంలోని చెరువులకు సాగునీరందించడానికి నిధులు మంజూరు చేయాలని పదేపదే విజ్ఞప్తి చేస్తూ వచ్చారు. ఉన్నం అభ్యర్థన మేరకు మొదటి దశలో రూ.450 కోట్లు, కుందుర్పి బ్రాంచ్ కెనాల్‌కు రూ.1361కోట్లు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. నిధులు మంజూరు చేసి, ఆగస్టు 15న లాంఛనంగా శంకుస్థాపన చేయడానికి ముఖ్యమంత్రి వస్తున్నట్లు ప్రకటించడంలో ఉన్నం కీలకపాత్ర పోషించారు.


బైరవాని తిప్ప ప్రాజెక్టు

నీరు- చెట్టుతో చెరువులకు మహర్దశ..

నియోజకవర్గంలో 2015-16కిగాను నీరు-చెట్టు కింద రూ.4.50కోట్లు, 2016-17కిగాను రూ.18.19కోట్లు, 2017-18కిగాను రూ.8.40కోట్లు మంజూరయ్యాయి. వీటితో 326 పనులు పూర్తి చేశారు. మరో 122 నిర్మాణ దశలో ఉన్నాయి. నాబార్డు కింద బ్రహ్మసముద్రం చెరువు మరమ్మతులకు రూ.కోటి, పాళ్లూరు చెరువు పునరుద్ధరణకు రూ.60లక్షలు, పాలవాయి చెరువుకు 52.50లక్షలు, ముద్దినాయనపల్లి చెరువుకు రూ.1.50 కోట్లు మంజూరు చేయించారు. హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా జీడిపల్లి రిజర్వాయర్ నుంచి బీటీపీకి, ప్రతిపాదిత కుందుర్పి బ్రాంచ్ కాలువ ద్వారా 114 చెరువులకు 3.7 టీఎంసీల నీరందించడానికి రూ.1361కోట్లతో డీపీఆర్ ప్రాథమిక అనుమతి దశలో ఉండటానికి ఎమ్మెల్యే కృషి అమోఘమని నియోజకవర్గ నాయకులు స్పష్టం చేస్తున్నారు.


బోడికొండలో పెంచుతున్న మొక్కలు


వెల్లివిరుస్తున్న పచ్చదనం

బలవన్మరణాలు



తాడిమర్రిలో రైతు రామన్న(ఫైల్), పరిగిలో మల్లయ్య, గోరంట్లలో జయమ్మ మృతదేహాలు

వ్యవసాయం అప్పులు తీర్చలేక...

తాడిమర్రి: వ్యవసాయానికి చేసిన అప్పులు తీర్చే దారి లేక మండలంలోని మోదుగులకుంట గ్రామానికి చెందిన రైతు రామన్న(55) ఆదివారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బాధితులు తెలిపిన వివరాలివి. రామన్నకు 16 ఎకరాల భూమి ఉంది. అందులో పంట సాగుకు రూ.8 లక్షల దాకా అప్పు చేశాడు. గత ఐదేళ్లుగా పంట సాగు చేస్తున్నా నష్టాలు రావడంతో అప్పులు నెత్తిమీద కుంపటయ్యాయి. ఇటీవల సాగు చేసిన వేరుశనగ పంటను కాపాడేందుకు బోరు వేయించాడు. అందులో నీరు పడలేదు. దీంతో మానసికంగా మరింత కుంగిపోయిన రామన్న మనస్తాపం చెందాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో విషద్రావకం తాగాడు. అపరస్మారక స్థితిలో ఉన్న రామన్నను గుర్తించిన కుటుంబసభ్యులు అనంతపురం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. రామన్నకు భార్య లక్ష్మీదేవి, కుమారులు పవన్‌కుమార్, సాంబశివుడు ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

ఆర్థిక ఇబ్బందులతో మరో యువకుడు...

పరిగి : చీటీలు వేసి వాటికి డబ్బు కట్టలేక... మరోవైపు కుటుంబ పోషణ భారమై మనస్తాపంతో మండలంలోని గొల్లపల్లికి చెందిన యువకుడు మల్లయ్య (24) శనివారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బాధితులు తెలిపిన వివరాలివి. గ్రామానికి చెందిన అంజినప్ప కుమారుడు మల్లయ్య కూలి పనిచేస్తూ జీవనం సాగిస్తుండేవాడు. కర్ణాటకలోని చిన్నకురుగోడు గ్రామానికి చెందిన లలితమ్మతో మూడేళ్ల క్రితం వివాహమైంది. ఇటీవల గ్రామంలో చీటీలు వేశాడు. వాటికి నెలనెలా డబ్బు కట్టలేని పరిస్థితుల్లో ఉన్నాడు. దీనికి తోడు కుటుంబపోషణ కూడా భారం కావడంతో మనస్తాపం చెందాడు. ఈ నేపథ్యంలో గ్రామ సమీపంలోని చింతచెట్టుకు ఉరివేసుకున్నట్లు భార్య లలితమ్మ పోలీసుల ఫిర్యాదులో పేర్కొంది. వీరికి కుమారుడు ఉన్నాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శరత్‌చంద్ర తెలిపారు.

బతుకుపై విరక్తితో వివాహిత...

గోరంట్ల రూరల్ : మండలంలోని వానవోలు గ్రామానికి చెందిన వివాహిత దుమ్మర జయమ్మ (53) బతుకుపై విరక్తితో శనివారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడినట్లు హెడ్ కానిస్టేబుల్ బాబు తెలిపారు. రామప్ప భార్య జయమ్మ గత ఎనిమిదేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతోంది. పలు ఆస్పత్రుల్లో వైద్య చికిత్సలు చేయించినా ప్రయోజనం లేకపోయింది. ఈ నేపథ్యంలో బతుకుపై విరక్తితో ఇటీవల ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. శనివారం సాయంత్రం భర్త కూలీ పనికి వెళ్లగా... జయమ్మ విషద్రావకం తాగింది. అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను గోరంట్ల ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హిందూపురం తరలించగా చికిత్సపొందుతూ రాత్రి మృతి చెందింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అనారోగ్యం.. భర్త లేని జీవితంతో మనస్తాపం చెంది...

చెన్నేకొత్తపల్లి: మండలంలోని చిన్నమొగలాయపల్లికి చెందిన వివాహిత లక్ష్మీదేవి (48) ఆదివారం తెల్లవారుజామున ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడింది. బంధువులు తెలిపిన వివరాలివి. గ్రామానికి చెందిన శ్రీనవాసరెడ్డికి లక్ష్మీదేవితో 30 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారు. భర్త శ్రీనివాసరెడ్డి ఐదేళ్ల క్రితం గుండెపోటుతో మృతి చెందాడు. మృతిని జీర్ణించుకోలేక అప్పటి నుంచి మానసికంగా బాధపడేది. ఈ నేపథ్యంలో గత మూడు నెలలుగా అనారోగ్యంతో పలు ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకుంది. జబ్బు నయంకాక పోవడం... మరోవైపు భర్త లేని జీవితంతో మనోవేదనకు గురైంది. తెల్లవారుజామున పొలంలో ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబసభ్యులు వెళ్లి చూసే సరికి ఆమె మృతి చెంది ఉంది. రామగిరి సీఐ యుగంధర్, ఎస్ఐ మహమ్మద్‌రఫీ సంఘటనాస్థలాన్ని పరిశీలించారు. మృతురాలి తల్లి వెంకటలక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైలులో పర్సు చోరీ

- ఆన్‌లైన్ ఫిర్యాదుపై స్పందించిన ఆర్పీఎఫ్

గుంతకల్లు టౌన్: మధురై-ముంబయి ఎక్స్‌ప్రెస్ (నెం. 11044)లో ఆదివారం ప్రయాణికుడి పర్సును దుండగులు తస్కరించారు. ఆర్పీఎఫ్ సిబ్బంది సకాలంలో స్పందించడంపై బాధితుడు హర్షం వ్యక్తం చేశాడు. పర్సు చోరీకి గురైందని అబ్దుల్ నజీర్ అనే ప్రయాణికుడు టోల్ ఫ్రీ నెంబరు 182కు ఫిర్యాదు చేశాడు. మధురైకు చెందిన ఈ ప్రయాణికుడు రైలులో ముంబయికి బయలుదేరాడు. గుత్తి వద్ద అతని పర్సు కనబడకపోవడంతో చోరీకి గురైందని గ్రహించి టోల్‌ఫ్రీ నెంబరుకు ఫిర్యాదు చేశాడు. రైలు గుంతకల్లుకు రాగానే ఆర్‌పీఎఫ్ ఎస్ఐ భాస్కర్ రైలుల్లోని ఎస్-5 కోచ్‌లోని బాధితుడుని కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పర్సులో రూ.20 వేల నగదు, ఏటీఎం, ఇతర ఐడీ కార్డులు ఉన్నాయని బాధితుడు పేర్కొన్నాడు. ఆర్‌పీఎఫ్ ఎస్ఐ, సిబ్బంది ఎస్-5 కోచ్‌లో పరిసరాలను వెతికారు. బాధితుడు కూర్చున్న బెర్త్‌నెంబరు 54 కింద పడి ఉన్న పర్సు గుర్తించి అందజేశారు. దీనిపై ఆనందాన్ని వ్యక్తంచేసిన ప్రయాణికుడు ఆర్పీఎఫ్ పనితీరు భేషుగ్గా ఉందంటూ ఆర్పీఎఫ్ సెక్యూరిటీ కమాండెంటుకు లేఖ రాశారు.

రైలు చైన్ లాగిన ప్రయాణికులకు జరిమానా

తిరుపతి ప్యాసింజర్ రైలు చైన్ లాగిన ప్రయాణికులకు ఆదివారం ఆర్‌పీఎఫ్ పోలీసులు జరిమానా విధించారు. తిరుపతి ప్యాసింజర్ రైలుకు ఆదివారం ఉదయం పట్టణంలోని ధర్మవరం గేటు వద్ద కొందరు చైన్ లాగి నిలిపారు. రైలు దిగి వెళుతున్న ఏడుగురు ప్రయాణికులను ఆర్‌పీఎఫ్ ఎస్ఐ భాస్కర్ సిబ్బందితో వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. స్టేషన్‌కు తరలించి ప్రయాణికులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం జరిమానా వేసి వదలిపెట్టారు. ఒక్క వ్యక్తే చైనును లాగినా, రైలు స్టాపింగ్ లేని చోట దిగే ప్రయాణికులను చైను లాగినవారితో సమానంగానే వ్యవహరిస్తామని వారికి తెలిపి, ఇకపై ఒక్కడబడితే అక్కడ రైలును ఆపరాదని, ఇతరులు చైనును లాగినా దిగరాదని, రైల్వే స్టేషన్లలో మాత్రమే దిగాలని తెలియజేశారు.

వైద్యుల నిర్లక్ష్యమే ప్రాణాలు తీసింది...

పెద్దాసుపత్రిలో ఇద్దరి మృతిపై బంధువుల ఆరోపణ

అనంతపురం వైద్యం : వైద్యం కోసం ఆసుపత్రికి వస్తే డాక్టర్ల నిర్లక్ష్యంతోనే ఇద్దరు మృతి చెందారని బాధితుల బంధువులు ఆరోపించారు. ఆదివారం స్థానిక పెద్దాసుపత్రిలో చికిత్స కోసం వచ్చిన కర్నూలు జిల్లా తుగ్గలి మండలం బల్లవానిపల్లికి చెందిన గర్భిణి జయలక్ష్మి ప్రసవంలో శిశువును కోల్పోయింది.అలాగే కుందుర్పి మండలం క్రిష్ణాపురానికి చెందిన రామాంజినేయులు (60) చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ రెండు ఘటనల్లోనూ ఆసుపత్రి వైద్యులు బాధితులకు సరైన సమయంలో వైద్యం అందించకపోవడంతోనే మృతి చెందినట్లు బంధువులు ఆరోపించారు.

బల్లవానిపల్లికి చెందిన నాగరాజు భార్య జయలక్ష్మి ప్రసవం కోసం ఈనెల 18వ తేదిన గుత్తి ప్రభుత్వాస్పత్రికి వెళ్లారు. అక్కడి వైద్యులు పరీక్షలు చేసి ఆరోగ్యం విషమంగా ఉందని, 19వ తేది అనంతపురం ప్రభుత్వాస్పత్రికి రెఫర్ చేశారు. దీంతో గర్భిణీ అదే రోజు ఉదయం 11.30 గంటలకు అనంతపురం ప్రభుత్వాస్పత్రిలో చేరింది. అయితే ఆమెకు ఇక్కడి వైద్యులు వచ్చినప్పటి నుంచి ఎలాంటి వైద్య పరీక్షలు చేయలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. కనీసం పడక సదుపాయం కూడా కల్పించలేదన్నారు. దీంతో రాత్రింతా బయటే నిరీక్షించామని వాపోయారు. నొప్పులు వచ్చినా ఏ మాత్రం వైద్యులు పట్టించుకోలేదని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపించారు. అయితే ఆదివారం ఉదయం 7.30 గంటల సమయంలో వైద్యులు సాధారణ ప్రసవం చేసి మగ శిశువు మృతి చెందిందని చెప్తూ మృతదేహాన్ని అప్పగించారన్నారు. సంఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. వైద్యుల నిర్లక్ష్యంతోనే శిశువు మృతి చెందినట్లు ఆరోపించారు. ప్రస్తుతం బాలింత వార్డులో చికిత్స పొందుతోంది. కాగా ఇదే వార్డులో మరో బాలింత శిరీషకు కూడా శిశువు ఉమ్మనీరు తాగిందని, దీంతోనే మృతి చెందినట్లు ఇక్కడి వైద్యులు ప్రసవం చేసి చెప్పారని కన్నీరు పెట్టుకుంది. ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నా వైద్యుల్లో మాత్రం మార్పురాకపోవడం శోచనీయం.

కుందుర్పి మండలం క్రిష్ణాపురానికి చెందిన రామాంజినేయులు(60) తీవ్ర అనారోగ్యంతో ఈనెల 17న కళ్యాణదుర్గం ఆర్డీటీ అస్పత్రిలో చేరాడు. మెరుగైన వైద్యం కోసం 19వ తేదీన అనంతపురం ప్రభుత్వాస్పత్రిలో చేరాడు. అయితే ఇక్కడి వైద్యులు వైద్య పరీక్షలు చేసి ఆరోగ్య పరిస్థితి కుదుటుగానే ఉందని చెప్పి ఎంఎం వార్డులో చేర్చారు. అప్పటి నుంచి వైద్యులు, సిబ్బంది రోగి వైపు కన్నెత్తి చూడలేదని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపించారు. రాత్రి సమయంలో నొప్పులతో ఇబ్బంది పడుతున్నాడని సిబ్బంది దగ్గరకు వెళితే.. డాక్టర్ ఉదయం వస్తారని చెప్పారే తప్ప కనీసం మందులు కూడా ఇవ్వలేదని వాపోయారు. సరైన వైద్యం అందక ఆదివారం మృతి చెందాడన్నారు. కాగా ఆర్ఎంం లలిత మాట్లాడుతూ వీరికి అందిన వైద్య చికిత్సలు పరిశీలించి, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

డబ్బు అడిగినందుకు తల్లిపై దాడి



గాయపడిన వెంకట నారాయణమ్మ

ధర్మవరం అర్బన్ : పట్టణంలోని దుర్గా నగర్‌కు చెందిన వెంకటనారాయణమ్మపై కుమారుడు నాగభూషణ దాడి చేయడంతో తీవ్రంగా గాయపడింది. బాధితురాలు తెలిపిన వివరాలివి. వెంకటనారాయణమ్మ కుమారుడికి కొన్నాళ్ల క్రితం డబ్బు ఇచ్చింది. అయితే ఆదివారం డబ్బు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఈ విషయంలో కుమారుడు నాగభూషణం, కోడలు లక్ష్మీతో గొడవపడింది. ఈ సందర్భంలో కట్టెతో తల్లిపై దాడిచేసి తీవ్రంగా గాయపరిచాడు. స్థానికులు బాధితురాలిని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

వాసవీ భజన మందిరం కూల్చివేత ఘటన

10 మంది నిందితుల అరెస్ట్

హిందూపురం టౌన్ : పట్టణంలోని బాలాజీ నగర్‌లో వాసవీ భజన మందిరం కూల్చివేత కేసులో 10 మందిని అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ కరీముల్లాషరీఫ్ తెలిపారు. ఆదివారం స్థానిక వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరులకు వివరాలు వెల్లడించారు. శుక్రవారం రాత్రి వాసవీ భజన మందిరాన్ని ఇరువురు స్థానికులతో పాటు తాడిపత్రి, కడప జిల్లా కొండాపురానికి చెందిన వ్యక్తులు ఎక్సాకవేటర్‌తో కూల్చివేశారు. స్థలం వివాదం కోర్టులో నడుస్తోంది. ఈ నేపథ్యంలో తీర్పు రాకనే భజన మందిరాన్ని కూల్చివేశారు. ఈ ఘటనకు పాల్పడిన కడప జిల్లా కొండాపురం మండలం కోడూరుకు చెందిన నారాయణరెడ్డి, రామాంజినేయులు, సుధాకర్‌రెడ్డి, లక్ష్మయ్య, జయరాం రెడ్డి, అదే మండలం బురుజుపల్లికి చెందిన బాబురెడ్డి, తాడిపత్రికి చెందిన మురళీధర్‌రెడ్డి, హిందూపురానికి చెందిన ఫజుల్ రహిమాన్, షేక్‌సాధిక్‌బాషాలను అరెస్టు చేశారు. మందిరాన్ని, అందులోని విగ్రహాన్ని ధ్వంసం చేయడంపై వీరిపై పోలీసులు పలు కేసులు నమోదు చేశారు. ఎక్సాకవేటర్, బొలేరో వాహనాన్ని సీజ్ చేశారు. విలేకరుల సమావేశంలో సీఐలు మధుభూషణ్, ఈదుర్‌బాషా, ఎస్ఐ మహబూబ్‌బాషా, సిబ్బంది, సునీల్, నరేష్, ఆదినారాయణ, కేశవ్ పాల్గొన్నారు.

డెంగీతో మహిళ మృతి

హిందూపురం టౌన్ : స్థానిక నల్లప్ప లేఅవుట్ సమీపంలో నివాసముంటున్న శారదమ్మ(48) ఆదివారం డెంగీ జ్వరంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కొద్దిరోజులుగా ఆమెకు జ్వరం వస్తుండటంతో స్థానిక ఆసుపత్రుల్లో చికిత్స చేయించారు. అయితే జ్వరం తీవ్రం కావడంతో వారం క్రితం బెంగుళూరుకు తరలించారు. చిక్కిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. ఈ సంఘటనతో స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. శారదమ్మకు భర్త, కూమారుడు, కుమార్తై ఉన్నారు.

నూతన టీటీ బోర్డును ప్రారంభించిన ఎస్పీ

అనంతపురం స్పోర్ట్స్ : జిల్లా టేబుల్ టెన్నిస్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టేబుల్ టెన్నిస్ శిక్షణ శిబిరంలో భాగంగా నూతన టీటీ బోర్డును ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ ప్రారంభించారు. ఆదివారం స్థానిక అనంతపురం క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. జిల్లాలో క్రీడాభివృద్ధి జరుగుతోందని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా టేబుల్ టెన్నిస్ సంఘం అధ్యక్షుడు అక్బర్ సాహెబ్, కార్యదర్శి కేశవరెడ్డి పాల్గొన్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాలు - ముగ్గురి మృతి

లారీ ఢీ - డ్రైవర్ మృతి

పెనుకొండ రూరల్ : మండలంలోని అమ్మవారిపల్లి జాతీయ రహదారిపై శనివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో బెంగళూరుకు చెందిన డ్రైవర్ కృష్ణ మృతి చెందాడు. ఎస్ఐ జనార్దన్ తెలిపిన వివరాలివి. హైదరాబాద్ నుంచి చిలమత్తూరుకు పైపుల లోడుతో లారీ వెళ్తోంది. అమ్మవారిపల్లి స్పీడ్‌బ్రేకర్ల వద్ద బ్రేక్ వేయడంతో వెనుక నుంచి దివాకర్ సిమెంట్ లారీ ఢీకొంది. ప్రమాదంలో డ్రైవర్ క్రిష్ణ లారీలో ఇరుక్కు పోయాడు.

ప్రాణాపాయంలో ఉండగా స్థానికులు, హైవే అంబులెన్స్ ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రుడిని బయటకు తీసి అనంతపురం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని...

పరిగి : మండలంలోని కొడిగెనహళ్లి పంచాయతీ కార్యాలయం ఎదుట ప్రధాన రహదారిపై శనివారం రాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొని బోయ రామచంద్ర (50) మృతి చెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలివి. రాత్రి 12 గంటల సమయంలో రామచంద్ర హిందూపురం నుంచి కొడిగెనహళ్లికి నడుచుకుంటూ వస్తున్నాడు. ఈ సందర్భంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. కర్ణాటకలోని కొండాలపల్లికి చెందిన రామచంద్ర గత పదేళ్లుగా హరికథ చెబుతూ జీవనం సాగిస్తుండేవాడు. భార్య ముద్దమ్మతో కొడిగెనహళ్లిలో కాపురం ఉంటున్నాడు. వీరికి కుమారుడు ఉన్నాడు. ఆదివారం ఉదయం డీఎస్పీ కరీముల్లాషరీఫ్, సీఐ రాజగోపాల్‌నాయుడు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదానికి కారణమైన వాహనం కోసం గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చిన్నపల్లోల్లపల్లి సమీపంలో మరో యువకుడు..

నల్లచెరువు : మండలంలోని చిన్నపల్లోల్లపల్లి సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మస్తాన్ (25) మృతి చెందాడు. అల్లాబకాష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలివి. కదిరికి చెందిన మస్తాన్, అల్లాబకాష్‌లు సొంత పనుల నిమిత్తం తనకల్లుకు వెళ్లారు. పనులు ముగించుకుని ద్విచక్ర వాహనంలో కదిరికి వస్తుండగా మార్గ మధ్యంలో చిన్నపల్లోల్లపల్లి వద్ద గుర్తుతెలియని వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీ కొంది. ప్రమాదంలో మస్తాన్ అక్కడికక్కడే మృతి చెందాడు. అల్లాబకాష్‌కు తీవ్ర గాయాలు కాగా, కదిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బంధువుల రోధనలు మిన్నంటాయి. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


నేడు రక్తదాన శిబిరం

రాయదుర్గంరూరల్ : మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకల సందర్భంగా సోమవారం పట్టణంలో ప్రజాసేవాసమితి అభిమాన సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు అధ్యక్షుడు శ్రీహరికృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరాన్ని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సేకరించిన రక్తాన్ని అనంతపురంలోని దీప బ్లడ్ బ్యాంకుకు అందజేస్తామన్నారు. అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై రక్తదానం చేయాలన్నారు. అదేవిధంగా రామకృష్ణ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.

లోకల్ గైడ్

ఎమ్మెల్యే డైరీ

రాయదుర్గం : శాసనసభ్యులు, గ్రామీణ గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు సోమవారం నంద్యాలలో ఉంటారు.



రాయదుర్గం : మధు : జయ జానకి నాయక
కేబీ ప్యాలెస్ : నేనే రాజు నేనే మంత్రి
ఎస్వీ సినిమాక్స్ : లై
కణేకల్లు - శ్రీ చిక్కణ్ణేశ్వర : జయ జానకి నాయక
ఉద్దేహాళ్ : తాజ్ : జయ జానకి నాయక

బీటీపీ ప్రాజెక్టు పనులను వెంటనే ప్రారంభించాలి



పోస్టర్లు విడుదల చేస్తున్న జలసాధన కమిటీ సభ్యులు

రాయదుర్గంటౌన్ : భైరవాన్‌తిప్ప ప్రాజెక్టు పనులను వెంటనే ప్రారంభించాలని జలసాధన కమిటీ జిల్లా కన్వీనర్ గంగాధర్, శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని భంభంస్వామి ఆశ్రమంలో కరపత్రాలను విడుదల చేశారు. వారు మాట్లాడుతూ వర్షాలు సకాలంలో రాకపోవడంతో జిల్లాలో 70 శాతం మంది రైతులు పంటలు వేయలేదన్నారు. అనేక మంది రైతులు కేరళ, ముంబై, బెంగళూరు, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వలసవెళ్లి దుర్భర జీవితం గడుపుతున్నట్లు తెలిపారు. బీటీపీ ప్రాజెక్టు కింద ఉన్న గ్రామాల రైతుల స్థితిగతులను తెలుసుకునేందుకు కమిటీ గ్రామాలను సందర్శించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌సీపీ నాయకులు శ్రీనివాసులు, ఆర్ఎస్‌వైఎఫ్ జిల్లా కార్యదర్శి ఇర్ఫాన్ బేగ్ పాల్గొన్నారు.

ఎస్సీల అభివృద్ధికి పటిష్ట చర్యలు చేపట్టండి

రాయదుర్గంటౌన్ : ఎస్సీల అభివృద్ధికి ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొల్లయ్య ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఎస్సీల అభివృద్ధి, అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అనేక విధానాలు అమలు చేసిందన్నారు. ప్రజారక్షణ భద్రత కోసం అంచెలంచెలుగా కృషి చేస్తున్న హోంశాఖ పర్యవేక్షణలో ఎస్సీలకు సంపూర్ణ రక్షణ కల్పించడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు.

రేపు దుగ్గిలమ్మ జాతర

రాయదుర్గంటౌన్ : పట్టణంలోని పుట్టప్ప తోట సమీపంలో ఉన్న దుగ్గిలమ్మ దేవాలయంలో మంగళవారం దుగ్గిలమ్మ దేవి జాతర నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు ఆర్పీ చంద్రమోహన్, ఆర్పీ తిప్పేస్వామి తెలిపారు. ఉదయమే అమ్మవారికి అర్చన, అభిషేకం, కుంకుమార్చనతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకోవడంతో పాటు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

ఎన్ఐఓఎస్ పరీక్ష నిర్వహణ

రాయదుర్గంరూరల్ : మండలంలోని 15 సాక్షరభారత్ కేంద్రాల్లో వయోజనులకు ఆదివారం పరీక్షలు నిర్వహించినట్లు సూపర్‌వైజర్ పరమేశ్వరప్ప తెలిపారు. ఆయా కేంద్రాల్లో 677 మందికి గాను 672 మంది వయోజనులు పరీక్షలు రాసినట్లు కోఆర్డినేటర్ తిమ్మరాజు తెలిపారు.

డీ హీరేహాళ్‌లో : సాక్షరభారత్ ఆధ్వర్యంలో ఆదివారం ఆరు గ్రామ పంచాయతీల్లో ఎన్ఐఓఎస్ పరీక్షలు నిర్వహించినట్లు ఎంసీవో మారుతి చెప్పారు. పరీక్షలకు 615 మందికి గాను 595 మంది వయోజనులు హాజరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ పరమేశ్వరప్ప పాల్గొన్నారు.





ఆలయ రాజగోపురం, అమ్మవారి మూలవిరాట్టు

కోరిన కోర్కెలు తీర్చే గౌరసముద్రం మారెమ్మ

రేపటి నుంచి అమ్మవారి ఉత్సవాలు

గుమ్మఘట్ట : కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారిగా గౌరసముద్రం మారెమ్మ విరాజిల్లుతోంది. మండల కేంద్రానికి సరిహద్దున కూతవేటు దూరంలో కర్ణాటకలో వెలసిన గౌరసముద్రం మారెమ్మ దేవత ఉత్సవాలు మంగళవారం వైభవంగా జరుగనున్నాయి. కొన్ని శతాబ్దాలుగా ఇక్కడి అటవీ ప్రాంతంలో వెలసిన అమ్మవారికి ప్రతి ఏటా శ్రావణ మాసం అనంతరం వచ్చే తొలి మంగళవారం రోజున ఉత్సవాలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల్లోని లక్షలాది మంది ప్రజలు, భక్తులు మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఇక్కడి అమ్మవారికి పూజలు జరుపుకుని తమ మొక్కుబడులు తీర్చుకుంటారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు మాత్రమే ఈ ప్రాంతంలో భక్తజన సందడితో కిటకిటలాడి సాయంత్రం కాగానే అమ్మవారి ఆలయ ప్రాంతం నిర్మానుష్యంగా మారిపోతుంది. వేకువజాము నుంచి మొక్కుబడులున్న భక్తులు వేపచీరలతో అమ్మవారికి పొర్లు దండాలు పెట్టుకుని తమ మొక్కుబడులు తీర్చేందుకు మేకపోతులు, పొట్టేళ్ల బలిస్తారు. ఈ ఉత్సవాల కోసం రాయదుర్గం, కళ్యాణదుర్గం, కర్ణాటకలోని చెళ్లకెర, చిత్రదుర్గం, మొలకాల్మూరు, బళ్లారి తదితర ప్రాంతాల నుంచి భక్తుల కోసం ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు. ఉత్సవాలతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో గ్రామదేవతలకు పూజలు జరిపించి అమ్మవారి పేరిట జంతుబలులివ్వడం ఆనవాయితీగా వస్తోంది.

వినాయక చవితిని శాంతియుతంగా జరుపుకోండి

రాయదుర్గంరూరల్ : ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే వినాయక చవితి పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని సీఐ చలపతిరావు శాంతి కమిటీ సభ్యులకు సూచించారు. ఆదివారం పోలీస్ స్టేషన్‌లో శాంతి కమిటీ సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది జరిగేవిధంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు. పండుగ సమయంలో ఇతరులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఆయా కమిటీ పెద్దలు తీసుకోవాలన్నారు. విగ్రహాలు ఏర్పాటు చేసిన చోట తప్పనిసరిగా ఇసుక, నీరు ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ మహానంది, కమిటీ సభ్యులు డీఈ రామాంజినేయులు, ధనార్జున, నబీష్, తిప్పేస్వామి, సర్పన్, అబ్దుల్ రెహమాన్, బళే శంకర్, తిప్పేస్వామి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ చలపతిరావు

ప్రభుత్వం రైతు సమస్యలను పరిష్కరించాలి

రాయదుర్గంరూరల్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి మూడేళ్లయినప్పటికీ రైతుల సమస్యలు పరిష్కరించడంలో ఘోరంగా విఫలమయ్యాయని సీపీఎం డివిజన్ కార్యదర్శి నాగరాజు ఆరోపించారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతాంగాన్ని ఆదుకోవాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామన్నారు. 30వ తేదీ వరకు రైతు, ఉపాధి హామీ కూలీలు, ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 28, 29, 30వ తేదీల్లో ఐదు మండలాల్లో ప్రజా సమస్యలపై ఆయా తహసీల్దార్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మల్లికార్జున, సీపీఎం నాయకులు కే నాగరాజు, లోకేష్, శంకర్, సర్పన్ పాల్గొన్నారు.

రాయదుర్గంరూరల్‌లో : పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ డివిజన్ కార్యదర్శి నాగార్జున కోరారు. ఆదివారం పట్టణ సమీపంలోని రైతులు పొలాల్లో వేసిన పంటలను ఆయన పరిశీలించారు. నియోజకవర్గ పరిధిలో 73 వేల హెక్టార్లకు 11 వేల హెక్టార్లలో మాత్రమే పంటను సాగు చేసినట్లు తెలిపారు. సకాలంలో వర్షాలు కురవకపోవడంతో రైతులు పంటలు సాగు చేయలేకపోయారన్నారు. రైతు కుటుంబానికి రూ. పది వేలు కరువు పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు దుర్గన్న, గురుస్వామి, నరసింహులు, దుర్గప్ప, దుర్గయ్య పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు, రైతులతో మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

ఉచితంగా ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ

రాయదుర్గంరూరల్ : వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నుంచి ఉచితంగా ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేందుకు విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు ఆదివారం వ్యవసాయాధికారి విజయ్‌జ్యోత్‌కుమార్ తెలిపారు. ఇప్పటివరకు పంట సాగు చేయని రైతులకు 25 కిలోల ఉలవలు, నాలుగు కిలోల పెసలు, రెండు కిలోల కొర్రలు ఉచితంగా ఇస్తున్నామన్నారు. సోమవారం నుంచి మండలంలోని అన్ని గ్రామాల్లో విత్తనాలు అందజేస్తామన్నారు. సోమవారం కొంతానపల్లి గ్రామానికి ఇస్తున్నామని తెలిపారు.

కణేకల్లులో : మండలంలోని రైతాంగానికి ఉచితంగా అందించే ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ షెడ్యూల్ వారిగా వ్యవసాయాధికారి శ్రీనివాసులు వివరించారు. 21న గోపులాపురం, పూలచెర్ల, 22న జక్కలవడికి, గెణిగెర, 23న యర్రగుంట, రచ్చుమర్రి, 24న కణేకల్లు, కోకుర్తి, 26న మాల్యం, తుంబిగనూరు, 28న గరుడచేడు, మీన్లహళ్లి బిదరకుంతం, 29న బ్రహ్మసముద్రం, ఉడేగోళం, బెణకల్లు, 30న సొల్లాపురం, హనుమాపురం, 31న హనకనహాళ్, సెప్టెంబర్ 1న అన్ని గ్రామాల రైతులకు విత్తనాలు అందిస్తామన్నారు.

గుమ్మఘట్టలో : మండలంలోని వివిధ గ్రామాల రైతులకు వంద శాతం సబ్సిడీతో ఉలవలు, పెసలు పంపిణీ చేయనున్నట్టు వ్యవసాయాధికారి కృష్ణ భగవాన్ తెలిపారు. ఇటీవలే పట్టాదారు పాస్ పుస్తకాలకు సబ్సిడీ వేరుశనగ పొందిన రైతులు విత్తనాలు పొందేందుకు అర్హులు కాదన్నారు. తమ పొలాల్లో వేరుశనగ సాగు చేయకుండా ఉన్న రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ పాస్ పుస్తకంతో వస్తే ఉచితంగా విత్తనాలు ఇస్తామన్నారు. సోమవారం 75 వీరాపురం, పూలకుంట గ్రామాల రైతులకు ఇస్తామన్నారు.

సమస్యల పరిష్కారంపై ప్రజల్లో చైతన్యం రావాలి : ఎమ్మెల్సీ



ప్రజలతో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్సీ

గుమ్మఘట్ట : ప్రజాసమస్యల పరిష్కారంపై ప్రజలకు రాజకీయ చైతన్యం ఎంతో అవసరమని ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గుమ్మఘట్ట మండలంలోని మారెంపల్లి, భూపసముద్రం, నేత్రపల్లి, బేలోడు, రంగచేడు, కలుగోడు, తదితర గ్రామాల్లో ఆయన సుడిగాలి పర్యటన చేశారు. ఆయన అనుచరులు, అభిమానులతో కలిసి గ్రామాల్లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గతంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ప్రజలకు దగ్గరగా ఉండి ఇటీవల దూరం కావడం పట్ల పరిచయాలు పెంచుకునేందుకు ఈ పర్యటన చేపట్టినట్లు ఆయన తెలిపారు. గ్రామాల్లో సమస్యలను గుర్తించి వాటన్నింటి పరిష్కారం కోసం అధికారులతో సమీక్షిస్తామన్నారు. రాత పూర్వకంగా సమస్యలపై అధికారులకు నివేదిక అందిస్తూ వాటిని పరిష్కరించేదాకా వెంటపడతామన్నారు. కార్యక్రమంలో రాజయ్యచౌదరి, మండల కోఆప్షన్ మెంబర్ ఉస్మాన్, దేవరెడ్డిపల్లి రాజేష్, ప్రహ్లాదరావు, మున్సిపల్ కౌన్సిలర్ సంపత్‌కుమారి, సర్పంచ్‌లు మోహన్‌రంగా, గంగాధర, హనుమంతప్ప, ఓబానాయక్, రాజన్న పాల్గొన్నారు.

ఉద్యోగ జీవితంలో క్రీడలూ ముఖ్యమే



డ్యాన్స్ చేస్తున్న ప్రజలు

రాయదుర్గంటౌన్ : రోజూ ఉద్యోగం చేస్తూ అలసిపోయిన ప్రతి ఉద్యోగికి మానసికోల్లాసం కోసం క్రీడలు ఆడాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని అభ్యుదయ పాఠశాలలో కమిషనర్ మోతీ కృష్ణ ఆధ్వర్యంలో హ్యాపీ సండే కార్యక్రమాన్ని నిర్వహించారు. కౌన్సిలర్లు, అధికారులు, విద్యార్థులు, ప్రజలు ఉల్లాసంగా కార్యక్రమంలో భాగస్వాములై డ్యాన్స్‌లు, కబడ్డీ ఇతర క్రీడలు ఆడారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పోరాళ్ల పురుషోత్తమ్, లత, హెచ్ఎం దాస్, తిప్పేస్వామి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

అనంతలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై దృష్టి సారించండి

మున్సిపల్ అధికారుల సహకారం తీసుకోండి

సుభాష్‌రోడ్డును పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టండి

ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్

ట్రాఫిక్ పోలీసు అధికారులతో సమీక్ష



మాట్లాడుతున్న ఎస్పీ అశోక్‌కుమార్

ఆంధ్రజ్యోతి, అనంతపురం: జిల్లాకేంద్రంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై దృష్టిసారించాలని జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ ట్రాఫిక్ పోలీసు అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ఈ క్రమంలో మున్సిపల్ అధికారుల సహకారం తీసుకోవాలని సూచించారు. ముందస్తుగా సుభాష్‌రోడ్డును పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ మేరకు స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ట్రాఫిక్ పోలీసు అధికారులతో ఎస్పీ సమీక్షించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం నిర్వర్తించాల్సిన విధులు, తీసుకోవాల్సినచర్యలపై ఆయన పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కేంద్రంలో వాహనాల రద్దీ అధికమవుతోందనే విషయం గుర్తించాలన్నారు. రోజురోజుకూ వాహనాల సంఖ్య పెరుగుతుండడం.. రహదారుల్లో ఎలాంటి మార్పులు లేకపోవడంతో ట్రాఫిక్ సమస్య జటిలమవుతోందన్నారు. తద్వారా వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందన్నారు. దీంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. ఈ క్రమంలో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుబాటులో ఉన్న మార్గాలు, సిబ్బంది ద్వారా రహదారులపై ప్రజలు ఎలాంటి ఇబ్బందులూ పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో దీన్ని ప్రాధాన్యత అంశంగా గుర్తించాలన్నారు. ముం దుగా సుభాష్‌రోడ్డును పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ రహదారిపై వాహనాల రాకపోకలు సులువుగా జరిగేందుకు అనువైన మార్గాలు ఎంపిక చేసుకుని కార్యాచరణకు దిగాలన్నారు. ఆ దిశగా వాహన చోదకులను సమాయత్తం చేయాలన్నారు. సెల్లార్లలోనే వాహనాలు పార్కింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. దుకాణాల ముందు ఎలా పడితే అలా వాహనాలు పార్కింగ్ చేయకుండా పార్కింగ్ ప్రాంతాలను సూచించాలన్నారు. క్లాక్‌టవర్, సద్భావన, సప్తగిరిసర్కిల్, శ్రీకంఠం సర్కిల్, తాడిపత్రి బస్టాండు, పాతూరు, వై జంక్షన్, ఎన్టీఆర్ కూడళ్లలో వాహనాల రాకపోకలు సులువుగా జరిగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలంటూ ఆయన పలు సూచనలు చేశారు. ముఖ్యంగా వినాయక చవితి వేడుకల్లో ప్రజలకు అసౌకర్యంకలగకుండా గణేష్ ప్రతిమలు ఏర్పాటు చేసేలా చర్యలుతీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డీఎస్పీ నర్సింగప్ప, ఆర్ఐ జాన్ జోసెఫ్, ఎస్ఐలు లక్ష్మీనారాయణ, ఆర్ఎస్ఐలు సతీష్, వీరేష్, బాబు, సురేష్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనదారులపై కేసులు

ఆంధ్రజ్యోతి, అనంతపురం: జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలో నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా 3,076 మంది ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనదారులపై కేసులు నమోదు చేశారు. గతవారం చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో జిల్లావ్యాప్తంగా 3,076 మందిపై పోలీసులు కేసులు నమోదు చేసినట్లు ఆదివారం ఎస్పీ కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రత్యేక ప్రకటనలో స్పష్టం చేశారు. 7,151 మంది వాహనదారులను ఆపి హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ ధరించని పక్షంలో కలిగే అనర్థాల గురించి వివరించారు. హెల్మెట్ ప్రాధాన్యం గుర్తెరిగి ప్రతిఒక్కరూ ధరించాలని సూచించారు. జాతీయ, రాష్ట్రీయ రహదారులపై సీట్ బెల్టు ధరించాలని 4,140 మంది వాహనదారులకు సూచించారు. సీటు బెల్టు లేకుండా వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదానికి గురై అర్థంతరంగా తనువు చాలించిన కొన్ని ఘటనల గురించి వివరించారు. అలాగే వాటి పర్యవసానాలపై అవగాహన కల్పించారు. సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడిపే 225 మంది, త్రిబుల్ రైడింగ్ చేస్తున్న 971 మంది, ఎల్ఎల్ఆర్ లేకుండా వాహనాలు నడుపుతున్న 1155 మంది వాహనదారులు, పరిమితికి మించి ప్రయాణికులను తరలించే 624 ఆటోలపై చర్యలు తీసుకున్నారు. కాగా, ఎక్కడైనా రహదారులపై వాహనాలు పార్కింగ్ చేసి ఉన్నా.... రోడ్డు ప్రమాదాలు ఎక్కడైనా జరిగినా.. తక్షణమే డయల్ 100 లేదా 9989819191 వాట్సప్ నెంబర్లకు తెలియజేయాలని ఈ సందర్భంగా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ జిల్లా ప్రజానీకాన్ని కోరారు.

ఇద్దరు వ్యవసాయ శాఖ సీనియర్ అసిస్టెంట్లకు పదోన్నతులు

అనంతపురం కలెక్టరేట్: వ్యవసాయశాఖలో పనిచేస్తున్న ఇద్దరు సీనియర్ అసిస్టెంట్లకు పదోన్నతి లభించింది. జేడీఏ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న బాలాజీనాయక్‌కు సూపరింటెండెంట్‌గా పదోన్నతి కల్పిస్తూ కడప జిల్లా ఎఫ్‌టీసీ కార్యాలయానికి బదిలీ చేశారు. అలాగే హిందూపురం ఏడీఏ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ సీలంను పదోన్నతిపై అనంతపురం భూసార సంరక్షణ విభాగం సూపరింటెండెంట్‌గా నియమించారు. సోమవారం వారు రిలీవ్ అయి కొత్తస్థానాల్లో చేరనున్నట్లు జేడీఏ కార్యాలయ వర్గాలు పేర్కొన్నాయి.

‘ఉమ్మడి’గా అమలుకు ఉద్యమిద్దాం

పదోన్నతులపై కమిటీకి ప్రాతిపాదనలు

సదస్సులో ఉపాధ్యాయ సంఘాల నిర్ణయం

అనంతపురం అర్బన్: యూనియన్లకతీతంగా ఉమ్మడిగా ఉద్యమించి ఉపాధ్యాయుల ఏకీకృత(ఉమ్మడి) సర్వీస్ రూల్స్ అమలును సాధించుకుందామని పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్న త పాఠశాలలో ఆదివారం జూనియర్ లెక్చరర్ల పదోన్నతుల సాధన కమిటీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలుకు భవిష్యత్తులో అనుసరించాల్సిన ప్రణాళికపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సదస్సులో ఏపీటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ప్రభాకర్, ఎస్టీయూ జిల్లాప్రధాన కార్యదర్శి రామన్న, ఏపీటీఎఫ్(హెచ్)జిల్లా అధ్యక్షుడు కులశేఖర్‌రెడ్డి, పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, హెచ్ఎంల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జయరామిరెడ్డి, బీఈడీ టీచర్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు గోవిందరాజులు, ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే అనేకమంది సీనియర్ ఉపాధ్యాయులు సర్వీస్ రూల్స్ అమలు కాక నష్టపోయారన్నారు. ఉమ్మడిసర్వీస్ రూల్స్ కోసం అనేక సంవత్సరాలుగా అన్ని సంఘాలూ పోరాటాలు చేశాయన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రిగా పనిచేసిన (ప్రస్తుత రాష్ట్రపతి) వెంకయ్యనాయుడు కృషి వల్ల ఉమ్మడి సర్వీస్ రూల్స్‌కు రాష్ట్రపతి ఆమోదం లభించిందన్నారు. అయితే వాటి అమలులో ఇంకా కొన్ని సమస్యలు వెంటాడుతున్నాయన్నారు. వాటిని పరిష్కరించుకునేందుకు అందరం కలిసికట్టుగా ముందుకు సాగాల్సిన అవసరముందన్నారు. ఎవరికి వారు పోరాటాలు చేయడం వల్ల ప్రయోజనం ఉండదన్నారు. ఇందుకు ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకుని ఉమ్మడిగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వద్దామన్నారు. డిప్యూటీ డీఈఓలు, ఎంఈఓలు, జూనియర్ లెక్చరర్ల పదోన్నతుల కోసం ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రతిపాదనల ద్వారా తెలియజేద్దామన్నారు. ప్రభుత్వం ఇప్పటికే కమిటీ వేసిందని, జిల్లా తరపున ప్రతిపాదనలు, తయారుచేసి తీర్మానం చేసి అందజేద్దామన్నారు. రాష్ట్రస్థాయిలో ఎమ్మెల్సీలు, రాష్ట్ర నాయకులు ఈ విషయమై ఇప్పటికే ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వస్తు న్నారన్నారు. వారికి చేయూతనిచ్చి మరింత బలం అందజేద్దామని నిర్ణయించారు. అది కూడా జిల్లా నుంచే ప్రారంభిద్దామని అభిప్రాయపడ్డారు. ఈ పోరాటానికి ఉపాధ్యాయులందరూ సమష్టిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జేఎల్ పదోన్నతుల సాధన కమిటీ నాయకులు గురుమునికృష్ణ, గోవిందప్ప, శివ శంకరయ్య, ప్రతాప్‌రెడ్డి, స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గ్రేడ్

అనంతపురం

గంగ	: లై
గౌరి	: ఫిదా
గాయత్రి	: జయదేవ్
గౌతమి	: గౌతమ్‌నంద
త్రివేణి	: ఆనందో బ్రహ్మ
తరంగిణి	: నక్షత్రం
తేజస్వీణి	: ప్రతిక్షణం
శాంతి	: నేనే రాజు నేనే మంత్రి
సుధ	: జయ జానకి నాయక
స్వప్న	: గజ్జెల గుర్రం
శ్రీవెంకటేశ్వర	: జయ జానకి నాయక
నీలిమా	: రారండోయ్.. వేడుకచూద్దాం...

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 3

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యా విషయాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. ప్రేమ బెడిసికొట్టే అవకాశం ఉంది. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. పొదుపు పథకాలు, పెట్టుబడుల విషయంలో ఆచితూచి ముందడుగు వేయండి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. బదిలీ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. కార్యాలయంలో కొంత అసౌకర్యానికి గురవుతారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): విద్యార్థులు లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాల్సి ఉంటుంది. వాహనాల కారణంగా అసౌకర్యానికి గురవుతాయి. రిప్రజెంటేటివ్‌లు, ఏజెంట్లకు శ్రమాధిక్యం. సమావేశాల్లో మాటపడాల్సి వస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులకు అటంకాలు కలిగే అవకాశం ఉంది. డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు. రుణప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఖర్చులు అదుపులో పెట్టుకోవాలి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): మనసును ఏదో వెలితి బాధిస్తుంది. చేపట్టిన పనులకు ఆటంకాలు ఎదురువుతాయి. కొత్తగా చేపట్టే పనుల ప్రారంభాన్ని వాయిదా వేయండి. అన్ని విషయాల్లో శ్రమాధిక్యం తప్పకపోవచ్చు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో అవాంతరాలు ఎదురవుతాయి. దీర్ఘకాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రహస్య సమాచారం అందుకుంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మ్యూచువల్ ఫండ్స్, బ్యాంక్ డిపాజిట్లు, పొదుపు పథకాల వ్యవహారాలకు అనుకూల సమయం కాదు. సన్నిహితుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. స్నేహానుబంధాలు బలపడతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉద్యోగ, వ్యాపారాల్లో అనుకోని చికాకులు ఎదురవుతాయి. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. గౌరవ, ప్రతిష్ఠలకు భంగం కలిగే అవకాశం ఉంది. సంకల్ప సాధనకు పట్టుదలతో కృషి చేస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రణాళిక లోపించడం వల్ల లక్ష్యాలు సాధించలేకపోతారు. న్యాయపరమైన వివాదాలకు ఆస్కారం ఉంది. సమావేశాలు, చర్చలు, వ్యూహరచనలకు అనుకూలం. విద్యార్థులకు శుభప్రదం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆస్పత్రులు, బ్యాంకులు, చిట్‌ఫండ్‌లు, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ఆర్థికంగా నిరుత్సాహకరం. గ్రాట్యుటీ, బీమా, పింఛన్ వ్యవహారాలు కొలిక్కి వస్తాయి. బాధాకరమైన సమాచారం అందుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఆర్థిక విషయాల్లో భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వేడుకల్లో ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నష్టాలు తప్పకపోవచ్చు. సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వ్యవసాయం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. విందుల్లో పరిమితి పాటించాలి. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు. ఆస్పత్రులు సందర్శించాల్సి రావచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

జంబ్లింగ్ వర్డ్స్

1. WLKA ▸ ....
2. NGKI ▸ ....
3. DMBU ▸ ....
4. MEUT ▸ ....

జంతర్‌మంతర్

1. ద్భుఅతం ▸ ....
2. తణంక్ష ▸ ....
3. త్రిడిఒ ▸ ....
4. సంవికా ▸ ....

చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ వేలులో లేను
యతిలో ఉన్నా కానీ గతిలో లేను
సందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

మనం ఉన్నతంగా ఎదగడానికీ, నష్టపోవడానికీ కారణం మన ఆలోచనలే.

చిట్టీల్స్

రోబోల రికార్డ్ బ్రేక్ డ్యాన్స్

రోబో స్టెప్పు వేస్తే.. అదిరి పోతుంది కదూ! మరి ఒకేసారి వెయ్యికి పైగా రోబోలు కదం తొక్కితే.. డ్యాన్సులు చేసి అదరగొడితే అద్భుతం కదా! ఒకే సైజులోని రోబోలన్నీ కాలంలో ఒకే రీతిలో డ్యాన్స్ చేసి 'గిన్నిస్ పుటల్లో' స్థానం పొందాయి.

సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి పరిచిన 1069 రోబోలు విభిన్నంగా డ్యాన్స్ చేసి చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రపంచ రికార్డును సాధించి గిన్నిస్ పుటలకెక్కాయి. డబ్ల్యు.ఎల్ ఇంటిలెజెంట్ టెక్నాలజీ కంపెనీ లిమిటెడ్ వీటిని రూపొందించింది. 'వన్ గ్రూప్ కంట్రోల్ సిస్టమ్' ప్రోగ్రామ్ ఆధారంగా ఇవి ఏకకాలంలో డ్యాన్స్ చేశాయి. చిందులతో కదం తొక్కిన ఆ రోబోల పేరు 'దోబి'. చైనాలో గతంలో జరిగిన బీర్ ఫెస్టివల్ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో 1007 రోబోలు బ్రేక్ డ్యాన్స్ చేసి గిన్నిస్ రికార్డు సృష్టించాయి. ఆ రికార్డును 'దోబి' రోబోలు ప్రస్తుతం బద్దలుకొట్టాయి. ఈ దోబి రోబోల ఎత్తు - 47.3 సెంటిమీటర్లు. ఇవి పాటలు పాడటంతో పాటు, ఫుట్‌బాల్ కూడా ఆడతాయి. కుంగ్‌ఫూ కూడా చేయడం విశేషం. వీటి డ్యాన్సింగ్ వీడియోను యూట్యూబ్‌లో గంట వ్యవధిలోనే లక్షల మంది చూశారు.

మీకు తెలుసా?

షాంగై ఎక్స్‌పో పార్క్‌లో గత సంవత్సరం జరిగిన 'ఫ్రాన్స్ నేషనల్ పెవిలియన్ డే'లో సందర్శకులను అలరించేందుకు నిర్వాహకులు 20 రోబోలతో డ్యాన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేకాదు వాటితో సాకర్ కూడా ఆడించారు.





'రోబో' స్టెప్పుల రికార్డు

ప్రభుదేవా డ్యాన్స్ మెరుపులు, చిరంజీవి స్టెప్పులు అందరికీ తెలుసు. మరి చిందులేసే రోబోలు తెలుసా? చైనా కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా 540 రోబోలు ఒకే వేదికపై డ్యాన్సులు చేసి అలరించాయి. అంతేకాదు ప్రపంచంలోనే అత్యధిక మంది వీక్షించిన టీవీ ప్రోగ్రామ్‌గా అది రికార్డులకెక్కింది. రోబోలు చిందేస్తుంటే 26 డ్రోన్లు ఆ నృత్యాన్ని వీడియో తీశాయి. చైనా సెంట్రల్ టెలివిజన్(సీసీటీవీ) ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేయగా 70 కోట్ల మంది వీక్షించటం విశేషం. ప్రపంచంలోనే అత్యధిక ప్రజలు చూసిన కార్యక్రమంగా రోబో డ్యాన్స్ నిలిచింది. సాహిత్యాన్ని, సంగీతాన్ని అనుసరించి కొరియోగ్రాఫర్లు డ్యాన్స్ కంపోజ్ చేస్తారు. అదే విధంగా రోబోలు సంగీతానికనుగుణంగా నృత్యం చేసేలా వీటిని రూపొందించారు. 'ప్రతి రోబోలో 16 స్టీరింగ్ ఇంజిన్లు ఉన్నాయి. మానవుడి తల, కాళ్ళు, చేతులు ఏ విధంగా అయితే కదుపుతారో అదే విధంగా రోబోలు కదలడానికి వీలుగా ఈ స్టీరింగ్ ఇంజిన్స్ ఉపయోగపడతాయి.

రోబోట్ డ్యాన్స్

రోబోలను ఇమిటేట్ చేస్తూ చేసే డ్యాన్సే 'రోబోట్ డ్యాన్స్'. మైఖేల్ జాక్సన్‌తో ఈ డ్యాన్స్ బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. 'డ్యాన్సింగ్ మెషిన్' పాటలో - మైఖేల్, తన సోదరులతో కలిసి 'రోబోట్ డ్యాన్స్' చేశారు. 'బిల్లి జీన్' అనే పాటలో కూడా 'రోబోట్ డ్యాన్స్' చేసి అలరించాడు.


మెల్‌బోర్న్ యూనివర్సిటీలో 'రోబోగాల్స్' అనే బృందం, 318 మంది 'రోబోట్ డ్యాన్స్' చేసి వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం పొందారు.

ఔనా!



వాసన పసిగట్టే శక్తి శునకాల కన్నా, చీమలకే ఎక్కువ.

బొమ్మ గీయండి



దారి కనుక్కోండి





నవ్వుల్ నవ్వుల్

అప్పారావు : ఏరా! వెళ్లినప్పుడు నాలుగు గంటల్లో విజయవాడ వెళ్లావు కదా! వచ్చేటప్పుడు ఎనిమిది గంటలు పట్టిందేం?

సుబ్బారావు : కారు తయారు చేసిన వెధవ ఎవడో గానీ, ముందుకు వెళ్లడానికి నాలుగు గేర్లు ఇచ్చాడు. వెనక్కి రావడానికి రెండు గేర్లు మాత్రమే ఇచ్చాడు రా!

అప్పారావు : !!!!!!!!!

టంగ్ ట్విస్టర్స్

1. Upper roller lower roller Upper roller lower roller. ..
2. Swan swam over the sea,
   Swim, swan, swim!
   Swan swam back again
   Well swum, swan!
3. I saw a saw that could out saw any other saw I ever saw.

చుక్కలు కలపండి



జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. WALK 2. KING 3. DUMB 4. MUTE
జంతర్‌మంతర్ : 1. అద్భుతం 2. తక్షణం 3. ఒత్తిడి 4. వికాసం
చెప్పగలరా? : పాయసం

మీకు తెలుసా?



ప్రపంచంలో రెండు శాతం మందికి మాత్రమే ఆకుపచ్చ రంగు కళ్లు ఉంటాయి.



పుస్తకాన్ని విడుదల చేస్తున్న ట్రస్టు సభ్యులు

సామాన్యులకు సత్యసాయి సేవలు

విస్తరింపజేస్తాం

సత్యసాయి సేవాసంస్థల జాతీయ అధ్యక్షుడు మినీష్‌పాండే

పుట్టపర్తి: గ్రామీణ ప్రాంతాల్లోని సామాన్యులకు సైతం సత్యసాయి సేవలు విస్తరింపజేయడమే తమ ధ్యేయమని సత్యసాయి సేవాసంస్థల జాతీయ అధ్యక్షుడు మినీష్‌పాండే పేర్కొన్నారు. శ్రీసత్యసాయి జాతీయ వైద్యసమ్మేళనం రెండవ రోజు ఆదివారం ఇక్కడి సాయికుల్వంత్ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా మినీష్ పాండే మాట్లాడుతూ...భగవాన్ సత్యసాయి చూపిన మార్గమే తమకు శిరోధార్యమన్నారు. సత్యసాయి స్థాపించిన సంస్థలు అందరికీ సేవ చేయడమే పరమావధిగా పనిచేస్తున్నాయన్నారు. పుట్టపర్తి, బెంగళూరులోని సూపర్ స్పె షాలిటీ ఆస్పత్రుల ఆధ్వర్యంలో కొన్నిలక్షల మందికి వైద్యసేవలందించామని, అలాగే మొబైల్ ఆస్పత్రి ఆధ్వర్యంలో పలు హెల్త్‌క్యాంప్‌లు నిర్వహించా మన్నా రు. గ్రామీణ ప్రజల ముంగిటకు సత్యసాయి వైద్యసేవలు తీసుకెళ్లాలనే లక్ష్యంతో ముందుకెళుతున్నామన్నారు. భగవాన్ సత్యసాయిబాబా సూచించినట్టు మానవసేవే మాధవసేవ పేరుతో సేవలు అందిస్తున్నామన్నారు.అనంతరం సత్యధన్వంతరి పుస్తకాన్ని ట్రస్టుసభ్యులు ఆర్‌జే రత్నాకర్, ప్రసాదరావుతో కలిసి విడుదల చేశారు. అత్యంత సేవాతత్పరులైన 40 మంది డాక్టర్లను సత్యసాయి ధన్వంతరి సేవా అవార్డుతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంచీపురం డాక్టర్ విజయ్ కుమార్, వేణుగోపాల్, నాలుగు వేల మంది వైద్యనిపుణులు, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు.

అనంతపురం జట్టు ఆధిక్యం

154 పరుగులు చేసిన యోగానంద్

నరసరావుపేట టౌన్: గుంటూరు జిల్లా నరసరావుపేట ఆంధ్రా పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఏసీఏ ఎస్‌కేఆర్‌బీఆర్ క్రికెట్ మైదానంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్- 16 అంతర్ జిల్లాల బాలుర క్రికెట్ పోటీ ఆదివారం రెండో రోజు అనంతపురం, శ్రీకాకుళం జట్ల మధ్య జరిగింది. శ్రీకాకుళం జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 61 పరుగులను ఆలౌట్ అయింది. అనంతపురం జట్టులో వి.గణేష్‌రెడ్డి నాలుగు వికెట్లు, బి. వెంకటరమణ నాలుగు వికెట్లు సాధించారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన అనంతపురం జట్టు 339 పరుగులు చేసి ఆలౌట్ అయింది. శ్రీకాకుళం జట్టు బౌలర్ టి.విజయ్ ఆరు వికెట్లు సాధించాడు. అనంతపురం జట్టులో బి.యోగానందరెడ్డి 154 పరుగులు, దత్తారెడ్డి 66 పరుగులు, హరనాథ్ 56 పరుగులు చేశారు. అనంతరం శ్రీకాకుళం జట్టు రెండో ఇన్నింగ్స్ ప్రారంభించి ఒక వికెట్ నష్టపోయి ఎనిమిది పరుగులు సాధించింది. మూడో రోజు సోమవారం ఆట కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. అండర్ - 16 స్టేట్ సెలెక్టర్ ఎస్.కృష్ణమోహన్, జిల్లా సెలక్టర్ అమరనాథ్, ఏసీఏ కోచ్ వి.కృష్ణ, గ్రౌండ్ కోఆర్డినేటర్ కేవీ పురుషోత్తమరావు పోటీలను పర్యవేక్షించారు.

తుంగభద్ర జలాశయ సమాచారం

20-8-17	ప్రస్తుతం	గత ఏడాది
నీటిమట్టం (అడుగులు)	1618.02	1617.83
సామర్థ్యం (టీఎంసీలు)	53. 03	52.55
ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు)	5, 241	9, 615
ఔట్ ఫ్లో (క్యూసెక్కులు)	700	8, 328

అంగరంగ వైభవంగా ఆంజనేయ స్వామి రథోత్సవం

బొమ్మనహాళ్: మండలంలోని నేమకల్లులో ఆదివారం ఆంజనేయస్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజామున స్వామివారి రథాన్ని జైశ్రీరామ నినాదాలతో గ్రామవీధుల్లో ఊరేగించారు. ముందుగా ఉదయం దేవర బావి నుంచి పవిత్ర గంగాజలాన్ని తెచ్చి స్వామివారికి అభిషేకం చేశారు. తరువాత అందంగా అలంకరించిన రథంలో స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఉంచారు. ప్రధాన అర్చకులు అనిల్‌కుమార్‌స్వామి, సంతోష్ కుమార్ స్వామి ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛారణలు, డప్పువాయిద్యాల మధ్య రథోత్సవాన్ని ప్రారంభించారు. దేవాలయం వద్ద నుంచి ఊరు వాకిలి వరకు రథం లాగారు. ఈ సందర్భంగా కర్ణాటక, ఆంధ్ర ప్రాంతాల నుంచి తరలివచ్చిన వందలాది భక్తులు రథోత్సవానికి నిమ్మకాయలు, అరటిపండ్లు, టెంకాయలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఈవో శ్రీనివాసులు, ధర్మకర్త కాశీనాథ్, ఆలయ నిర్వాహకులు ఓబన్న, ధర్మకర్తల మండలి సభ్యులు భీమప్ప, బసప్ప గ్రామపెద్దలు, హనుమాన్ భజన మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్‌ఐ శ్రీరామ్‌శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు తగిన బందోబస్తు నిర్వహించారు. అనంతరం సాయంత్రం ఆలయ ఆవరణలో లంకాదహనం కార్యక్రమం నిర్వహించారు. రాత్రి ఆలయంలో హనుమాన్ భజనలు నిర్వహించారు.



నేమకల్లు పురవీధుల్లో రథోత్సవ దృశ్యం

'వాహిని'లో రూ.75 జీతానికి పనిచేశా

దర్శకుడు, కళాతపస్వి కే విశ్వనాథ్





ముఖాముఖిలో మాట్లాడుతున్న కే విశ్వనాథ్, ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలుకున్న అర్చకులు

తాడిపత్రి/తాడిపత్రిటౌన్: వాహినీ స్టూడియోలో నెలకు రూ.75ల జీతానికి పనిచేశానని కళాతపస్వి కే విశ్వనాథ్ తెలిపారు. పట్టణంలోని పల్లవి ఫంక్షన్ హా లులో శ్రీ స్నేహభారతి సంగీత శిక్షణాలయం, శ్రీ అన్నమయ్య సంకీర్తనా సేవాసమితి పంచమ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఆదివారం ఆయన తాడిపత్రికి వచ్చారు. ఈ సందర్భంగా నిర్వాహకులతో కలిసి శ్రీవాణి విద్యాసంస్థల ఛైర్మన్ గంగాధర్.. విశ్వనాథ్‌తో ముఖాముఖి చర్చలో పాల్గొన్నారు. వారడిగిన ప్రశ్నలన్నింటికీ ఎంతో సహనంతో ఆయన సమాధానాలిచ్చారు. తాడిపత్రికి చెందిన పారిశ్రామికవేత్త.. ఒకప్పుడు ఆసియాలోనే మొట్టమొదటి సినిమా స్టూడియో వాహినీని చెన్నైలో ఏర్పాటుచేశారని, ఆయన వద్ద తాను నెలకు రూ.75ల జీతానికి పనిచేశానని తెలిపారు. ప్రజల అభిరుచులకు అనుగుణంగా తాను సినిమాలు తీశానన్నారు.

కళాతపస్వికి పూర్ణకుంభంతో స్వాగతం

పట్టణంలోని శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి దేవాలయంలో కళాతపస్వి కే విశ్వనాథ్‌కు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీ స్వామివారు, అమ్మవారికి ఆయన ప్రత్యేకపూజలు జరిపారు. దేవాలయంలోని శిల్పకళను చూసి ఆయన మంత్రముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా కే విశ్వనాథ్‌కు ఆలయ కమిటీ సభ్యులు శాలువాకప్పి జ్ఞాపిక అందచేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీచైర్మన్ అంబటి క్రిష్ణారెడ్డి, సభ్యులు రవిప్రసాద్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అరగంట పాటు రమణమహర్షి ఆశ్రమంలో..

పట్టణంలోని శ్రీ రమణమహర్షి ఆధ్యాత్మిక ఆశ్రమంలో కే విశ్వనాథ్ అరగంట పాటు గడిపారు. ఈ సందర్భంగా ఆశ్రమ వ్యవస్థాపకులు వీవీ బ్రహ్మంతో ప్రత్యేకంగా సమావేశమై ఆధ్యాత్మిక అంశాలపై చర్చించారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

కళాతపస్వి కే విశ్వనాథ్ సమక్షంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. విశ్వనాథ్ సినిమాల్లోని ముఖ్యమైన పాటలకు చిన్నారులు నృత్యప్రదర్శనలు చేశారు. వీరి ప్రదర్శనలు విశ్వనాథ్‌తో పాటు హాజరైన వారిని విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం చిన్నారులకు కే విశ్వనాథ్ చేతుల మీదుగా నిర్వాహకులు జ్ఞాపికలు అందచేశారు.

నూతన రోడ్లపై క్వాలిటీ కంట్రోల్

సీఈ తనిఖీలు

అనంతపురం జిల్లాపరిషత్తు: జిల్లాలో నూతనంగా నిర్మించిన బీటీ(బ్లాక్ టాప్) రోడ్లను రహదారులు, భవనాల శాఖ (ఆర్‌అండ్‌బీ) క్వాలిటీ కంట్రోల్ అధికారులు తనిఖీ చేశారు. దీంతో సంబంధిత కాంట్రాక్టర్ల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ఇతర అధికారులతో కలిసి ఆర్‌అండ్‌బీ క్వాలిటీ కంట్రోల్ చీఫ్ ఇంజనీర్ రామ్మూర్తి ఆదివారం ఈ తనిఖీలు నిర్వహించారు. కళ్యాణదుర్గం నుంచి కుందుర్పి వరకూ నిర్మించిన 47 కిలోమీటర్ల రహదారిని, అలాగే కళ్యాణదుర్గం నుం చి శెట్టూరు వరకూ నిర్మించిన 28 కిమీ రహదారిని, రాయదుర్గంలో నిర్మిస్తున్న మరో నూతన రహదారిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డుకు ఇరువైపులా పొడవు, వెడల్పు కొలతలు తీశారు. తారుశాతం నిర్ధారించడానికి కొంత తారు కూడా బయటికి తీశారు. దాన్ని విజయవాడలోని క్వాలిటీ కంట్రోల్ ల్యాబ్‌కు పంపనున్నారు. పరిశీలనలో తారు కంటెంట్ ఎంత ఉందనేదాన్ని బట్టి రోడ్డు నిర్మాణంలో ఎంతశాతం వినియోగించారో తేలనున్నది. కాగా, నెల రోజుల క్రితం జిల్లాలో క్వాలిటీ కంట్రోల్ సీఈ చేపట్టిన రోడ్ల నిర్మాణాల తనిఖీల్లో మూడు రహదారులకు తారుశాతం తక్కువగా వినియోగించిన విషయం బయటపడింది. తాజాగా ఆదివారం ఆయన తనిఖీకి రావడంతో కాంట్రాక్టర్లలో టెన్షన్ మొదలైనట్లు తెలిసింది. సీఈ రామ్మూర్తి వెంట ఆర్‌అండ్‌బీ కళ్యాణదుర్గం ఈఈ సంజీవ రాయుడు, ఇతర అధికారులు ఉన్నారు. ఆదివారం జిల్లాకు వచ్చిన సీఈ రామ్మూర్తి సోమవారం ఉదయం విజయవాడకు వెళతారు.

సందడిగా హ్యాపీ సండే..!

ఆహ్లాదానికి వేదికైన శారదాస్కూల్

అనంతపురం కార్పొరేషన్: ఆటలు, పాటలతో శారదాస్కూల్‌లో సందడి వాతా వరణం నెలకొంది. పిల్లలు, ప్రజలు, పాలకులు, అధికారులు ఆదివారం హ్యాపీ..హ్యాపీగా గడిపారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని శారదానగరపాలక ఉన్నత పాఠశాల ఆవరణలో, బయట హ్యాపీ సండే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల పిల్లలు, ప్రజలు, అధికారులు సందడి చేశారు. విద్యార్థులు జానపద గేయాలకు, సినిమా పాటలకు నృత్యాలు చేశారు. అలాగే వైకుంఠపాళి, తాడాట, వాలీబాల్ వంటి ఆటలు ఆడారు. పిల్లలతో పాటు అధికారులు కూడా ఆటల్లో పాల్గొని సందడి చేశారు. కమిషనర్ మూర్తి, కార్పొరేటర్ లక్ష్మీరెడ్డి, అడిషనల్‌కమిషనర్ కృష్ణమూర్తి, డిప్యూటీ కమిషనర్ సన్యాసిరావు, కార్యదర్శి జ్యోతిలక్ష్మి ఇతర అధికారులు వాలీ బాల్ ఆడుతూ సరదాగా గడిపారు. మొత్తమ్మీద హ్యాపీ సండే అందరిలో ఆనం దం నింపింది. ఈ కార్యక్రమంలో డీఈలు, ఏఈలు, ట్యాప్ ఇన్‌స్పెక్టర్లు, ఇతర సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.





హ్యాపీ సండేలో భాగంగా ఆటల్లో మునిగితేలిన ప్రజలు, విద్యార్థులు

బ్లూకోట్స్ వాహనాలను ప్రారంభించిన సీఐ

ఎస్కేయూ: బ్లూకోట్స్ వాహనాలను ఇటుకలపల్లి సీఐ రాజేంద్రనాథ్ యాదవ్ ప్రారంభించారు. జిల్లాఎస్పీ ఆదేశాల మేరకు సీఐ ఆదివారం ఇటుకలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో తగిన సూచనలందించి వాహనాలను ప్రారంభించారు. ఇటువంటి వాహనాల వల్ల ప్రమాదాలు జరిగిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకోవడానికి అనుగుణంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ నాగభూషణం, పోలీసులు నాగన్న, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కరువు పరిస్థితులను సీఎంకు తెలిపేందుకు అఖిలపక్ష బృందం

రౌండ్‌టేబుల్ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్

అనంతపురం ప్రెస్‌క్లబ్: జిల్లాలోని కరువు పరిస్థితులను ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలిపేందుకు అఖిలపక్ష బృందం వెళ్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్ తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుడు, రాష్ట్ర కమ్యూనిష్టు పార్టీ అగ్రనేత వీకే ఆదినారాయణ రెడ్డి శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సీపీఐ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా నీటి వనరులు-సాగు, తాగునీరు అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. మానవ హక్కుల వేదిక నాయకులు బాషా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జగదీష్ పలువురు వక్తలు మాట్లాడుతూ.... నిత్యం కరువుతో అల్లాడుతున్న అనంత జిల్లాకు కృష్ణాజలాల నీటి తరలింపునకు నిత్యం కరువుతో అల్లాడుతున్న అనంత జిల్లాకు కృష్ణాజలాల నీటి తరలింపునకు కృషి చేసిన వీకే ఆదినారాయణరెడ్డి సేవలు మరువలేనివన్నారు. అక్టోబర్ 8న రాష్ట్రస్థాయి సభను అనంతపురం జిల్లాలో నిర్వహిస్తున్నామన్నారు. అనంత కరువు పరిస్థితులు తెలిపేందుకు అక్టోబర్ 10వ తేదీ తర్వాత అఖిలపక్ష ప్రతినిధుల బృందం సీఎం చంద్రబాబును కలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రమణ, డీసీసీ అధ్యక్షుడు కోటాసత్యం, సీపీఐఎంఎల్ జిల్లా కార్యదర్శి పెద్దన్న, మానవహక్కుల నా యకులు బాషా, ఎస్కేయూ ప్రొఫెసర్ సదాశివారెడ్డి, ఆర్‌పీఎస్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాసులు, జలసాధన సమితి ప్రతినిధి రామకృష్ణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కాటమయ్య, సీపీఐ నాయకులు జాఫర్, రాయుడు, మహిళా సమాఖ్య కార్యదర్శి పద్మావతి, తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి, నీలం విజయ్‌కుమార్, నారాయణ స్వామి, సీపీఐ కార్యదర్శివర్గసభ్యులు రాజారెడ్డి, మల్లికార్జున, సూర్యనారాయణరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జగదీష్

'హిందీ నేవీ పురస్కార్‌కు దరఖాస్తు చేసుకోండి'

అనంతపురం సప్తగిరిసర్కిల్: శ్రీ మధనురే ప్రభు విశిష్ట హిందీనేవీ పురస్కార్ 2017 దక్షిణ భారతస్థాయి అవార్డుకు దరఖాస్తు చేసుకోవాలని హిందీ సేవా సదన్ వ్యవస్థాపకుడు, ఆంధ్ర ప్రదేశ్ హిందీ ప్రచార సభ కార్యదర్శి గైబువల్లి తెలిపారు. హిందీ భాషా దినోత్సవాన్ని పురష్కరించుకుని హిందీ సేవాసదన్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది దక్షిణభారతదేశంలో హిందీ భాషాభివృద్ధికి కృషి చేసిన వారికి అవార్డును ప్రదానంచేయడం జరుగుతోందన్నారు. సెప్టెంబర్ 2లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులు హిందీ సేవాసదన్, సాయినగర్ మొదటి క్రాస్, అనంతపురం లేదా, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ లేదా ఏలూరు రోడ్డు, విజయవాడలో నేరుగా గానీ పోస్ట్ ద్వారా గానీ ఈ-మెయిల్ hindis-evasahan @gmail.com పంపవచ్చన్నారు.

ఎన్నికలపై ఉన్న శ్రద్ధ ప్రత్యేక హోదాపై పెట్టండి

అనంతపురం ప్రెస్‌క్లబ్: ప్రభుత్వానికి, పాలకులకు నంద్యాల ఎన్నికలపై ఉన్న శ్రద్ధను ప్రజా సంక్షేమం, రాష్ట్ర ప్రత్యేక హోదాపై చూపించాలని ప్రత్యేక హోదా విభజన హామీల సాధన కమితి రాష్ట్ర కార్యదర్శి ప్రొఫెసర్ సదాశివారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సమితి ఆధ్వర్యంలో నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ రాష్ట్రకన్వీనర్ సాకే నరేష్, సమితి నాయకులు బీసీ సురేష్, శ్రీకాంత్, బ్రహ్మ తదితరులు పాల్గొన్నారు.

రేపు జాబ్‌మేళా

అనంతపురం ప్రెస్‌క్లబ్: ప్రముఖ దామార్ట్ కంపెనీలో క్యాషియర్, గోడౌన్ అసిస్టెంట్, జీఆర్ఎన్ అసిస్టెంట్, ఫ్లోర్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలలో పనిచేయుటకు నిరుద్యోగ యువకులకు మంగళవారం జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఏ. కళ్యాణి ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లాస్థాయి ఉద్యోగస్థుల క్రికెట్ టోర్నీలో....
సవేరా హాస్పటల్, ఆరోగ్యశాఖ జట్ల గెలుపు

అనంతపురం స్పోర్ట్స్: నగర క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న జిల్లాస్థాయి ఫాదర్ ఫెర్రర్ స్మారక ఉద్యోగస్థుల క్రికెట్ టోర్నీలో భాగంగా ఆదివారం స్థానిక నీలం సంజీవరెడ్డి స్టేడియంలో జరిగిన పోటీల్లో సవేరా హాస్పటల్, ఆరోగ్యశాఖ జట్లు గెలుపొందాయి.

నగరంలో వాక్‌మెట్ పాదరక్షల ప్రదర్శన

అనంతపురం ప్రెస్‌క్లబ్: ప్రముఖ పాదరక్షల కంపెనీ వాక్‌మెట్ తన ఉత్పత్తుల ప్రదర్శనను ఆదివారం నగరంలోని కృష్ణకళామందరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆ సంస్థ రాష్ట్ర అసిస్టెంట్ సేల్స్ మేనేజర్ ప్రిన్స్ హాజరయ్యా రు. ఈ సందర్భంగా వాక్‌మెట్ ప్రదర్శనకు హా జరైన పాదరక్షల షోరూం యాజమానులద్దేశించి మాట్లాడుతూ.... నాణ్యమైన ఉత్పత్తులతో అనతికాలంలోనే జనాధరణ చూరగొన్న వాక్‌మెట్‌లో అన్ని రకాల మోడల్స్ లభిస్తాయన్నారు. కార్యక్రమంలో జిల్లా డిస్ట్రిబ్యూటర్ పూజా ఎంటర్‌ప్రైజెస్ యజమాని చౌడయ్య, షోరూం యజమానులు పాల్గొన్నారు.



ప్రదర్శనను తిలకిస్తున్న దృశ్యం

'నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం'

అనంతపురం సప్తగిరిసర్కిల్: రాష్ట్రంలోని నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని నిరుద్యోగుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రామన్న విమర్శించారు. ఆదివారం స్థానిక ఆ సంఘం కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, జీవన్, రవీంద్ర, సంతోష్, ప్రవీణ్,నితిన్, భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఆనందోత్సవ్ తరగతులు

అనంతపురం టౌన్: ఆర్ట్‌ఆఫ్ లివింగ్ ధ్యాన యోగ శిక్షణాకేంద్రం ఆధ్వర్యంలో గత మూడురోజులుగా గుల్జార్‌పేటలోని వాసవీభవన్‌లో ఆ నందోత్సవ్ పేరిట నిర్వహిస్తున్న శిక్షణాతరగతులు ఆదివారం ముగిసాయి. కార్యక్రమానికి ఆర్ట్ ఆఫ్ లివింగ్ శిక్షకులు లంకానాగరాజు, మమత, గోపాలక్రిష్ణలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా బెంగుళూరునుంచి రవిశంకర్ గురూజీ వెబ్‌క్యాస్టింగ్ ద్వారా లైవ్‌లో ప్రాణాయామాలు, సుదర్శన ప్రక్రియలు వివరిస్తుండగా ఇక్కడ వీక్షకులచే శిక్షకులు ఆచరింపజేశారు. శిక్షణానంతరం తరగతుల ముగింపు సందర్భంగా విందును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ కోఆర్డినేటర్ రమేష్‌బాబు, సుబ్రహ్మణ్యం, ప్రనీత్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.


ప్రాణాయామం చేస్తున్న దృశ్యం

36 మందికి వైద్యపరీక్షలు

అనంతపురం ప్రెస్‌క్లబ్: స్థానిక ఎన్జీఓ హోంలోని పెన్షనర్స్ భవన్‌లో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంలో 36 మంది పెన్షనర్లు చికిత్సలు చేయించుకున్నారు. ప్రముఖ వైద్యనిపుణులు రత్నాకర్, డేనియల్ ప్రభాకర్, కీళ్ల చికిత్సలకు సంబంధించి తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. 18 మంది పెన్షనర్స్‌కు ఆపరేషన్ అవసరముందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పెద్దన్న గౌడ్, కార్యదర్శి బసవరాజు, పెన్షనర్ల సంఘం నాయకులు నందప్ప, ఖలందర్ తదితరులు పాల్గొన్నారు.

హిందీ వ్యాసరచన పోటీలకు 200 మంది హాజరు

అనంతపురం సప్తగిరిసర్కిల్: ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచార సభ ఆధ్వర్యంలో హిందీ వ్యాసరచన పోటీలకు విశేష స్పందన లభించింది. ఆదివారం జిల్లా కేంద్రంలోని హిందీ సేవాసదన్ కార్యాలయంలో వ్యాసరచన పోటీలను నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా 200 మందికిపైగా విద్యార్థులు హాజరైనట్లు హిందీ ప్రచార సభ కార్యదర్శి గైబువల్లి పేర్కొన్నారు. అదే విధంగా రాష్ట్రంలోని కడప, రాజమండ్రి, బెస్తవారపేట, విశాఖపట్నం, పార్వతీపురం ప్రాంతాల్లో పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.

మొత్తం 982 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. ఇందులో ప్రతిభ కనబర్చిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ రూ. 5116, 4116, 2,116 నగదు బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలను కూడా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సత్తా జిల్లా ప్రధాన కార్యదర్శి ఫయాజుద్దీన్, సంయుక్త కార్యదర్శి నా గరాజు, హిందీ ప్రచార సభ రాయలసీమ కన్వీనర్ చక్రపాణి, హాజీకరీం తదితరులు పాల్గొన్నారు.

దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు రాజీవ్‌గాంధీ

జయంతి సభలో డీసీసీ అధ్యక్షుడు కోటా సత్యం

అనంతపురం సెంట్రల్: దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని డీసీసీ అధ్యక్షుడు కోటా సత్యం అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో రాజీవ్‌గాంధీ 73 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ నాయకుల విగ్రహాలకు పూల మాలలు వేసి వారి సేవలను స్మరించుకున్నారు. కాంగ్రెస్ హయాంలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నా యకులు వశికేరి శివ, రమణ, వాసు, కిరణ్, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న కోటా సత్యం, తదితరులు

మూడు విడతల రుణమాఫీని ఒకేసారి అందించాలి: సీసీఎం

అనంతపురం టౌన్: జిల్లాలో నెలకొన్న తీవ్ర కరువు పరిస్థితుల రీత్యా రైతుల రుణమాఫీ మిగిలిన మూడు విడతలను ఒకేసారి చెల్లించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ ఆదివారం ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అందుకు జిల్లా ప్రతినిధులు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. రుణమాఫీ అమలుకోసం ఈనెల 31న జిల్లాలోని తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

రేణుకాయల్లమ్మకు విశేష పూజలు

అనంతపురం టౌన్ : శ్రావణమాసం చివరి ఆదివారాన్ని పురస్కరించుకుని జీసెస్‌నగర్‌లోని రేణుకా యల్లమ్మ దేవాలయంలో విశేష పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సరిపూటి రమణ, నారాయణస్వామి, లక్ష్మిదేవమ్మ, లీలావతి తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్డికి నీటి సదుపాయం కల్పించండి - కమిషనర్ మూర్తి

అనంతపురం కార్పొరేషన్: రాజేంద్ర మున్సిపల్ హైస్కూల్లో మరుగుదొడ్డికి వెంటనే నీటి సదుపాయం కల్పించాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ మూర్తి అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన నగరంలోని పలు ప్రాంతాల్లో శానిటేషన్‌తోపాటు, రాజేంద్ర మున్సిపల్ స్కూల్‌ను పరిశీలించారు. అదేవిధంగా డీసీఎంఎస్ ఆఫీస్ వెనుక వైపు కాలువ స్తంభించిపోవడం చూసి అధికారుల తీరుపై పెదవి విరిచారు. పూడిక తీత పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈ బీఎల్ నరసింహులు, ఏఈ మహదేవప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేంద్రబాబు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీ: ఒకరికి తీవ్రగాయాలు

ఆంధ్రజ్యోతి, అనంతపురం: నగర శివారులోని టీవీ టవర్ సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రామచంద్ర నగర్‌లో నివాసముంటున్న శివ అనే యువకుడు తీవ్ర రక్తగాయాలకు గురయ్యాడు. సదరు యువకుడు జంగాలపల్లి నుంచి ద్విచక్ర వాహనంలో నగరంలోకి వస్తుండగా.... ఇటువైపు నుంచి వెళ్తున్న మరో ద్విచక్ర వాహనం ఢీకొంది. దీంతో శివ బైకు మీద నుంచి కిందపడటంతో తీవ్ర రక్తగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం అతన్ని స్థానికులు అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ట్రాఫిక్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

లయన్స్‌క్లబ్ సేవలు మరువలేనివి

ధర్మవరంఅర్బన్: లయన్స్‌క్లబ్ సేవలు మరువలేనివని బీఎస్ఆర్ బాలుర ఉన్నతపాఠశాల హెచ్ఎం రాంప్రసాద్ అన్నారు. స్థానిక బీఎస్ఆర్ మున్సిపల్ బాలుర ఉన్నతపాఠశాలలో ఆదివారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల హెచ్ఎం రాంప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ 30ఏళ్లుగా పేద ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ శిబిరంలో డాక్టర్ నాగేంద్ర కంటిచూపు మందగించిన 170 మందికి కంటి పరీక్షలు చేయగా, 70 మందిని శస్త్రచికిత్సలకు ఎంపికైనట్టు గౌరవాధ్యక్షుడు వెంకటస్వామి తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, క్యాంప్ చైర్మన్ పల్లెం వేణుగోపాల్, ప్రముఖులు కుళ్లాయప్ప, శాగాసురేశ్, గోసే రాధాక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్ (localguide)

ఎమ్మెల్యే డైరీ

ధర్మవరం: ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ సోమవారం నియోజకవర్గంలో అందుబాటులో ఉండటం లేదు. నంద్యాల ఉప ఎన్నికల్లో జరిగే ప్రచారంలో ఆయన పాల్గొంటారు.

ధర్మవరం మార్కెట్‌లో కూరగాయల ధరలు



పచ్చిమిర్చి 30, వంకాయలు 30, కాకర 50 టమోట 30, క్యారెట్ 60, బీన్స్ 50, ఎర్రగడ్డలు 20, బంగాళాదుంప 20, ముల్లంగి 20, క్యాబేజి 40, చౌడేకాయలు 30, బీరకాయలు 40, బీట్‌రూట్ 30, బెండ 40.

ధర్మవరం సినిమాలు

సిద్ధార్థ: ఫిదా, **లక్ష్మీనారాయణ:** శమంతకమణి, **లక్ష్మీచక్రవర్తి:** రాక్షసి, **వరలక్ష్మి:** లై, **విజయలక్ష్మి:** నిన్నుకోరి, **రంగా సెంట్రల్:** నిన్నుకోరి, గౌతమ్‌నంద, జయజానకీనాయక, నక్షత్రం

ధర్మవరం డిపో నుంచి ఆర్టీసీ బస్ సర్వీస్‌లు

ధర్మవరం-హైదరాబాద్ : ఉదయం 11.30 గంటలకు, మధ్యాహ్నం 1.30, 3.30, రాత్రి 8.30, 9.30, ధర్మవరం-చెన్నై: రాత్రి 8 గంటలకు, ధర్మవరం-విజయవాడ: సాయంత్రం 4.30, 6.30 గంటలకు, ధర్మవరం-నెల్లూరు: సాయంత్రం 6.15కు, ధర్మవరం-ఒంగోలు : మధ్యాహ్నం 3.30గంటలకు, ధర్మవరం-తిరుపతి : సాయంత్రం 4.30గంటలకు

గ్రామదేవత పెద్దమ్మకు ప్రత్యేక పూజలు

ముదిగుబ్బ: మండల కేంద్రంలోని పాతవూరిలో వెలసిన గ్రామదేవత పెద్దమ్మతల్లికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి వెండి కిరీటాలు, గొడుగులు దరింపచేసి వేపమండలు, బంతిపూలు, నిమ్మకాయలతో అలంకరించారు. పూజారి చిన్నకొండన్న భక్తులకు బండారు, ప్రసాదాన్ని అందించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులను చెల్లించుకున్నారు.



అలంకరణలో అమ్మవారు

ఉచిత గుండె వైద్య శిబిరం

ధర్మవరంఅర్బన్: పట్టణంలోని స్పందన ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో గుండెకు సంబంధించిన సమస్యలు బీపీ, షుగర్ ఉన్నవారు, గ్యాస్‌ట్రబుల్ ఉన్న వారు, పొగతాగేవారు తదితర సమస్యలు ఉన్నవారు 60 మంది పాల్గొనగా, వీరికి గుండెవైద్యనిపుణులు మురళీక్రిష్ణ వైద్యపరీక్షలు నిర్వహించి రోగులకుసలహాలు, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో వైద్యులు బషీర్, సోనియా, బాబాఫకృద్దీన్, దిల్‌దార్, రాజేశ్వరి, సునీతలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

ధర్మవరంఅర్బన్: పట్టణంలోని ఫ్లైఓవర్‌బ్రిడ్జిపై ఆదివారం సాయంత్రం బైకు అదుపు తప్పి ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల మేరకు కేశవ, ఎర్రిస్వామిలు ద్విచక్రవాహనంపై ఫ్లైఓవర్ బ్రిడ్జిపై పట్టణంలోకి వేగంగా వస్తూ మలుపు వద్ద బైకు అదుపు తప్పి బ్రిడ్జి గోడను ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో కేశవ, ఎర్రిస్వామిలు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని స్థానికులు వెంటనే ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురానికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.




తీవ్రంగా గాయపడిన కేశవ, ఎర్రిస్వామి

కరువు సహాయక చర్యలు చేపట్టాలి : సీపీఎం

ధర్మవరంఅర్బన్: జిల్లాలో కరువు సహాయక చర్యలు చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్లప్ప, చేనేత కార్మికసంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోలా రామాంజినేయులు డిమాండ్ చేశారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో రైతు, చేనేత సమస్యలపై ఆదివారం సీపీఎం సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఏర్పడి మూడేళ్ల గడిచిన ఇంతవరకు ఇచ్చిన హామీలన్నీ ఏ ఒక్కటి అమలు పరచలేదని విమర్శించారు. నల్లదనాన్ని వెలికి తీసి జన్‌ధన్ ఖాతాలోకి జమచేస్తామని చెప్పి ఇంతవరకు చేపట్టలేదన్నారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ అనుబంధ సంస్థలు మైనార్టీలు, దళితులపై దాడులు చేస్తున్నారన్నారు. ఇక రైతు, చేనేతల గురించి అసలు గాలికివదిలేశారన్నారు. చేనేతను జీఎస్టీ నుంచి మినహాయించాలని, జిల్లాలో కరువు సహాయ కచర్యలు చేపట్టాలని, జిల్లాక రూ. 10వేల కోట్లు ప్యాకేజీ ఇవ్వాలని, రైతులకు కరువు పింఛన్ రూ.5వేలు ఇవ్వాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఇన్సూరెన్స్ చట్టాలు సరిగ్గా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మరిచిపోయారన్నారు. ప్రభుత్వం చేనేతల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. చేనేతల సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్రస్థాయిలో ఆందోళనలు చేస్తామన్నారు. ఈ సదస్సులో సీపీఎం డివిజన్ కార్యదర్శి ఎస్‌హెచ్‌బాషా, పట్టణ కార్యదర్శి పోలా లక్ష్మీనారాయణ, సీఐటీయూ డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్.ఆదినారాయణ, జేవీరమణ, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు హైదర్‌వలీ, చేనేత నాయకులు ఖాదర్‌బాషా, రమణ, తోపుడుబండ్ల సంఘం కార్మికులు ఆయూబ్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఎం కార్యవర్గ సభ్యుడు నల్లప్ప

ఈ పోస్ మిషన్లతోనే ఎరువులు విక్రయించాలి

ధర్మవరంరూరల్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు సెప్టెంబర్ 1 వ తేది నుంచి ఎరువు డీలర్లు ఈ పోస్ మిషన్లతో ఎరువులను రైతుల ఆధార్‌కార్డు, వేలిముద్రల నమోదుతో విక్రయించాలని అనంతపురం జేడీ కార్యాలయ ఏఓ చెన్నవీరస్వామి, స్థానిక ఏఓ శ్రావణ్ కుమార్‌లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారము పట్టణంలోని 16 దుకాణాలకు ఈ పాస్ మిషన్‌తో పాటు వినియోగదర్శిని పుస్తకాలను గతంలోనే పంపిణీ చేశామన్నారు. ఈ పోస్ మిషన్‌లో రిజిస్ట్రేషన్‌ను నమోదు చేయడం జరిగిందన్నారు. ఇకనుంచి ప్రతి డీలర్లు ఈ పాస్‌మిషన్లలో స్టాక్, కొనుగోలు వివరాలను విధివిధిగా నమోదు చేయాలన్నారు. ఎరువులను ఈ పోస్‌మిషన్‌తో కొనుగోలు చేసేటప్పుడు రైతుకు కావాల్సిన ఎరువులు వివరాలు, దీంతో పాటు భూసార ఫలితాల ద్వారా కూడా రైతులు కొనుగోలు చేయాలన్నారు. ఈపాస్ మిషన్ ద్వారా రైతులకు ఎరువులను విక్రయించకపోతే లైసెన్స్‌ను రద్దుచేయడం జరుగుతుందన్నారు.



ఎరువు డీలర్లతో ఈ పోస్ మిషన్లకు రిజిస్ట్రేషన్ చేస్తున్నఏఓలు

ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటాలు : ఏపీటీఎఫ్

ధర్మవరంఅర్బన్: ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందంజలో ఏపీటీఎఫ్ శాఖ అని ఏపీటీఎఫ్ ధర్మవరం జోన్ ఉపాధ్యక్షుడు బీకే ముత్యాలప్ప పేర్కొన్నారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ఆదివారం ధర్మవరం మండల ఏపీటీఎఫ్ ఎన్నికలను బీకేముత్యాలప్ప, రాష్ట్రకౌన్సిలర్ బలరాం అశ్వర్థ నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ సభ్యుల అందరి ఆమోదంతో గౌరవాధ్యక్షుడిగా బాబూరావు, అధ్యక్షుడిగా క్రిష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా రామాంజినేయులు, ఉపాధ్యక్షులుగా హరినాయక్, పోతలయ్య, భువనేశ్వరి, భాస్కర్‌రావు, కార్యదర్శులుగా శీనానాయక్, లక్ష్మీనారాయణ, భవాని,జిల్లా కౌన్సిలర్‌లుగా శ్రీనివాసులు, నారాయణస్వామి, తిప్పన్న, పుష్పరాజ్, ఆడిటర్లుగా రామకిష్ణ, రవీంద్ర, మారుతిలను ఏకగ్రీవంగా ఎంపిక చేశామని వారు పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం అందుబాటులో ఉండి పరిష్కారానికి కృషిచేస్తామని వారు పేర్కొన్నారు.



మాట్లాడుతున్న ఏపీటీఎఫ్ జోన్ ఉపాధ్యక్షుడు బీకే ముత్యాలప్ప

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ధర్మవరం విద్యార్థుల సత్తా

ధర్మవరంఅర్బన్: కర్ణాటకలోని గౌరిబిదనూరులో ఈనెల 19,20తేదీలలో జరిగిన రెండవ జాతీయ స్థాయిలో పోటీల్లో ధర్మవరం మల్టీస్టార్ ఆల్ ఇండియా బూడోఖాన్ కరాటే ఆకాడమీ విద్యార్థులు ప్రతిభ కనబరచినట్టు మాస్టర్ ఇనాయత్‌బాషా తెలిపారు. బ్రాయ్‌హవా చౌదరి, నందసాయిరామ్, హర్షిత, ధనుంజయ, గీతలుగోల్డ్, సిల్వర్ పథకాలు సాదించారన్నారు. మాస్టర్‌తో పాటు పలువురు అభినందించారు.



ప్రతిభకనబరచిన విద్యార్థులతో మాస్టర్లు

నేడు మీకోసం : తహసీల్దార్

బత్తలపల్లి: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం మీకోసం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ సురేశ్‌బాబు తెలిపారు.ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. ప్రజలు పలుసమస్యలపై అర్జీలు ఇచ్చేవారు 10 గంటలకు రావాలన్నారు. సమావేశానికి డుమ్మా కొట్టే అధికారులపై ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు.

కిరోసిన్‌ను సరఫరా చేయాలి

ధర్మవరంఅర్బన్: సబ్సిడీ కిరోసిన్ గతంలో ప్రజలకు చౌకదాన్యపు డిపోలలో ఇచ్చేవారని, అయితే ప్రస్తుతం రద్దుచేశారని, తిరిగి వాటిని సరపరా చేయాలని వినియోగదారులసంఘం పట్టణ అధ్యక్షుడు జీఆర్ రామ్మోహన్ పేర్కొన్నారు. ఆదివారం ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కిరోసిన్ రద్దుచేయడం వల్ల ప్రజలను చిన్న చిన్న వ్యాపారస్థులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. చౌకదాన్యపు డిపోలలో సమయానికి నిత్యావసరసరుకులు అందించాలని, ఆహార సలహాసంఘం కమిటి వారు సమావేశాలు నిర్వహించినప్పుడు వినియోగదారుల సంఘానికి తెలియజేయాలన్నారు. గాందీనగర్ నుండి శ్రీదేవి థియోటర్‌కు వెళ్లేరహదారిలో డ్రైనేజీ మురికినీటితో నిండి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని, కావున మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోఆ సంఘం కోశాధికారి వేమన్న, బండ్లపల్లి రంగనాథం, డాక్టర్ సుబ్బారావు, శివ తదితరులు పాల్గొన్నారు.

నాల్గవ తరగతి ఉద్యోగుల

సంఘం కమిటీ ఏర్పాటు

ధర్మవరంఅర్బన్: ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం తాలూకా నూతన కమిటీని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు తిప్పేస్వామి ఆధ్వర్యంలో ఆదివారం ఎంపిక చేశారు. ఆసంఘం అధ్యక్షుడిగా శ్రీనివాసులు, అసోసియేషన్ అధ్యక్షుడు అంకన్న, ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మీ, కార్యదర్శి నల్లప్ప, సంయుక్త కార్యదర్శి నరసింహులు, కోశాధికారి చెన్నమ్మ, కోఆప్షన్‌సభ్యులు రఘునాథ్‌తో పాటు మరికొంత మందిని సభ్యులుగా ఎంపిక చేశారు.

ఆటో బోల్తా : ఇద్దరికి గాయాలు

ముదిగుబ్బ: మండలపరిధిలోని సంకేపల్లి క్రాస్ వద్ద జాతీయ రహదారిపై ఆదివారం ఆటో బోల్తాపడి ఇరువురికి తీవ్రగాయాలయ్యాయి. కదిరి నుంచి పాలను సేకరించి వెళ్తున్నపాల ఆటో సంకేపల్లి క్రాస్ వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న లారీని తప్పించపోయి పోలీసులు ఏర్పాటు చేసిన ప్రమాద సూచికల డ్రమ్ములను ఢీకొంది. దీంతో అందులో ప్రయాణిస్తున్న డ్రైవర్ రామాంజనేయులు, ప్రభాకర్‌లకు తీవ్రగాయాలయ్యాయి. వీరిని 108బత్తలపల్లి ఆర్డీటీ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఏర్పాటు చేసిన ప్రమాద సూచికలు లేకపోయి ఉంటే లారీ ఢీకొని పెను ప్రమాదమే జరిగేది. ప్రమాద సూచికలే వారిని రక్షించాయి. పోలీసులుకేసు నమోదు చేసుకున్నారు.

చిరంజీవి అభిమాన సంఘం ఆధ్వర్యంలో రక్తదానం

గుత్తి: పట్టణంలోని చిరంజీవి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో చిరంజీవి 63వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతపురం ప్రభుత్వ వైద్య బృందం సమక్షంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా చిరంజీవి అభిమానుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ తమ సంఘం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అందులో భాగంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలోచిరంజీవి అభిమానుల సంఘం యూత్ కార్యదర్శి ఏపీ చలపతి, జిల్లా అధ్యక్షుడు శామ్యూల్, కార్యదర్శి గోపి, స్థానిక నాయకులు బ్రహ్మయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలి

గుంతకల్లుటౌన్: రాష్ట్రంలో 1.3 లక్షల బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎం మహేంద్ర డిమాండ్ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం బీఎస్పీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. అనంతరం బీవీఎఫ్ నూతన కమిటీ అధ్యక్షుడిగా ఎం శివకుమార్, ప్రధాన కార్యదర్శిగా తిరుమలేష్, కోశాధికారిగా మణిని ఎన్నుకున్నామన్నారు. సమావేశంలో బీఎస్పీ పట్టణ అధ్యక్షుడు కోరి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

లైసెన్స్ లేని వాహనాలకు జరిమానా విధిస్తాం

అర్బన్ సీఐ రాజా

గుంతకల్లుటౌన్: స్థానిక బళ్లారి సర్కిల్ వద్ద ఆదివారం అర్బన్ సీఐ రాజా ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. రికార్డులు, లైసెన్స్‌లేని వాహనదారులకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ డ్రైవర్లు తప్పని సరిగా లైసెన్స్ ఉంటేనే వాహనాలు నడపాలన్నారు. లైసెన్స్‌లు లేకుండా వాహనాలు నడుపుతూ పట్టుబడితే కేసులు నమోదు చేస్తామన్నారు. రోడ్డు నియమనిబంధనలు తప్పకుండా పాటించాలని డ్రైవర్లకు సూచించారు.


వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న సీఐ రాజా

ఆర్థిక సాయం అందజేసిన అర్బన్ సీఐ


పట్టణానికి చెందిన నూర్ మహమ్మద్, పర్వీన్ దంపతుల కుమార్తె వివాహానికి సీఐ, సర్కిల్ సిబ్బంది ఆదివారం రూ. 3 వేలను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో టూటౌన్ ఏఎస్ఐ యా శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

లోకల్ గైడ్

ఎమ్మెల్యే డైరీ

గుంతకల్లు: స్థానిక ఎమ్మెల్యే ఆర్ జితేంద్రగౌడ్ ఎన్నికల ప్రచారం కోసం నంద్యాలకు వెళ్లారు. సోమవారం ప్రజలు, కార్యకర్తలకు అందుబాటులో ఉండరు.

కూరగాయల ధరలు



కిలో. టమోట రూ. 40, మిరప రూ. 40, బీరకాయ రూ. 20, ఉర్లగడ్డ రూ. 20, వంకాయ రూ. 30, బెండకాయ రూ. 30, క్యారెట్ రూ. 60, ఉల్లిగడ్డ రూ. 40

సినిమా గైడ్

గుంతకల్లు
వాసవి : జయ జానకి నాయక
చైతన్య : లై
కేపీఎస్ : నేనే రాజు నేనే మంత్రి

గుత్తి
అమృత్ : నేనే రాజు నేనే మంత్రి
కేపీఎస్ : జయజానకి నాయక

పామిడి
మంజు : నేనే రాజు నేనే మంత్రి
హనుమాన్ : జయ జానకి నాయక

జరిగింది కొండంత... చూపింది గోరంత !

- రూ. 27.7 లక్షల అవినీతిని తేల్చిన సామాజిక తనిఖీ బృందం
- కాదు రూ. 40 వేల అన్న అధికారులు

గుంతకల్లురూరల్: మండలంలో జరిగిన ఉపాధి పనులు, పించన్ల పంపిణీలో రూ. 27.7 లక్షల అవినీతి జరిగిందని సామాజిక తనిఖీ బృందం తేల్చగా, కాదు రూ. 40 వేలేనంటూ మండలాధికారులు పేర్కొం టున్నారు. మండలంలో జరిగిన రూ. 5 కోట్ల ఉపాధిహామీ పనులు, పించన్లు, స్కాలర్‌షిప్‌లలో భారీ అవినీతి జరిగిందని ఆరోపణలు వచ్చాయి. అదే విషయాన్ని సామాజిక తనిఖీ సభ్యులు వెల్లడించారు. కానీ అధికారులు కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా రూ. 40వేలను రికవరీ చూపారు. 24 పంచాయతీలలో జరిగిన ఉపాధిహామీ పనులపై ఈనెల 1 నుంచి 15వ తేదీ వరకూ సామాజిక తనిఖీలు జరిగాయి. ఈ పరిశీలనలో రూ. 27.7 లక్షల అవినీతి జరిగినట్లు సామాజిక తనిఖీ బృందం ఆధారాలతో అధికారులకు అందజేసింది. ఈనెల 18వ తేదీన 10వ విడత బహిరంగ సామాజిక తనిఖీ ప్రజావేదికను నిర్వహించారు. మండలంలో అత్యధికంగా నాగసముద్రం గ్రామంలో రూ. 2.03 లక్షల అవినీతి జరిగినట్లు సామాజిక తనిఖీ బృందం నిర్ధారించగా, అధికారులు రూ. 21,114 రికవరీ చేశారు. వైటీ చెరువులో రూ.1.13 లక్షల అవినీతి జరగగా రూ. 6,525లను, ఓబులాపురంలో రూ. 1.65 లక్షల అవినీతి జరగగా రూ. 1,326లను, అయ్యవారిపల్లిలో రూ. 67,075 వేలకు గాను రూ. 141లను రికవరీ చేశారు. దంచర్ల పంచాయతీలో రూ. 52వేలు, దోసలుడికి రూ. 1.34 లక్షలు, వెంకటాంపల్లి రూ. 59,260 తిమ్మాపురం గ్రామంలో రూ. 4,463, గుండాలలో రూ. 45,061ల అవినీతి జరిగినట్లు సామాజిక తనిఖీ బృందం చూపినప్పటికి ఒక్క రూపాయి కూడా రికవరీ చూపించలేదు. మండలానికి కలిపి రూ. 40 వేల రికవరీ చూపించి అధికారులు చేతులు దులుపుకున్నారు.

అధికారులకు తాయిలాలు?

మండలంలో జరిగిన ఉపాధి పనుల్లో అవినీతి నిర్ధారణ కోసం వచ్చిన సామాజిక తనిఖీల అధికారులకు ఫీల్డ్ అసిస్టెంట్లు ఒక్కొక్కరు రూ. 15 వేల నుంచి రూ. 20 వేల వరకూ నజరానాలు అందజేసినట్లు సమాచారం. సామాజిక తనిఖీల బృందం ఆగస్టు 1వ తేదీ నుంచి 15వ తేదీవరకు 24 పంచాయతీల్లో పనులపై సర్వే చేసి ఆధారాలతో అధికారులకు అందజేసినప్పటికి అధికారులు మాత్రం చూసీచూడనట్లుగా వ్యవహరించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కార్మికులూ... సభ్యత్వం పొందండి : ఏఐటీయూసీ


సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణ

పామిడి: ప్రతి కార్మికుడు కార్మికశాఖ కార్యాలయంలో సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. స్థానిక నూతన ఆర్టీసీ బస్టాండ్‌లో ఆదివారం సీపీఐ మండల కార్యదర్శి కే రహీం అధ్యక్షతన కార్మికుల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేసే సంక్షేమ ఫలాలు పొందాలంటే కార్మికులకు సభ్యత్వం ఎంతో అవసరమన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఇమామలు, లోకేష్, నారాయణస్వామి, షేక్షావలి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఓహెచ్‌టీల నిర్మాణం వేగవంతం : ఏఈ

గుంతకల్లురూరల్: మండలంలోని రెండు గ్రామాల్లో నీటి సమస్యను పరిష్కరించడానికి రెండు ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణాన్ని వేగవంతం చేసినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ దత్తు ఆదివారం ఉదయం విలేకరులకు తెలియజేశారు. గుండాలతండా గ్రామంలో రూ. 25లక్షలతో నూ, ములకలపెంట లో రూ. 20 లక్షలతో ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మించడానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గుండాల తండాలోని ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణం వేగవంతంగా జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. 40 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణానికి ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందన్నారు. పనులను ప్రారంభించామని, త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ములకలపెంట గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణానికి రూ. 20 లక్షలు మంజూరు అయ్యాయన్నారు. త్వరలో అక్కడ కూడా ట్యాంకు నిర్మాణం చేపడతామని ఆయన పేర్కొన్నారు.

31న తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా

గుంతకల్లుటౌన్: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 31వ తేదీన తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు సీపీఎం డివిజన్ కార్యదర్శి డీ శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో పట్టణ కార్యదర్శి బీ శ్రీనివాసులు అధ్యక్షతన ఆదివారం ప్రజా సంఘాల అధ్యక్ష, కార్యదర్శుల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ బీజేపీ, టీడీపీ అధికారంలోకి వచ్చి మూడేళ్లవుతున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేస్తామన్నారు. ఈ నెల 27, 28వ తేదీల్లో పట్టణ, మండలంలో జీవుజాతా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో డీవైఎఫ్ నాయకులు మారుతి ప్రసాద్, ఓబులేశు, ఐద్వా పట్టణ కార్యదర్శిరంగమ్మ,నాయకురాలు షబానా, సీఐటీయూ నాయకులు తిమ్మప్ప, పెయింటర్ల సంఘం నాయకులు సుబ్బయ్య, రవి, ఎస్ఎఫ్ఐ నాయకులు రమేష్, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి

గుంతకల్లురూరల్: మండలంలో ఎంపికైన పైలెట్ గ్రామాలలో నిర్మిస్తున్న వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఏఓ ఆర్డీ శ్రీకాంత్ చౌదరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని తొమ్మిది పంచాయతీలకు స్వచ్ఛభారత్ కింద 1,675, ఉపాధిహామీ పథకం కింద 378 వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరయ్యాయని తెలిపారు. వీటిని రెండు రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశాలను జారీ చేశారని తెలిపారు. నాగసముద్రం, నక్కనదొడ్డి, వీకే చెరువు, జీకొట్టాల, దోనిముక్కల, ఎన్ తిమ్మాపురం, గుండాలతండా గ్రామాలలో వ్యక్తి గత మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆయా పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించినట్లు తెలిపారు.

ఘనంగా ఆరాధనోత్సవం

పామిడి : స్థానిక సీఎస్ఐ చర్చిలో ఆదివారం ఆరాధనోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దైవసేవకులు పీసీ రత్నరాజు క్రైస్తవులను ఉద్దేశించి ప్రసంగించారు. పేదలకు దానం చేసే గుణాన్ని ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలన్నారు. క్రీస్తును అనుసరించి నడుచుకున్నప్పుడే జీవితాలు ఫలప్రదమవుతాయన్నారు. సండే స్కూల్ టీచర్ ప్రిస్సిల్లా రత్నరాజు ఆధ్వర్యంలో చిన్నారులు జాతీయ జెండాను ఊపుతూ ఆలపించిన దేశభక్తి గీలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ ఆరాధనోత్సవంలో చర్చి సెక్రెటరీ విజయ శేఖర్‌రాజు, చర్చి సభ్యులు జయరాజు, ఎంసీ పాల్, సామ్యూల్, అబ్రహాం, విజయ్, ప్రసాద్, రజని, కమలమ్మ, మహిమ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

గుంతకల్లుటౌన్: స్థానిక కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో దివంగత నేత, మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 73వ జయంతి వేడుకలను ఆపార్టీ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు పీ లక్ష్మీనారాయణ యాదవ్ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వై హనుమంతరావు, కార్యదర్శులు జీవీ సూర్యనారాయణ, కే శివ, మైనార్టీ పట్టణ అధ్యక్షుడు అలాం నవాజ్, నాయకులు ఈశ్వరయ్య, అశ్వత్థరెడ్డి, ఈశ్వరయ్య, వెంకటేశులు, దేవన్న, గోవిందు, మైనార్టీ నాయకులు షేక్ సుభాన్, యాసిన్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.


రాజీవ్ గాంధీకి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నేడు సత్యసాయి రథం రాక


గుత్తి: పూరి నుంచి సోమవారం సత్యసాయి రథం గుత్తి పట్టణానికి వస్తుందని సత్యసాయిబాబా సేవా సమితి కన్వీనర్ ఎంవీ రమణ ఒక ప్రకటనలో ఆదివారం తెలిపారు. ఈ నెల 14వ తేదీ పూరి నుంచి బయలుదేరి సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు రథం గుత్తికి చేరుతుందన్నారు. సత్యసాయి భక్తుల ఆధ్వర్యంలో స్వాగతం పలుకుతామన్నారు.

కసాపురం అంజన్న సన్నిధిలో వైవీఆర్

గుంతకల్లురూరల్: కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామిని వైసీపీ గుంతకల్లు నియోజకవర్గ సమన్వయకర్త వై వెంకటరామిరెడ్డి, సోదరుడు సీతారామిరెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచు తిక్కస్వామి, శ్రీరాములు, మనోహర్, శంకర్, సోమిరెడ్డి, వినోద్‌కుమార్‌రెడ్డి, రాము పాల్గొన్నారు.

పట్టుగూళ్ల ధరలు

కనిష్ఠం (సీబీ) రూ.286.00, (బైవోల్టిన్) 273.00, గరిష్ఠం (సీబీ)360.00, (బైవోల్టిన్) 451.00, సగటు (సీబీ) 349.00, (బైవోల్టిన్) 378.00.



చింతపండు ధరలు

కర్పూలి 10 కిలోలు రూ.600-1575, ఫ్లవర్ రకం రూ.350-850, బోటురకం రూ.200-250

హిందూపురంలో సినిమాలు

శ్రీనివాస - నక్షత్రం -2, విష్ణు - ఫిదా, గురునాథ్- జయ జానకి నాయక, అమృత్ - దండుపాళ్యం, లక్ష్మి - లై, బాలాజీ - గౌతమ్ నంద

యువత పెడదారి పట్టకుండా 'సేవా - రక్షణ'

సద్వినియోగం చేసుకోండి - ఎంపిక కార్యక్రమంలో డీఎస్పీ





కార్యక్రమంలో హాజరైన యువతీ యువకులు, మాట్లాడుతున్న డీఎస్పీ కరీముల్లా షరీఫ్

హిందూపురం టౌన్: యువత పెడదారి పట్టకుండా 'సేవా - రక్షణ' అనే కార్యక్రమాన్ని జిల్లాలోనే మొదటి సారిగా చేపడుతున్నట్లు పెనుకొండ డీఎస్పీ కరీముల్లా షరీఫ్ పేర్కొన్నారు. డీఎస్పీ ఆధ్వర్యంలో చేపట్టిన 'సేవా - రక్షణ' కింద శిక్షణ ఇచ్చేందుకు ఆదివారం హిందూపురంలోని కంచికామాక్షి కల్యాణ మండపంలో నిరుద్యోగ యువతీ యువకుల ఎంపిక కార్యక్రమం నిర్వహించా రు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఎంపికైన యువత సక్రమ మార్గంలో నడవడంతో పాటు స్వశక్తితో బతికేందుకు పలు చేతి వృత్తులకు సంబంధిం చి శిక్షణ ఇస్తామన్నారు. కంప్యూటర్, టైలరింగ్, జిగ్‌జాగ్, మెకానిక్, సెల్‌ఫోన్ రిపేరీ, డీటీపీ తదితర వాటిపై శిక్షణ ఉంటుందన్నారు. శిక్షణ కాలంలో ఉచిత వసతి సౌకర్యం కల్పిస్తామన్నారు. దీనికోసం డీఆర్‌డీఏ స్కిల్స్ డెవలప్ మెంట్ సంస్థ, రూడ్‌సెట్ సంస్థ ముందుకొచ్చాయని తెలిపారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే మరో 15రోజుల్లో జాబ్‌మేళా నిర్వహిస్తామన్నారు. ఆదివారం నిర్వహించిన ఎంపిక కార్యక్రమానికి 600మంది యువతీ యువకులు హాజరుకాగా 160మంది పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీఐలు మధుభూషణ్, రాజగోపాల్‌నాయుడు, ఈదుర్‌బాషా, డీఆర్‌డీఏ అధికారి అన్నపూర్ణమ్మ, స్కిల్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రతినిధి, రూడ్‌సెట్ ప్రతినిధి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

నేడు తపాలా సేవలు బంద్

హిందూపురం అర్బన్: తపాలా శాఖను డిజిటలైజ్ చేస్తున్నందున సోమవారం హిందూపురం డివిజన్‌లో ఆ శాఖ సేవలు నిలిపివేస్తున్నట్లు సూరింటెండెంట్ సాంబశివరావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 'నేడు నో బిజినెస్' డేటా ప్రకటిస్తూ అన్ని సేవలు బంద్ చేస్తున్నట్లు తెలిపారు. కోర్ సిస్టమ్ ఇంటిగ్రేషన్ పరంగా తపాలా సర్వర్‌ను అప్‌గ్రేడ్ చేస్తున్నందున కర్నూలు రీజియన్‌లోని హిందూపురాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని సేవలు పునరుద్ధరిస్తున్నట్లు తెలిపారు. డివిజన్‌లోని మొత్తం రెండు హెడ్ పోస్టాఫీసులు, 53 సబ్ పోస్టాఫీసులు, 417 బ్రాంచ్ పోస్టాఫీసుల్లో మని ఆర్డర్, సేవింగ్స్ తదితర ఎటువంటి సేవలు జరుగవన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

కరాటేలో పురం విద్యార్థుల ప్రతిభ

హిందూపురం అర్బన్: కర్నాటకలోని గౌరిబిదనూరులో ఆదివారం జరిగిన రెండో జాతీయ కరాటే పోటీల్లో పురానికి చెందిన ఖాన్ అబ్దుల్లా, లోకేష్, గౌతమ్ కృష్ణ మొదటి మూడు స్థానాలు దక్కించుకున్నారని కరాటే మాస్టర్ రఫిక్ అహ్మద్ పేర్కొన్నారు. ఆంధ్రాతో పాటు కర్ణాటక, తెలంగాణకు చెందిన కరాటే విద్యార్థులు పాల్గొన్నారన్నారు.

దుర్గాపాపనాశేశ్వరాయంలో భక్తుల రద్దీ

లేపాక్షి : శ్రావణమాసం చివరి ఆదివారం కావడంతో లేపాక్షి దుర్గాపాపనాశేశ్వరస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం 7గంటలకు అర్చకులు ప్రకాశ్‌శర్మ అమ్మవారిని, వీరభద్రస్వామికి అభిషేకం చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఆంధ్రా, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలకు మార్కింగ్

పరిగి : కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛభారత్ కార్య క్రమంలో భాగంగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మించేందుకు రెవెన్యూ సిబ్బంది ఆదివారం కొడిగెనహళ్లిలో పనులు ప్రారంభించారు. తహసీల్దార్ సుబ్బారెడ్డి, ఆర్‌ఐ హారతి, వీఆర్‌ఓ గురు, టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు. వ్యక్తిగత మరుగు దొడ్లకు ఎంపికైన లబ్ధిదారుల ఇళ్లవద్దకు వెళ్లి మార్కింగ్ ఇవ్వడంతో పాటు పలు సూచనలు చేశారు. తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామంలో 1365మ రుగుదొడ్లు అవసరమున్నట్లు గుర్తించామని అందులో కొంతమంది దరఖాస్తు చేసుకోగా వాటి నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. మిగిలిన వారికి త్వరలో నిర్మాణాలు చేపడతామన్నారు. గ్రామ పరిశుభ్రతే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

హిందూపురం అర్బన్: మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ యువజన పట్టణాధ్యక్షుడు బండ్లపల్లి జబీ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివ న్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆదిమూర్తి శైవలి రాజశేఖర్, రవూఫ్, పీరుసాబ్, మనోజ్, మహబూబ్ బాషా, సైమన్, చిరంజీవి, రాజు ఫయాజ్, రఫిక్, యూసుప్ తదితరులు ఉన్నారు.

ఒత్తిళ్లు లేవు.. పురాన్ని శుభ్రపరుస్తాం : డీఎస్పీ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

హిందూపురం టౌన్ : శాంతి భద్రతల విషయంలోను, అసాంఘిక కార్యకలాపాలు అణిచి వేయడంలోను తమపై ఎవరి ఒత్తిళ్లు లేవని డీఎస్పీ కరీముల్లాషరీఫ్ తెలిపారు. ఆంధ్రజ్యోతి దినపత్రికలో ఆదివారం 'పురంపై కొరవడిన పోలీస్ నిఘా' అనే కథనానికి స్పందించిన డీఎస్పీ మాట్లాడుతూ హిందూపు రం నియోజకవర్గంలో శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తేలేదన్నారు. ఇందుకు సంబంధించి తమపై ఎలాంటి రాజకీయ ఒత్తిళ్ల లేవన్నారు. వినాయక నిమజ్జనం తరువాత పురాన్ని శుభ్రపరుస్తామని, ఎంతటివారైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించే ప్రసక్తేలేదన్నారు. ఇప్పటికే రాత్రి 10దాటితే దుకాణాలు బంద్ చేయడమేకాక రోడ్లపై ఎవరూ తిరగకుండా చేశామన్నారు. దీంతో పాటు పోలీసుల బ్లూకోట్స్ అమలు చేశామన్నారు. అలాగే భూదందాలకు పాల్పడితే సహించేదిలేదన్నారు.

నేటి నుంచి ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ

చిలమత్తూరు : ప్రత్యామ్నాయ విత్తన పంపిణీలో భాగంగా మండలంలోని రైతులకు సోమవారం నుంచి వందశాతం రాయితీతో ఉలవలు పంపిణీ చేయనున్నట్లు ఏఓ శ్రీలత తెలిపారు. రెవెన్యూ గ్రామాల వారీగా పంపిణీ షెడ్యూల్ వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం టేకులోడు, మంగళవారం దేమకేతేపల్లి, యగ్నిశెట్టిపల్లి, 23న చిలమత్తూరు, 24న కోడూరు, సుబ్బరావుపేట, 26న శెట్టిపల్లి, 27న మరుసలపల్లి, 29న సోమఘట్ట, 30గాజేరు, 31న వీరాపురం, హస్సేన్‌పురం 1న కొడికొండ, ఎస్ముద్దిరెడ్డిపల్లి, కానుగమాకులపల్లి రైతులకు పంపిణీ ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఓ కోరారు.

పరిగి : ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ప్రత్యామ్నాయ పంటగా రైతులు సాగుచేసు కునేందుకు 100శాతం సబ్సిడీతో సోమవారం నుంచి ఉలవలు పంపిణీ చేయ నున్నట్లు ఏఓ చైతన్య తెలిపారు. రెండున్నర ఎకరాలకు విత్తుకునేందుకు సోమవారం నుంచి పంపిణీ చేయనున్న ట్లు తెలిపారు. సోమవారం పీ నర్సాపురం, 22 శిరేకోళం, ఎస్ బీరేపల్లి, 23న శాసనకోట, కొడిగెనహళ్లి, 24న పైడేటి, పరిగి, 26న శీగుపల్లి, గణపతిపల్లి, 28న బీచిగానిపల్లి, 29న మోదా, బందార్లపల్లి, 30న ఊటకూరు, సంఘమేశ్వరం పల్లి, 31న ఎర్రగుంట, విట్టాపల్లి రైతులు పొందవచ్చ న్నారు. రైతులు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు తప్పక తీసుకురావాలన్నారు.

సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన

చిలమత్తూరు : సేంద్రియ వ్యవసాయంపై మండలంలోని దేమకేతేపల్లి సమీపంలో ఉన్న మంజునాథ్ ఆర్గనిక్ పిరమిడ్ గోశాలలో ఆదివారం ఉదయం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. బెంగళూరుకు చెందిన స్వామి యోగి ఈ కార్యక్రమంలో పాల్గొని సేంద్రియ వ్యవసాయ పద్ధతి గురించి వివ రించారు. ఈ కార్యక్రమంలో పిరమిడ్ గోశాల నిర్వాహకుడు మంజునాథ్, పరిసర గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జేవీవీ ఆధ్వర్యంలో మూర్ఛ వ్యాధిపై...

హిందూపురం అర్బన్: స్థానిక అల్‌హిలాల్ పాఠశాలలో ఆదివారం జేవీవీ ఆధ్వర్యంలో మూర్ఛవ్యాధి చికిత్స శిబిరం నిర్వహించారు. కొడిగెనహళ్లి పాఠశాల ప్రిన్సిపాల్ వాసుదేవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శిబిరంలో 273 మంది వ్యాధిగ్రస్తులకు చికిత్సలు అందించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈటీ రామ్మూర్తి , రాజశేఖర్, కొండారెడ్డి, అంజనరెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రధానోపాధ్యాయుల సమావేశం

లేపాక్షి : మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సో మవారం వీడియో కాన్ఫరెన్స్ ఉంటుందని ఎంఈఓ నాగరాజు నాయక్ తెలిపారు. రాష్ట్రస్థాయి అధికారులు విద్యార్థులకు నిర్వ హించాల్సిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలపై వీడియో కాన్ఫరెన్స్ ఉంటుందని, ప్రధానోపాధ్యాయులు తప్పక హాజరు కావాలని సూచించారు.

వంట గ్యాస్ తీసుకెళ్లండి

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండటానికి గ్యాస్ సిలెండర్లు విని యోగించాలని ఎంఈఓ నాగరా జు నాయక్ తెలిపారు. భోజన ఏజెన్సీలు స్కూల్ కమిటీలతో మాట్లాడి సోమవారం సిలెండర్లు తీసుకెళ్లి గ్యాస్ ద్వారా వండాలని సూచించారు.

మానవత్వం చాటుకున్న కార్మికులు

హిందూపురం రూరల్ : పరిశ్రమలో గాయపడిన కార్మికుడిని తోటి కార్మికులు ఆర్థిక సాయం అందించారు. తూమకుంట పారిశ్రామిక వాడలోని రోల్‌వెల్ పరిశ్రమలో చౌళూరుకు చెందిన కిష్టప్ప అనే కార్మికుడు గత నెల 25న పనిచేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు ఇనుప దిమ్మె పడి కాలు విరిగింది. అయితే యాజమాన్యం స్పందించలేదని తోటి కార్మికులే చందాలు వేసుకుని రూ.31వేల ను ఆదివారం ఓపీడీ ఆర్ శ్రీనివాసులు చేతులమీదుగా బాధితుడు కిష్టప్పకు అందజేశారు. కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి చౌళూరు రవి, ట్రెజరర్ సత్యనారాయణ, చిన్నప్పయ్య, నాగరాజు, హరినాథ్‌రెడ్డి, మంజునాథ్, సురేష్, రాఘవేంద్ర, మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

లాటరీలో 'రైతు రథం'..?

హిందూపురం టౌన్: మారిన వ్యవసాయ పద్ధతులకు అనుగుణంగా... చిన్నకారు రైతులకు ఉపయోగపడే విధంగా... ఈ యేడాది ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 'రైతు రథం' అనే పథకం తీసుకొచ్చింది. ఈ రైతు రథం పథకం కింద ప్రభుత్వం అందించే ట్రాక్టర్‌ను పొందడానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది. వ్యవసాయాధికారులు దరఖాస్తులను పరిశీలించి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఆదేశాలతో సబ్సిడీ ట్రాక్టర్‌ను సంబంధిత రైతులకు అందజేస్తారు. ఇందుకు సంబంధించి హిందూపురం మండలానికి 13ట్రాక్టర్లు మంజూరయ్యాయి. అయితే సబ్సిడీ వస్తుందని ఆశపడ్డ అధికార పార్టీకి చెందిన నాయకులు పలువురు రైతు రథం కోసం పోటీపడ్డారు. మండలానికి 13ట్రాక్టర్లను వందలమంది ఆశిస్తుండడంతో చేసేదేమీలేక వ్యవసాయాధికారులు చేతులెత్తేశారు. దీంతో శనివారం ఎమ్మెల్యే నివాసంలో హిందూపురం రూరల్ మండలానికి సంబంధించిన ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో లాటరీ పద్ధతి ద్వారా రైతు రథం ట్రాక్టర్లు పొందేందుకు అర్హుల ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించినట్లు విశ్వసనీయ సమాచారం. అయితే కొంతమంది దీనిపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అర్హులైన రైతులమైన ఉండికూడా అడిగితే మాకు ఇవ్వలేదని బహిరంగంగా నాయకులపై పలు వురు విమర్శలు గుప్పిస్తున్నారు. ఏది ఏమైనా నిబంధనల ప్రకారం కాకుండా లాటరీ పద్ధతిపై ఎంపిక చేయడం పలు విమర్శలకు తావిస్తోంది.

దీనిపై హిందూపురం రూరల్‌కు చెందిన ముఖ్యనాయకులను ప్ర శ్నించగా అలాంటిదేమీ జరగలేదని అర్హులైన రైతులనే రైతు రథానికి ఎంపిక చేశామన్నారు.

బదిలీ ఉపాధ్యాయుడికి సన్మానం



బదిలీ ఉపాధ్యాయుడు రవిశంకర్‌ను సన్మానిస్తున్న ఎంఈఓ నాగరాజునాయక్

లేపాక్షి : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయుల బదిలీ ప్రక్రియలో భాగంగా మండల పరిధిలోని పీ కొత్తపల్లి పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న రవిశంకర్ బదిలీ అయ్యారు. ఆయనను ఎంఈఓ నాగరాజు నాయక్ ఆధ్వర్యంలో సర్పంచ్ నాగమ్మ అధ్యక్షతన ఆదివారం కొత్తపల్లి పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఆయన పాఠశాలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, స్కూల్ కమిటీ సభ్యులు, చైర్మన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉద్యోగ మేళా

తలుపుల : అనంతపురంలోని గల టీటీడీసీలో నిరుద్యోగ యువకులకు మంగళవారం ఉదయం 10 గంటలకు ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు మండల జేఆర్‌పీ చంద్రకళ పేర్కొన్నారు. హైదరాబాదుకు చెందిన ప్రముఖ డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీ కంపెనీ వారు ఈ మేళా నిర్వహిస్తున్నారన్నారు. ఇంటర్ ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో 60 శాతం ఉత్తీర్ణత సాధించి, 18 నుంచి 21 సంవత్సరాల వయస్సు ఉన్నవారు అర్హులని తెలిపారు. ఈ ఉద్యోగ మేళాకు అర్హులైన వారు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, విద్యార్హత సర్టిఫికెట్లు, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు తీసుకురావాలన్నారు. మరిన్ని వివరాలకోసం 7702100241 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవచ్చన్నారు.

ఖాతాల్లో ఆపద్బంధు నగదు జమ

కదిరిటౌన్ : గత సంవత్సరం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన కదిరి పట్టణానికి చెందిన ఇర్ఫాన్, నడింపల్లికి చెందిన బాలచంద్ర కుటుం బాల కు వారి ఖాతాల్లో ఆపద్బంధు పథకం కింద నగదు జమైనట్లు కదిరి తహసీల్దార్ పీవీ రమణ తెలిపారు. ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. ఇర్ఫాన్‌కు సంబంధించి తస్మియా ఖాతాలో రూ. 50 వేలు, బాలచంద్రకు సంబంధించి సుధారాణి ఖాతాలో రూ. 50 వేలు జమైనట్లు తెలిపారు. బాధిత కుటుంబాల వారు రెవెన్యూ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

పాయకట్టులో వైద్యశిబిరం

గాండ్లపెంట : మండలంలోని పాయకట్టు, పోతులవాండ్లపల్లిల్లో ఆదివారం మలేరియా సబ్‌యూనిట్ అధికారి రామాంజనేయులు ఆధ్వర్యంలో ఆరో గ్య సిబ్బంది వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మలేరియా, టైఫాయిడ్, విషజ్వరాల బారిన పడిన 20 మంది రోగులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. అనంతరం గ్రామస్థులతో పరిశుభ్రతపై వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ చిట్టిబాబు, ఆరోగ్య కార్యకర్త ఈశ్వర్‌రెడ్డి, ఆశ కార్యకర్త రాజకుమారి పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాలకు అనుమతి పొందండి




సమావేశానికి హాజరైన విగ్రహ ఏర్పాటు నిర్వాహకులు, అనుమతి పొందుతున్న దృశ్యం

కదిరిటౌన్ : కదిరి పట్టణం, మండలాల్లోని గ్రామాల్లో వినాయక విగ్రహాల ఏర్పాటుకు స్థానిక పోలీసుస్టేషన్‌లో అనుమతులు పొందాలని కదిరి ఇన్‌చార్జ్ డీఎస్‌పీ వెంకటరమణ పేర్కొన్నారు. స్థానిక పట్టణ పోలీసుస్టేషన్‌లో ఆదివారం వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. పట్టణంలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే వారు నిబంధనల ప్రకారం పోలీసు స్టేషన్‌లో అనుమతులు పొందాలన్నారు. వినాయక విగ్రహాలకు శాశ్వత మండపాలు ఏర్పాటు చేయకూడదన్నారు. రహదారుల పైన పాదచారులు నడవడానికి ఇబ్బందికరంగా విగ్రహాలు ఏర్పాటు చేయకూడదన్నారు. గాలి, వానకు మంటపాలు పడిపోకుండా భక్తుల రద్దీ దృష్ట్యా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. విగ్రహాల వద్ద

అవగాహన సదస్సులో ఇన్‌చార్జ్ డీఎస్పీ

మైక్‌సెట్‌లో పెద్ద పెద్ద శబ్దాలు చేయకూ డదన్నారు. రాత్రి పది గంటల తర్వాత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించకూడదన్నారు. వినాయక మండపాలలో ఎటువంటి రాజకీయ ప్రసంగాలు, నినాదాలు చేయకూడదన్నారు. వినాయక మండపంలో మద్యం తాగడం, జూదమాడటం నిర్వహించకూడదన్నారు. అక్కడ టపాసులు ఉంచరాదన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే 100కు ఫోన్ చేయాలన్నారు. ఊరేగింపులో పోలీసులు ఇచ్చిన సూచనలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాసులు, ఎస్‌ఐలు మధుసూదన్‌రెడ్డి, గోపాలుడు, సహదేవరెడ్డి, పోలీసు సిబ్బంది, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ

గాండ్లపెంట : మండల రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకునేందుకు చిరుధాన్యాలైన పెసర, అలచందలను సోమవారం నుంచి రైతులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు ఏఓ షాదాబ్ తెలిపారు. మండల వ్యవసాయ కార్యాలయంలో ఆదివారం రైతులకు చిరుదాన్యాల సాగుపై అవగాహన కల్పించారు. సోమవారం కమతంపల్లి, మద్దివారిగొంది, మంగళవారం జీనులకుంట, 23 న సోమయాజులపల్లి, 24న గాండ్లపెంట, 26న తుమ్మలబైలు, 28న గొడ్డువె లగల, 29న వేపరాల, 30న మల్లమీదపల్లి, చామచేనుబైలు, సెప్టెంబర్ 1న కురుమామిడి గ్రామాల రైతులకు పంపిణీ చేస్తున్నట్లు ఏఓ తెలిపారు. రైతులు పట్టాదారు పుసుపుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్స్ ప్రతులు తీసుకువచ్చి చిరుధాన్యాలు పొందవచ్చన్నారు.

నంబులపూలకుంట : మండలంలోని 11 రెవెన్యూ గ్రామాల్లో విడతల వారీగా సోమవారం నుంచి రైతులకు చిరు ధాన్యాలైన సద్దలు, అలచందలు పంపిణీ చేస్తున్నట్లు ఇన్‌చార్జ్ ఏడీఏ రామసురేష్‌బాబు పేర్కొన్నారు. సోమవారం గూటిబైలు, మంగళవారం ముడపలజీవి, 23న వంకమద్ది, 24న పీ కొత్తపల్లి, 25న ఎన్పీకుంట, 26న మేకల చెరువు, 28న గౌకనపల్లి, 29న ఎదురుదొన , 30న పెడబల్లి, 31న మరికొమ్మదిన్నె, సెప్టెంబర్ 1న వెలిచెలమల గ్రామాల రైతులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఆయా తేదీల వారీగా రైతులు కార్యాలయానికి చేరుకుని చిరుధాన్యాలు పొందవచ్చన్నారు.

మతసామరస్యానికి ప్రతీక వినాయక చవితి : కందికుంట

కదిరిఅర్బన్ : మతసామరస్యానికి ప్రతీక వినాయక చవితిపండుగ అని టీడీపీ కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకుని ఆదివారం పట్టణంలోని త్యా గరాజు వీధిలో కందికుంట సొంత నిధులతో వినాయక విగ్రహం ఏర్పాటుకు శాశ్వత మండపం నిర్మాణానికి పూజలు చేసి, పనులు ప్రారంభించారు. కౌన్సిలర్ హనుమంత్‌రావు, టీడీపీ నాయకులు జిలాన్‌బాష, జయచంద్ర, హరి పాల్గొన్నారు.

పేద యువతుల వివాహానికి కందికుంట ఆర్థిక సాయం

నంబులపూలకుంట : మండలంలోని వెలిచెలమల గ్రామానికి చెందిన యువతికి తల్లితండ్రులు లేరు. ఈ విషయం కందికుంట దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి ఆదివారం ఆ యువతి వివాహానికి రూ. 10 వేలు అందజేశారు. అలాగే దాసరవాండ్లపల్లిలో మరో యువతి వివాహానికి రూ. 10 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌నాయుడు, కదిరి మార్కెట్‌యార్డు డైరెక్టర్ పోమేనాయక్ తదితరులు పాల్గొన్నారు.

హైవేలో ప్రమాద స్థలాల పరిశీలన

తనకల్లు : తనకల్లు మండల పరిధిలోని జాతీయ రహదారిలో ప్రమాద స్థలాలను కదిరి ఇన్‌చార్జ్ డీఎస్‌పీ వెంకటరమణ, కదిరి రూరల్ సీఐ శ్రీధర్, అర్బన్ సీఐ శ్రీనివాసులు, తనకల్లు ఎస్‌ఐ శ్రీనివాసులు ఆదివారం పరిశీలించారు. ముఖ్యంగా జాతీయ రహదారిలో ప్రమాదాలు జరుగుతున్న మండ్లిపల్లి క్రాస్, గంధోడివారిపల్లి క్రాస్, చీకటిమానిపల్లి ప్రాంతాల్లో జాతీయరహదారిని పరిశీ లించారు. వెంటనే ఈ ప్రాంతాల్లో ప్రమాద సూచికలు ఏర్పాటు చేయడంతో పాటు పోలీసు స్టాప్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే వాహన చోదకులు ఈ ప్రాంతాల్లో వేగంగా వెళ్లకుండా చైతన్యం తీసుకురావాలని సూచించారు. ఆటోలు, ట్రాక్టర్లు డ్రైవర్లు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించడంతో పాటు వాహనాలకు రెడ్ రేడియం స్టిక్కర్లు అతికించుకునేలా చర్యలు తీసుకోవాలని ఎస్‌ఐకి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు పాల్గొన్నారు.

డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

నల్లచెరువు : వాహనాల డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు నిబంధనలు రోడ్డు భద్రత నిబంధనలు తప్పక పాటించాలని ఇన్‌చార్జ్ డీఎస్‌పీ వెంకటరమణ డ్రైవర్ల చేత ప్రమాణం చేయించారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో ఇన్‌చార్జ్ డీఎస్‌పీ ఆదివారం వాహన డ్రైవర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు వాహనాల డ్రైవర్లు తప్పక నిబంధనలు పాటించాలన్నారు.

ఈ కార్యక్రమంలో సీఐలు శ్రీధర్, శ్రీనివాసులు, ఇన్‌చార్జ్ శ్రీనివాసులు, జమేదార్, ధనుంజయరెడ్డి, మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాక్షర భారత్ కేంద్రాల్లో ఎన్‌ఐఓఎస్ పరీక్షలు




గాండ్లపెంట,పులిగుండ్లపల్లిలో పరీక్షలు రాస్తున్న వయోజనులు

తనకల్లు : మండలంలోని కొక్కంటి, కొర్తికోట, రాచినేపల్లి, బాలసముద్రం గ్రామ పంచాయతీల్లో సాక్షర భారత్ కేంద్రాల్లో ఆదివారం నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ పరీక్షలను నిర్వహించారు. 14 వ రౌండ్‌లో సీ - గ్రేడ్ వచ్చి న 120 మంది వయోజనులకు తిరిగి పరీక్షలు నిర్వహించినట్లు ఎంసీఓ శ్రీని వాసులనాయక్ తెలిపారు. కొర్తికోటలో 30, కొక్కంటిలో 30, రాచినేపల్లిలో 30 , బాలసముద్రంలో 30 మంది ఈ పరీక్షలకు హాజరయ్యారు. చదువు మధ్యలో ఆపేసిన మరో 30 మంది విద్యార్థులు కూడా పాల్గొన్నట్లు తెలిపారు.

గాండ్లపెంట : మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో వయోజనులకు 15వ దశ ఎన్‌ఐఓఎస్ పరీక్షలు ఆదివారం నిర్వహించారు. మండలంలోని చామలగొంది, కురుమామిడి, మల్లమీదపల్లి, సోమయాజులపల్లి, జీనులకుంట, మద్దివారిగొంది, కటారుపల్లిల్లో పరీక్షా కేంద్రాలను ఏరియా సూపర్‌వైజర్ సుధాకర్ పర్యవేక్షించారు.

తలుపుల : సాక్షర భారత్ కేంద్రాల్లో విద్యనభ్యశిస్తున్న వయోజనులకు సంబంధిత గ్రామ కోఆర్డినేటర్లు ఆదివారం 15వ విడత ఎన్‌ఐఓఎస్ పరీక్షలను నిర్వహించారు. మండలంలోని ఏడు గ్రామ పంచాయతీ సచివాలయాల్లో పరీక్షలు నిర్వహించినట్లు మండల కోఆర్డినేటర్ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. 215 మంది అభ్యాసకులకు గాను 207 మంది పరీక్షలు రాసినట్లు తెలిపారు. వీరు ఉత్తీర్ణత సాధిస్తే అక్షరాభ్యాస సర్టిఫికెట్లను పంపిణీ చేస్తామన్నారు.

నంబులపూలకుంట: మండలంలోని 13 సాక్షర భారత్ కేంద్రాల్లో వయోజనులకు ఆదివారం ఎన్‌ఐఓఎస్ పరీక్షలు నిర్వహించారు. గతంలో నిర్వహించిన పరీక్షల్లో ఫెయిల్ అయిన వారికి మళ్లీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మండల కోఆర్డినేటర్ మనోహర్ పేర్కొన్నారు. ఈ పరీక్షలకు 552 మంది హాజరైనట్లు తెలిపారు.

రెండో రోజూ జూనియర్ టెన్నికాయిట్ పోటీలు



టెన్నికాయిట్ ఆడుతున్న క్రీడాకారులు

కదిరిఅర్బన్ : స్థానిక బ్లూమూన్ ఇంటర్నేషనల్ హైస్కూల్ క్రీడా ప్రాంగ ణంలో 32వ రాష్ట్ర స్థాయి జూనియర్ టెన్నికాయిట్ క్రీడా పోటీలు రెండో రోజు కొనసాగాయి. ఈ పోటీల్లో రాష్ట్రంలోని ప్రతి జిల్లా నుంచి పది మంది క్రీడా కారులు పాల్గొన్నారు. రెండోరోజు క్రీడా పోటీలను బ్లూమూన్ విద్యా సంస్థల ఛైర్మన్ శివశంకర్ హాజరై ప్రారంభించారు. బాలికల విభాగంలో సుమతి, శ్వేతాసింగ్, గంగోత్రి, మౌనిక, సునంద, హేమమాదురి, ఝాన్సీ... బాలుర విభాగంలో యశ్వంత్‌కుమార్, అజంతుల్లా, లోకేష్, త్రిమూర్తులు సెమీఫైనల్ కు అర్హత సాధించారు. చివరి రోజు అయిన సోమవారం సెమీఫైనల్స్, ఫైనల్స్ పోటీలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

మారెమ్మగుడి నిర్మాణానికి భూమి పూజ

కదిరిరూరల్ : మండల పరిధిలోని పట్నం గ్రామ పం చాయతీ రాచువారిపల్లితండాలో మారె మ్మ గుడి నిర్మాణా నికి ఆదివారం భూ మిపూజ చేశారు. టీడీపీ కదిరి నియో జక వర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ హాజరై పూజా కార్యక్రమాలు నిర్వ హించి పనులు ప్రారంభించారు. తనవంతు సాయంగా ఆల య నిర్మాణానికి రూ.3లక్షల విరాళం ప్రక టించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రూరల్ మండల కన్వీనర్ చెన్నకేశవులు, మాజీ సర్పంచ్ శీనానాయక్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు చలపతినాయక్, టీడీపీ నాయకులు పురుషోత్తం, నర్సిరెడ్డి, రమణానాయక్‌తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న కందికుంట తదితరులు

కదిరి సినిమాలు

సంగం - లై, **రాధిక** - నేనే రాజు నేనే మంత్రి
,**వేమల** - ఫిదా , **మౌనిక** - జయ జానకి నాయక

ఎమ్మెల్యే డైరీ

కదిరి : ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా సోమవారం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండరు.

హెంజేరు సిద్దేశ్వరాలయంలో ఎడగ జాతర


అలంకరణలో సిద్దేశ్వరస్వామి

అమరాపురం: మండల పరిధిలోని హేమావతి హెం జేరు సిద్దేశ్వరాలయంలో ఆదివారం ఎడగజాతర ఉత్స వాలను ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి ఉదయాన్నే విశేష అలంకరణలు చేసి పూజలు నిర్వహించారు. 8.30 గంటలకు అహోషేకం, పంచామృతాభిషేకం వంటి పూజలు నిర్వహించారు. సోమవారం అమావాస్యను పురస్కరిం చు కుని ఎడగజాతర నిర్వహించనున్నట్లు తెలిపారు.

23న సర్వసభ్య సమావేశం

అమరాపురం: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఈనెల 23న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రామారావు, ఎంపీపీ నాగవేణిరామలింగేశ్వరప్పలు ఆది వారం తెలిపారు. ఉదయం 10.30 గంటలకు స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశపు భవనంలో సమావేశం ఉంటుందన్నారు. ఎంపీటీసీలు, సర్పంచులు, జడ్పీటీసీ, కోఆప్షన్‌సభ్యుడు, మం డల స్థాయి అధికారులు అందరూ తప్పక హాజరుకావాలని కోరారు.

నేడు బసవేశ్వర జయంతి ఉత్సవాలు

రొళ్ల: మండలంలోని కొడగార్లగుట్ట కొండలో వెలసిన బసవేశ్వరస్వామి జయంతి ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రామస్థులు తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో హాజరు కావాలని కోరారు.

వైద్య శిబిరానికి స్పందన

అమరాపురం: అమరాపురం ఆరోగ్యమైత్రి కూటమి ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. ప్రముఖ వైద్యనిపుణులు సాయినేత్రాలయ వైద్యులు డాక్టర్ జింకాకృష్ణమోహన్, బీపీ, షుగ్ వ్యాధి నిపుణులు డాక్టర్ వెంకటరామనాయక్ హాజరయ్యారు. రోగులకు పరీక్షలు నిర్వహించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తెలియజేశారు.

రేపు రైతులతో గ్రామసభలు

మడకశిర అర్బన్: రింగురోడ్డుకు సంబం ధించి భూములుపోయే రైతులతో సోమవారం నుంచి గ్రామసభలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ హరిలాల్‌నాయక్ తెలి పారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారులు నాలుగు బృందాలుగా పర్యటించి భూముల వివరాలను సేకరించనున్నట్లు తెలిపారు. మండలంలోని మడకశిర, హరేసముద్రం, బుళ్లసముద్రం, మల్లినాయకనపల్లి గ్రామాలలో క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటిస్తారన్నారు. రింగురోడ్డుకు భూ ములు కోల్పోయే రైతులు ఆధార్‌కార్డు, పట్టాదారుపాసుపుస్తకం, మూడు పాసుపోర్టు సైజు ఫోటోలు భూముల వివరాలు, అధికారులు అడిగిన వివరాలను అందజేయాలని కోరారు.

ట్రిపుల్ ఐటీకి విద్యార్థుల ఎంపిక


భవిత

అమరాపురం: మండలం నుంచి ట్రిపుల్ ఐటీకి ఇద్దరు విద్యార్థులు ఎంపిక య్యారు. మండల పరిధిలోని చిట్నడుకు గ్రామానికి చెందిన మహేష్, మండల కేంద్రమైన అమరాపురంకు చెందిన సాయి భవితలు ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు తల్లిదండ్రులు తెలిపారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు క్రిష్ణారెడ్డి, తిప్పే స్వామి, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పదిలో ఉత్తమ ఫలి తాలు సాధించడంతో వీరు ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారన్నారు. ఇడుపుల పాయలో 23న కౌన్సిలింగ్‌కు వెళ్తున్నట్లు తెలిపారు.

పరిహారం..పరిహాసం

మంజూరై నెల కావస్తున్నా అధికారుల జాప్యం... కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న రైతులు

మడకశిర: వేరుశనగ పంట దెబ్బతిని నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం మంజూరుచేసి నెలకావస్తున్నా రైతుల ఖాతాల్లోకి జమకావడంలో జాప్యం జరుగుతోంది. దీంతో రైతులు వ్యవసాయ పనులు, కూలీ పనులు వదిలి ఇన్‌పుట్ సబ్సిడీ కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టు నేటికి తిరుగు తున్నారు. నియోజక వర్గంలోని ఐదు మండలాల్లో 52515 మంది రైతులకు రూ.77.03 కోట్ల రూపాయల ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరైంది. మడకశిర మండలానికి 15154 మంది రైతులకు రూ.21.95 కోట్లు, గుడిబండ మండలానికి 11333 మందిరైతులకు రూ.16.11 కోట్లు, రొళ్ల మండలానికి 8722 మంది రైతులకు రూ.11.73 కోట్లు, అమరాపురం మండలానికి 11634 మంది రైతులకు రూ.17.79 కోట్ల రూపాయలు, అగళిమండలానికి 8284 మంది రైతులకు రూ.11.33 కోట్ల ఇన్‌పుట్‌సబ్సిడీ మంజూరైంది. రూ.73 కోట్లతో రూ.50 కోట్ల వరకు రైతుల ఖాతాల్లోకి ఇన్‌పుట్‌సబ్సిడీని జమ చేసేందుకు ట్రెజరీకి బిల్లులు పంపి నట్లు అధికారుల సమాచారం. అయితే ఇందులో రూ.30వేల లోపు ఇన్‌పుట్ సబ్సిడీకి సం బంధించి రూ.20 కోట్ల వరకు ఉన్నాయి. రూ.50 కోట్లలో 3 నుంచి 4వేల వరకు ఖాతాల వర కు మిస్‌మ్యాచింగ్ ఉన్నట్లు తెలిసింది. ఆధార్, అకౌంటు నెంబర్లు, పేర్లు సక్రమంగా నమోదు కాకపోవడం వంటి కారణాలతో మిస్‌మ్యాచింగ్ ఉన్నట్లు సమాచారం. రెండు నెలలుగా తి రుగుతున్నా ఖచ్చితమైన సమాచారం అందించడం లేదని రైతులు వాపోతున్నారు. ప్రారంభంలో మిస్‌మ్యాచింగ్‌కు సంబంధించి హెక్టారుకు రూ.15వేల చొప్పున ఐదెకరాలకు ఇన్‌ఫుట్ సబ్సిడీ మంజూరుచేస్తున్నారు. అయితే మంజూరైన ఇన్‌ఫుట్ సబ్సిడీ జాబితాలో ఆధార్‌నంబర్, బ్యాంక్ అకౌంటు నెంబరు వన్‌బీ నంబర్లు, రైతుల పేర్లు తప్పులు దొర్లడం జరిగింది. జిల్లాలోనే దాదాపు ప్రారంభంలో ఈ జాబితా తయారు చేసినప్పుడు 40వేల మంది రైతులకు సంబంధించి మిస్‌మ్యాచింగ్ ఉన్నట్లు తెలిసింది. 30 సెంట్లు ఉన్న రైతుకు రూ.30వేలు, ఐదెకరాలున్న రైతుకు ఐదారువేలు ఇన్‌ఫుట్ సబ్సిడీ మంజూరైంది. కర్ణాటకలో నివాసముంటూ ఆంధ్రలో భూము లుంటున్న రైతులకు కర్ణాటకలో ఆధార్‌కార్డు ఉం డడంతో అటువంటి రైతులకు కూడా పరిహారం మంజూరు కాలేదని పలువురు రైతులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి త్వరితగతిన ఇన్‌ఫుట్ సబ్సిడీ రైతుల ఖాతాల్లోకి జమచేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఐదెకరాలున్నా రూ.15వేలే : రైతు క్రిష్టప్ప

వేరుశనగ పంట దెబ్బతిని నష్టపోయిన రైతుకు ప్రభుత్వం హెక్టారుకు రూ.15వేలు ఇన్‌పుట్‌సబ్సిడీ ఇస్తోంది. ఆరె కరాల పొలం ఉంది. ఐదెకరాలకు గాను రూ.15వేలు మాత్రమే మంజూరైంది.

నెల రోజులైనా ఖాతాలోకి జమ కాలేదు : రైతు రామచంద్రప్ప, గౌడనకుంట

ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరుచేసి నెలకావస్తున్నా ఖాతాలోకి జమకాలేదు. తమకు మూడెకరాల పైబడి పొలం ఉంది. ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరు కాలేదు.వన్‌బీ, అకౌంటు, ఆధార్ జిరాక్స్ కాపీలు ఇచ్చినా ఇన్‌పుట్ సబ్సిడీ తమ ఖాతాలోకి జమకాలేదు.

రూ.50 కోట్ల దాకా రైతుల ఖాతాల్లోకి : వ్యవసాయశాఖ ఏడీ మల్లికార్జున

వేరుశనగ పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఇన్‌ఫుట్ సబ్సిడీ మంజూరుచేసింది. నియోజకవర్గంలో 52515 మంది రైతులకు రూ.77.03 కోట్ల రూపాయల ఇన్‌ఫుట్ సబ్సిడీ మంజూ రైంది. ఇందులో రూ.50 కోట్ల మేరా రైతుల ఖాతాల్లోకి ఇన్‌ఫుట్ సబ్సిడీ జమచేసేందుకు ట్రెజరీకి బిల్లులుపంపామన్నారు. రెండు మూడు రోజుల్లో రైతుల ఖాతాల్లో ఇన్‌ఫుట్ సబ్సిడీ జమా అవుతుందన్నారు.

వక్కలిగల అభివృద్ధికి కృషి

: మండల అధ్యక్షుడు మహేంద్ర



అగళి: వక్కలిగల అభివృద్ధికి తనవంతు శయాశక్తుల కృషి చేస్తానని వక్కలిగల సంఘం మండలాధ్యక్షుడు మహేంద్ర పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పాత బీసీహాస్టల్‌భవనంలో ఆదివారం వక్కలిగల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మహేంద్ర, ఉపాధ్యక్షుడిగా సతీష్, ప్రధాన కార్యదర్శిగా రిటైర్డ్ బ్యాంక్ మేనేజరు గోవిందప్ప, ట్రెజరర్‌గా శివకుమార్, జాయింట్‌సెక్రటరీగా తిప్పేస్వామి, వన్నేశప్ప, ప్రచార కార్యదర్శిగా శ్రీనివాసులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా 38 మంది డైరెక్టర్లను ఎన్నుకున్నట్లు సంఘం అధ్యక్షుడు మహేంద్ర తెలిపారు. అధ్యక్షుడిగా ఎన్నుకోవడం పట్ల వక్కలిగ కులస్థులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో వక్కలిగలు పాల్గొన్నారు.

అంబేడ్కర్, విష్ణువర్దన్ అభిమానుల మధ్య ఘర్షణ

పావగడ: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, కన్నడ సినీ నటుడు స్వర్గీయ విష్ణువర్దన్ అభిమానుల మధ్య శనివారం అర్ధరాత్రి సమయంలో చోటుచేసుకున్న ఘర్షణలో ఆరు మంది యువకులు తీవ్రంగా గాయపడ్డారు. మంగళవాడ గ్రామంలో విష్ణువర్దన్ విగ్రహం ఉండగా దాని పక్కనే అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుచేయాలని అంబేద్కర్ యువక సంఘం నాయకులు ఇదివరకే పావగడకు పాదయాత్ర చేశారు. దీనికి విరుద్దంగా విష్ణువర్దన్ సంఘం నాయకులు దళిత కాలనీలోకి చొరబడి అంబేద్కర్ సంఘం నాయకులపై దాడిచేసినట్లు వారు పోలీసుల ఫిర్యాదులో పేర్కొన్నారు. పావగడ సీఐ మహేష్ సంఘటన స్థలానికి చేరుకుని ఘర్షణ కారణాలపై ఆరాతీసి 18 మంది విష్ణువర్దన్ అభిమానులపై కేసు నమోదుచేసినట్లు తెలిపారు.

చిన్నారికి డెంగీ జ్వరం

అమరాపురం: అమరాపురానికి చెందిన నాగరాజు కు మారుడు చంద్రశేఖర్ అనే తొమ్మిదేళ్ల విద్యార్థికి డెంగీ జ్వరం సోకినట్లు తండ్రి నాగరాజు తెలిపారు. గత 20 రోజు లుగా జ్వరంతో బాధపడుతుండేవాడు. దీంతో మడకశిర, చిత్రదుర్గ, హిరియూరు ఆసుపత్రులలో చికిత్సలు చేయించామన్నారు. అయినా జ్వరం తగ్గుముఖం పట్టకపోవడంతో చిత్రదుర్గం బసవేశ్వర ఆసుపత్రిలో వైద్యులు డెంగీ జ్వరం సోకిందని తెలిపా రన్నారు. అదేవిధంగా గౌడనకుంటలో ఓ చిన్నారికి డెంగీ జ్వరం సోకి శిర ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తండ్రి ఆనంద్ తెలిపారు. గ్రామాలలో వైద్యశిబిరాలు ఏర్పాటుచేసి ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించి జ్వరాలను అరికట్టాల్సిన అవసరం ఉంది.

ధర్నాకు ఫొటోగ్రాఫర్ల సంఘం మద్దతు

పావగడ: భద్రనీటి కోసం గత 13 రోజుల నుంచి రైతు సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాకు బెంగుళూరు యువసేనా, పావగడ ఫోటోగ్రాఫర్ల సంఘం ఆదివారం మద్దతు తెలిపాయి. ఈ విషయమై జిల్లా ఇన్‌చార్జ్‌మంత్రి జయచంద్ర ధర్నాకు సంబంధించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిసింది. నీటి తర లింపుపై చర్చించి పనులు ప్రారం భిం చేందుకు నిధులు విడుదల చేసేంత వరకు ధర్నా విరమించబోమని రైతు సంఘం నా యకులు ప్రతిజ్ఞ చేశారు. ఆర్థిక మంత్రి సిద్ద రామయ్య ఈ విషయమైస్పందించేంత వరకు ధర్నా కొనసాగిస్తామని రైతు సంఘం నాయకులు నరసింహారెడ్డి తెలిపారు. ఫోటోగ్రాఫర్లు తిమ్మరాజు, చిట్టి, శంకర తదితరులుపాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ సేవలు అమోఘం


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కే.సుధాకర్

మడకశిర టౌన్: మాజీ ప్రధాని, దివంగత నేత రాజీవ్ గాంధీ దేశ అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు మారవ లేనివని, పాలనలో విప్లవత్మక మార్పులు తెచ్చిన ఘనత రాజీవ్ గాంధీదేనని మాజీ ఎమ్మెల్యే కే.సుధాకర్ అన్నారు. ఆదివారం మడకశిరలోని రాజీవ్ గాంధీ సర్కిల్లో జయంతివేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మధుగిరి సర్కిల్‌లోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలన్నారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ ఆమిదాలగొంది మంజునాథ్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, నరసింహమూర్తి, జిల్లా కార్యదర్శులు సొరంగాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌కు సన్మానం


సర్పంచ్ మహేశ్వరరెడ్డిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

మడకశిర రూరల్: మండల పరిధిలోని వైబీహళ్లి ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఎనిమిది మంది వరకు ఉపాధ్యాయులు బదిలీ అయ్యారు. ఆదివారం బదిలీ అయిన ఉపాధ్యాయులు సర్పంచు మహేష్‌రెడ్డికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ తమకు అన్ని విదాల సహాయసహకారాలు అందించి విద్యాభివృద్ధికి సర్పంచు మహేశ్వర్‌రెడ్డి ఎంతో కృషి చేశారన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు


అగళి శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ఊరేగిస్తున్న భక్తులు

అగళి: మండల కేంద్రంలో ఆదివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. జడ్పీటీసీ శైలజా రామకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమిని పురస్కరించుకుని ఈ వేడుకలు జరుపుకున్నారు. యాదవ కులస్థులు, భక్తులు అధికసంఖ్యలోపాల్గొని ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకృష్ణుని విగ్రహాన్ని గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పాల్గొని వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

నేడు రొళ్లలో ..

రొళ్ల: రొళ్లలో సోమవారం యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణజయంతి వేడుకలు నిర్వహించ నున్నట్లు సంఘం నాయకులు ఆదివారం తెలిపారు. సింగిల్ విండో కార్యాలయం సమీపంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు వారు తెలిపారు.

సాక్షర భారత్ ఆధ్వర్యంలో నేషనల్ ఓపెన్ స్కూల్ పరీక్షలు

సోమందేపల్లి: మండలంలోని ఐదు గ్రామపంచా యతీల్లో సాక్షరభారత్ ఆధ్వర్యంలో ఆదివారం నేష నల్ ఓపెన్ స్కూల్ పరీక్షలను నిర్వహించారు. ఇం దులో సాక్షరభారత్ కేంద్రంలో విద్యనభ్యసిస్తున్న 250మంది పరీక్షలకు హాజ రుకావడం జరిగింది. సోమందేపల్లి, చాలకూరు, బ్రహ్మన ముద్రం, మాగే చెరువు, నడింపల్లి పంచాయతీల్లోని పది కేంద్రాల్లో పరీక్షలు ఏర్పాటు చేశారు. సాక్షరభారతి మండల కోఆర్డినేటర్ జగదీశ్ పరీక్షలను పర్యవేక్షించారు.

బృందావనంలో ప్రత్యేక పూజలు

పెనుకొండ : పెనుకొండ పట్టణంలోని కొండాపురం వద్ద వెలసిన శ్రీలక్ష్మీకాంత తీర్థ బృందావనంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆదివారం మఠం నిర్వాహకుడు పా లూరి క్రిష్ణమూర్తి ఆధ్వర్యంలో అర్చకులు మఠంలోని బృందావనంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. కార్యక్రమానికి స్థాని కులతో పాటు కర్నాటక ప్రాంతం నుంచి అశేష సం ఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రైతులకు ఉచితంగా విత్తన పంపిణీ

గోరంట్ల రూరల్: గోరంట్ల మండ లంలోని రైతుల కోసం ప్రభుత్వం వంద శాతం సబ్సిడీ నుంచి ఉలవలను సోమారం నుంచి పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయశా ఖాధికారి రాకేశ్‌నాయక్ తెలిపారు. ఇందు కోసం గోరంట్ల మండలానికి 114క్వింటాళ్ల ఉ లవలు సరఫరా అయినట్లు తెలిపారు. సోమ వారం గోరంట్ల, మల్లాపల్లి, పాలస ముద్రం, వడిగేపల్లి, రెవెన్యూ గ్రామాల పరిధిలోని రైతులకు ఉలవల విత్తనాలు పంపిణీచే స్తామన్నారు. రైతులు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ ప్రతులతో హాజరవ్వాల న్నా రు. బయోమెట్రిక్ పద్దతి ద్వారా విత్తన పంపిణీ జరుగుతుందన్నారు.

తెరుచుకోని ఏటీఎం

సోమందేపల్లి : మండల కేంద్రంలోని సోమందేపల్లిలో గత పదినెలలుగా కెనర బ్యాంక్ ఏటీఎం తెరుచుకోనేలేదు. గత యే డాది నవంబర్‌లో నగదురద్దు సమయంలో ఏటీఎంలు మూసివేశారు. అయితే తిరిగి దానిని ఖాతాదారులకు సేవలందించే విధం గా బ్యాంక్ అధికా రులు చర్యలు తీసు కోలేదు. సోమందేపల్లి కెనరాబ్యాంక్‌లో 32 వేల మందికిపైగా ఖాతాదారులున్నారు. ఇం త భారీ సంఖ్యలో ఖాతా దారులున్నా ఏటీ ఎం పునరుద్దరించకపోవడంతో పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం తన ఖాతాలో నగదు వివరాలు తెలుసు కోవా లన్నా బ్యాంకుల్లోకి వెళ్లి గంటలకొద్ది వేచి ఉండాల్సి వస్తోందం టున్నారు. ఇప్ప టికైనా అధికారులు స్పందించి ఏటీఎం పునరు ద్దరిం చి ఖాతాదారులకు ఎంతో ఉపయో గంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



సోమందేపల్లిలో మూతబడిన ఏటీఎం

సొంతింటి కల సాకారమయ్యేనా..?

బినామీలకు వరంగా మారుతున్న ఎన్టీఆర్ గృహాలు
అర్హులైన పేదలకు మొండిచేయి

పెనుకొండ టౌన్ : పట్టణంలోని అర్బన్ కాలనీ సమీపంలో ఎన్టీ ఆర్ గృహనిర్మాణాలు ప్రజాప్రతినిధులు బినామీలకు వరంగా మారాయి. ఈ నేపథ్యంలో అర్హులైన పేదలకు దక్కాల్సిన గృహాలను దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నారన్న చందంగా పరిస్థితి త యారైంది. పెనుకొండలో పక్కా ఇల్లు లేని ప్రజలకు సొంతింటి కల సాకారం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం ద్వారా ఇళ్లు మంజూరైయ్యాయి. వీటిని నిరుపేదలను గుర్తిం చి లబ్ధిదారులను ఎంపిక చేయాల్సి ఉండగా స్థానిక ప్రజా ప్రతి నిధులు, నాయకులు తమదైన శైలిలో చక్రం తిప్పారు. మంజూరైన ఇళ్లలో నాలు గైదు ఇళ్లను బినామీ, బంధువుల పేర్లతో మం జూరు చేయించుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభు త్వం 900 ఇళ్ల స్థలా లను మంజూరు చేయగాప్రస్తుత అధికార పార్టీ రాగానే వాటిని రద్దుచేశారు. మరలా అదే ప్రాంతంలో కొత్తగా ఇళ్ల మంజూ రుకు అధికారులు సన్నాహాలు చేస్తుండటంతో ఇటీవల ఆందోళన కార్యక్రమం జరిగిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో రెండో విడ త ఎంతమందికి ఇళ్లు దక్కుతాయన్నది ప్రశ్నార్థకంగా మా రిం ది. పెనుకొండ హౌసింగ్ ఏఈ మల్లికార్జున మాట్లాడుతూ ఎన్టీఆర్ గృహకల్ప కింద మొత్తం 114ఇళ్లు మంజూరుకాగా 70ఇళ్ల పనులు జరుగుతున్నాయన్నారు. ఇదిలా ఉంటే స్థానిక పంచాయతీకి సం బంధించి ఎక్కువశాతం ప్రజాప్రతినిధులే బినామీ, బంధువుల పే ర్లతో ఇళ్లను మంజూరు చేయడం వెనుక విమర్శలు వెల్లువె త్తుతు న్నాయి. ఈ తతంగంపై ఎమ్మెల్యే దృష్టికి వెళ్లినట్లు సదరు ప్రజా ప్రతినిధిని మందలించినట్లు సమాచారం.

ఆక్యుటచ్ థెరపీపై అవగాహన


సమావేశంలో ప్రసంగిస్తున్న డా.వెంకటరాముడు

గోరంట్ల రూరల్ : స్థానిక ఎస్‌పీఎం డిగ్రీ కళాశాలలో ఆక్యుటచ్ తెరపిపై ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. డా.వెంకట రాముడు ఆక్యుటచ్ థెరపీ గురించి ప్రజలకు వివరించారు. ఈ వైద్యం ద్వారా వివిధరకాల వ్యాధులు, కీళ్లనొప్పులు, గుండెజబ్బులు, రక్తం, నరాలబలహీనత, రక్తహీనత తదితర వ్యాధుల నుంచి ఉపశమనం పొందవచ్చని తెలిపారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

సోమవారం డిగ్రీ కళాశాలలో ఉదయం 8గంటల నుం చి సాయంత్రం 4గంటల వరకు ఉచిత ఆక్యుటచ్ తెరపి వైద్య పరీక్షలు నిర్వహిస్తామని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ప్రిన్సిపాల్ భక్తవత్సలం ఎస్ఎస్‌పై శ్రీధర్ గురూజీ, మద్దిలేటి, పలువురు ప్రజలు పాల్గొన్నారు.

మట్టి వినాయకుల వినియోగంపై విస్తృత ప్రచారం

పెనుకొండ : ప్లాస్టర్‌ఆఫ్ ప్యారిస్ వినియోగంవల్ల కలిగే న ష్టాలు, మట్టి వినాయకులవల్ల కలిగే ఉపయోగాలపై స్థానిక పిర్డిసా యి గ్లోబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. గ్లోబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ శిల్పాకాశేశ్వర్ ఆధ్వర్యంలో మట్టి వినా యకుల విగ్రహాలవల్ల కలిగే ఉపయోగాలు, పీఓపీ విగ్రహాలవల్ల కలిగే అనర్థాల గురించి వివ రిస్తూ రాసిన బ్యానర్లను పట్టణంలోని కూడళ్లలో కట్టారు. కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. వీటిపై పాఠశాల, కళాశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలతోపాటు అవగాహన సదస్సులు నిర్వహించారు.



ప్లాస్టర్‌ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు వద్దు : ఆర్డీఓ రామ్మూర్తి



వినాయక పండగలో ప్రజలు తప్పనిసరిగా మట్టితో చేసిన వినాయకులను వినియోగించుకో వాలని వీటివల్ల పర్యావరణ పరిర క్షణ తో పాటు కాలుష్య నివారణను నిరోధించవచ్చన్నారు. పీఓపీ విగ్ర హాలవల్ల పర్యావరణంతోపాటు కాలుష్యం అధికం అవుతుంద న్నారు. పీఓపీ విగ్రహాలను చెరువుల్లోకానీ, గొల్లపల్లి డ్యామ్‌లో కానీ నిమజ్జనం చేయరాదన్నారు. అలా చేసిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రమాదాల నివారణకు ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించండి

- ఎస్పీకి అమ్మవారుపల్లి గ్రామస్థుల విజ్ఞప్తి

పెనుకొండ రూరల్ : అమ్మవారిపల్లి వద్ద ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రమాదాల నివారణకు గ్రామంవద్ద అండర్‌బ్రిడ్జి లేదా ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించాలని అమ్మవారిపల్లి గ్రామస్థులు ఎస్పీకి విన్నవించారు. ఆది వారం సాయంత్రం జాతీయరహదారిలో అధిక ప్రమా దాలు జరుగుతున్న ప్రదేశాలను ఎస్పీ అశోక్‌కుమార్ పరిశీ లించారు. అందులో భాగంగా పెనుకొండ మండలం అ మ్మవారిపల్లి వద్ద జాతీయరహదారిపై ఎక్కువ ప్రమాదం జరుగుతున్న స్థలాన్ని ఎస్‌పి పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన గ్రామస్థులతో మా ట్లాడుతూ ప్రమాదాల నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గు రిం చి ప్రజలకు వివరించారు. గతంలో ప్రమాదాలు జరుగుతున్నా యం టూ ఇక్కడ స్పీడ్ బ్రేకర్లు నిర్మించారని స్పీడ్ బ్రేకర్లు నిర్మిం చిన తరువాత గతంలోకంటే ఎక్కువ ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోవడం జరిగిం దన్నారు. ఈ సందర్భంగా ప్రజలు ఆయనతో మాట్లాడుతూ జాతీయ రహదారికి గ్రామానికి చెందిన ఇళ్లు అటువైపు ఇటువైపు ఉన్నాయని వ్యవసాయ భూములకు పోవాలంటే రోడ్డు దాటి వెళ్లాల్సి ఉంటుందని, స్కూల్‌కు వెళ్లే వి ద్యార్థులు రోడ్డుదాటి గ్రామా నికి రావాల్సి ఉం టుందన్నారు. ఈ సందర్భంలో రహదారిపై అతి వేగంగా వెళ్లే వాహనాలు ఢీకొని అనేక మంది చనిపోవడంతో పాటు పశువులు కూడా చనిపోయాయన్నారు. అ ప్రమాదాల నివా రణకు ఫ్లైఓవర్‌బ్రిడ్జి లేదా అండర్‌బ్రిడ్జి నిర్మించి ప్రమాదాలు జరగకుండా తమకు రక్షణ కల్పించాలని కోరారు. స్పం దించిన ఆయన ఈ విషయమై ఎన్ హెచ్ అధికా రులు, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా నని హామీ ఇచ్చారు. ఎస్పీ వెంట డీఎస్పీ కరీ ముల్లాషరీఫ్, సీఐ వెంకటేశులు, ఎస్ఐ జనార్దన్, సిబ్బంది, ఎన్‌హెచ్ అధికారులు పాల్గొన్నారు.

పట్టు సబ్సిడీ సొమ్ము అందేనా..?

పెరిగిన రేషం రాయితీ సొమ్ముకోసం కార్మికుల ఎదురుచూపు - నాలుగు నెలలుగా అందని రాయితీ

సోమందేపల్లి : మండల కేంద్రంలోని సోమం దేపల్లిలో చేనేత కార్మికులకు ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాలుగా పట్టుదారం కొను గోలుకు సం బంధించి సబ్సిడీ సొమ్మును ప్రతినెలా వారి ఖాతా ల్లో జమచేయడం జరుగుతోంది. గ్రామంలో 1300మందికిపైగా చేనేత కార్మికులు సబ్సిడీ రాయితీతో లబ్ధిపొందేవారు. రోజు రోజుకు దిగజా రుతున్న చేనేత పరిశ్రమకు ఈ రాయితీసొమ్ము కొంత ఊరట కలిగిస్తుండేది. అయితే ఐదు నెలల క్రితం ప్రభుత్వం రాయితీ సొ మ్మును రూ.600 నుంచి రూ.వెయ్యికి పెంచింది. దీంతో ఒక్క సారి గా కార్మికుల్లో ఆనందం వెల్లువిరిసింది. అయితే సోమందే పల్లిలోని కార్మికులకు ఈ ఆనందం ఎం తోకాలం నిలవలేదు. కేవలం నెల రోజులు మాత్ర మే పెరిగిన సబ్సిడీ సొమ్మును తీసుకోవడం జరి గింది. అనంతరం చేనేత సర్వేను అధికారులు నిర్వహించి ఇందులో 430మందికిపైగా కార్మికుల పేర్లను పట్టురాయితీ జాబితా నుంచి తొలగించారు. తమకు అన్ని అర్హతలు ఉన్నా ఎందుకు రాయితీ సొ మ్ము అందలేదో అర్థంకాక నానా ఇబ్బం దులు పడుతు న్నారు. అయితే ఇటీవల కాలంలో నాలుగు నెలల నుంచి పట్టురాయితీని ప్రభుత్వం మం జూరు చేసింది. సోమందేపల్లిలో తొలగించిన కార్మికుల పేర్లను వెం టనే జాబితాలో చేర్చి అందరికీ ఒకేసారి పట్టురాయితీ అందించాలని కార్మికులు ఆందోళన చేపడుతున్నారు. దీంతో మిగి లిన కార్మికులకు కూడా పట్టురాయితీ అందడం లేదు. అధికా రులు వెంటనే స్పందించి కార్మికులందరికీ పట్టురాయితీ సొమ్ము అందేలా చర్యలు తీసుకోవాలని గత కొంత కాలంగా కార్మి కులు ఆందోళన చేప డుతు న్నారు. పేర్లు తొలగించి నాలుగు నెలలైనా తమను పట్టిం చుకోకపో వడంపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీ వల సోమందేపల్లికి వచ్చిన ఎమ్మెల్యే బీకే పార్థసారథిని కలిసి సమస్యను విన్నవించకపోవడంతో కార్మికులకు కాస్త ఊరట లభిం చింది. ఎమ్మెల్యే ఆదేశాలతో ప్రస్తు తం రెవెన్యూ అధికారులు సోమం దేప ల్లిలో సర్వేలో పూర్తిచేశారు.


పట్టు రాయితీ సొమ్ముకోసం ఆందోళన చేస్తున్న కార్మికులు

ఒకటి రెండు రోజుల్లో అర్హుల జాబితాను ప్రకటించనున్నారు.

- అర్హులకు రాయితీ అందేలా చూస్తాం : ఉప సర్పంచ్ డీసీ ఈశ్వరయ్య



ప్రభుత్వం చేనేత సంక్షేమం కోసమే రూ.600నుంచి రూ.వె య్యికి పట్టురాయితీ పెంచడం జరిగింది. అయితే సోమందే పల్లిలో 400 మందికిపైగా కార్మి కులను తొలగించడం బాధా కరం. ఈ విషయపై ఇప్పటికే ఎమ్మెల్యే బీకే పార్థసారథితో చర్చించాం. ఆయన ఆదేశాల మేరకు గ్రామంలో రీసర్వే నిర్వ హించాం. త్వరలోనే పట్టురాయితీ అందించడం జరుగుతుంది. ఈ విషయంలో చేనేతలు ఆందోళన చెందాల్సిన పనిలేదు.

భగవంతుడికి ప్రతిరూపం తల్లిదండ్రులు

అనంతపురం టౌన్ : సృష్టిలో భగవంతుడికి ప్రతి రూపం తల్లిదండ్రులేనని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వ రీయ విశ్వవిద్యాలయం అనంతపురం జిల్లా ఇన్‌చార్జి శారద పేర్కొన్నారు. ఆదివారం సాయిసంస్థ ఆధ్వర్యంలో రామ్‌నగర్‌లోని సురక్ష వృద్ధాశ్రమంలో నిర్వహించిన హ్యాపీ సండే కార్యక్రమం జోరుగా హుషారుగా సాగింది. కార్యక్ర మానికి శారద ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ కనికరం లేకుండా బయటకు నెట్టివేస్తున్న ఈ కా లంలో కొందరు సేవాతత్పరులు ఆశ్రమాలద్వారా అలాంటి తల్లి దండ్రులకు ఆశ్రయం కల్పించడం అభినందనీయమన్నారు.

రేపు ఉద్యోగ మేళా

పుట్టపర్తిరూరల్: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ వెలుగు ఈజీఎం వారి ఆధ్వర్యంలో ప్రముఖరెడ్డీస్ ల్యాబొరేటరీ సంస్థ ఈనెల 22న మంగళవారం ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్టు జేఆర్పీ ఆంజనేయులు పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈనెల 22తేదీ ఉదయం10గంటలకు అనంతపురం పంగల్ రోడ్ టీటీసీలో మౌఖిక పరీక్షలు నిర్వహించ ̆పడతా యని, ఇంటర్ బైపీసీ, ఎంపీసీ చదివిన అభ్యర్థులకు 18-21 సంవత్సరాల మధ్యవయస్సు ఉండాల న్నారు. ఇంటర్వ్యూకు బయోడేటాఫారం, రేషన్,ఆధార్‌కార్డులు, విద్యార్థత సర్టిఫికెట్‌లతో హాజరుకావాలన్నారు.

పరిహారం అందేనా..?

- పంటనష్ట పరిహారం కోసం రైతన్నల పడిగాపులు - గడువు దాటినా అందని వైనం

ఓబుళదేవరచెరువు : గత ఏడు పంటనష్టపోయిన రైతన్నలకు ప్రభుత్వం పంటనష్టపరిహారాన్ని విడుదల చేసింది. అయితే మండలంలో చాలా మందికి నేటికి పంటనష్టపరిహారం అందక వ్యవసాయ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. గతంలో పంటనష్టపరిహారం అందక రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రజా సంఘాలు, రైతులు ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. అప్పట్లో వ్యవసాయ శాఖ జేడీ శ్రీరామమూర్తి స్వయంగా వ్యవసాయ కార్యాలయానికి వచ్చిన రైతులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 18 లోగా పరిహారం అందని రైతులకు వారి ఖాతాల్లో పరిహారం జమచేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. అయితే ఇప్పటి వరకు చాలా మంది రైతుల ఖాతాల్లో పరిహారం జమకాకపోవడంతో పరిహారం వస్తుందో రాదోనన్న అనుమానం రైతుల్లో వ్యక్తం అవుతోంది. ఇనగలూరు పంచాయతీలోని గాజకుంటపల్లికి చెందిన పెద్దనారాయణ, కర్ల నారాయణ, చిన్న బాదినాయుడు, రామప్ప, చిన్నవలిసాబ్, బీ రమణ, సిరగం నారాయణరెడ్డి, చిన్న రంగప్ప, నారాయణమ్మ తదితరులు తమకు ఇంత వరకు బ్యాంక్ ఖాతాల్లో పరిహారం జమకాలేదని కనీసం వస్తుందో రాదోనని చెప్పే నాథులే కరువయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొండకమర్ల పంచాయతీకి చెందిన అశ్వర్థరెడ్డి, లక్ష్మీనారాయణ తదితర రైతులు తమ పరిహారం ఇం త వరకు రాలేదని వాపోతున్నారు. అధికారులు మాత్రం 90 శాతం పరిహారం సమస్య పరిష్కరించామని , పరిహారాన్ని రైతుల ఖాతా ల్లో జమ చేయడానికి ఉప ఖజానాకు పంపామని పేర్కొంటున్నారు. పరిహారం రైతుల ఖాతాల్లో జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు వేడుకొంటున్నారు.



పరిహారం అందలేదని వాపోతున్న రైతులు

ఆందోళన అవసరం లేదు .. ఏడీఏ రామసురేష్‌బాబు



పరిహారం అందలేదని అందని రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదు. ఖాతాల్లో తప్పులు ఉన్నా , మిస్‌మ్యాచింగ్ జాబితాలో ఉండి పరిహారం పడని రైతులకు సంబంధించి పరిహారం ట్రెజ రీలకు పంపాం. రెండు, మూడు రోజుల్లో రైతుల ఖాతాల్లో పరిహారం పడుతుంది. ఇనగలూరు పంచా యతీకి సంబంధించి 178 మంది రైతులకు సంబంధించి, మండల వ్యాప్తంగా రూ. 56 లక్షలు బిల్లులను కదిరి ట్రెజరీకి, ముదిగుబ్బకు రూ.2.5 కోట్లు పంపామన్నారు. కొండకమర్ల రైతులకు మిస్‌మ్యాచింగ్ కూడా అప్‌డేట్ చేశామని, వారికి కూడా ఖాతాల్లో జమ చేస్తామన్నారు.

రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయండి

కొత్తచెరువు: తమ సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 24 నుంచి సెప్టెంబర్ 5వ తేదీ వరకు జరిగే రిలే నిరాహారదీక్షలను జయప్రదం చేయాలని వీఆర్ఏసంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెద్దన్న పేర్కొన్నారు. కొత్తచెరువులోని తహసీల్దార్ కార్యాలయ సమీపంలో వీఆర్ఏలతో సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. సంఘం జిల్లా కార్యదర్శి జెన్నావు లు, మండల అధ్యక్షుడు నాగప్ప,కార్యదర్శి ఓబుళేశు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

బీసీ డిక్లరేషన్‌ను అమలుచేయాలి



మాట్లాడుతున్న బీసీసంఘం రాష్ట్ర అధ్యక్షుడు హంపావతిని గోవిందు

పుట్టపర్తి:ఎన్నికల ముందు బీసీ డిక్లరేషన్‌ను అమలు చేస్తామంటూ ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలుచే యాలని బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హంపావతిని గోవిందు డి మాండ్ చేశారు. ఆదివారం స్థానిక సాయిఆరామంలో ఆయన విలే ఖరు లతో మాట్లాడుతూ బీసీ డిక్టరేషన్‌ను ప్రకటించిన ముఖ్య మంత్రి బీసీలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారని, అం య తే బీసీల హామీలు గాలికివదిలేశారన్నారు. 2019 ఎన్నికలలో టీడీపీతగిన బుద్ధి చెప్తామన్నారు. ప్రతిపక్ష పాత్ర పోషించడంలో వైసీపీ పూర్తిగా విఫలమయిందన్నారు. సెప్టెంబర్ 10న కదిరిలో జరిగే బీసీ ల సదస్సును జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రసా ద్, స్వాడియోరఘు, తిరుపతేంద్ర, సిరికల్చర్ శివప్ప, నారాయణ చారీ, శంకర, సుబ్రహ్మణ్యం, బైరవ, శివయ్య పాల్గొన్నారు.

బెస్తల అభివృద్ధికి కృషిచేస్తా



చైర్మన్ బెస్తచలపతిని సన్మానిస్తున్న బెస్తసేవా సంఘం నాయకులు

పుట్టపర్తి: బెస్తకులస్థులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదుగుదలకు తనవంతు కృషి చేస్తానంటూ మున్సిపల్ చైర్మన్ బెస్తచలపతి పేర్కొన్నారు. శనివారం బెస్తసేవా సంఘం సమావేశం నిర్వహించారు. ఆ సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా జ్యోతికేశవ, ఉపాధ్యక్షుడుగా వెంకటేశ్, కోశాధికారిగా రమేశ్‌బాబు, కార్యదర్శిగా రమేశ్, జాయింట్ సెక్రట రీగా జ్యోతిరమేశ్, ప్రచార కార్యదర్శిగా సాయిరాం, రవికుమార్ తదితరులను ఎంపిక చేశారు. అనంతరం చైర్మన్ బెస్తచ లపతిని ప్రత్యేకంగా సన్మానించారు. కార్యక్రమంలో బయన్న, వెంకటేశులు, రామ్మోహన్, ప్రసాద్, సూర్యనారాయణ, రామాంజినేయులు, చంద్రాయుడులుపాల్గొన్నారు.

వయోజనులకు పరీక్షలు

నల్లమాడ : వయోజనులకు 3 వ తరగతికి సమా నంగా సాక్షర భారత్ ఆధ్వర్యంలో ఆదివారం పరీక్షలను నిర్వహించారు. మండ లంలోని 8 పంచాయతీ కేంద్రాలు పులగంపల్లి, దొన్నికోట, నల్లమాడ, పాతబత్తలపల్లి, రెడ్డిపల్లి, వంకరకుంట, యర్రవంకపల్లి, చారుపల్లి పంచాయతీలలో సాక్షర భారత్ కేంద్రాల్లో వయోజనులకు పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలను సాక్షర భారతి పరీక్షల పర్యవే క్షకులుగా రవీంద్రనాయుడు, ఎంపీడీఓ రాబర్ట్ విల్సన్, మండల కోఆర్డినేటర్ గంగాధర్‌లు వ్యవహరించారు.మండల వ్యాప్తంగా 345 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా... 287 మంది వయోజనులు పరీక్షలకు హాజరైనట్లు వారు తెలిపారు.

ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



వేష ధారణలో చిన్నారులు



శ్రీకృష్ణుని ఊరేగిస్తున్న భక్తులు

కొత్తచెరువు: కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకుని శ్రీకృష్ణుని ఊరేగింపు అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రభోదసేవా సమితి ఆధ్వర్యంలో కొత్తచెరువమ్మ గుడి వద్ద శ్రీకృష్ణుని ప్రతిమను ఏర్పా టుచేసి వారం రోజులపాటు వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహిం చారు. వేడుకలలో ఆఖరి రోజు ఆదివారం శ్రీకృష్ణుని ఊరేగింపు భారీ జనసందోహం మధ్య జరిగింది.కొత్తచెరువమ్మ ఆలయం వద్ద నుండి శ్రీకృష్ణుని ప్రతిమను పల్లకీలో గ్రామంలోని పుర వీధుల గుండా ఊరేగించారు.ఈ ఊరేగింపులో చిన్నారులు వేసిన శ్రీకృష్ణుని,గోపిక వేషధారణలు అందరిని ఆకట్టుకున్నాయి. ఊరేగింపులు కీలుగుర్రాలు, తోలుబొమ్మల, చెక్కభజనలతో శ్రీకృష్ణుని భక్తి గీతాలను ఆలపించారు.ఈ సందర్భంగా భక్తులు పలపుష్పాదులు సమర్పించి విశేషపూజలు నిర్వహించారు.అంతకు మునుపు ఈ ఊరేగింపును ఎంపీపీ సాలక్క గారివాణిశ్రీనివాస్, సాగునీటి సంఘం అధ్యక్షుడు శంకరనారాయణ, మాజీ సర్పంచ్ హరినాథ్ చౌదరిలు ప్రారంభించారు. అనంతరం వందల సంఖ్యలో పాల్గొన్న భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించారు.

ప్రతి రైతుకు రూ.5వేలు కరువు పింఛన్ ఇవ్వాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ డిమాండ్




సదస్సులో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్

పుట్టపర్తి: వరుసకరువులతో వ్యవసాయం పూర్తిగా దివాలా తీసిందని రైతులను ఆదుకునేందుకు ప్రతి రైతుకు కరువు పిం ఛన్ రూ.5 వేలు, రుణమాఫీని ఒకేసారి వర్తింపచేయాలని సీపీ ఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ డిమాండ్ చేశారు. ఆది వారం స్థానిక కోటాగా ర్డెన్స్‌లో రైతుసదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతులు దివాళా తీసి ఆత్మహత్య చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఈనెల 31న అన్ని మండల కేంద్రాల్లో ధర్నా చేస్తున్నా మ న్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం, సీఐటీ యూ, రైతుసంఘం నాయకులు రామక్రిష్ణ, లక్ష్మీనారా యణ, గౌస్‌లాజం, అంజి, వీర నారప్ప, బాబావలి, గోవిందు,పెద్దన్న, నరసింహులు,రమణ తదిత రులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

పుట్టపర్తిరూరల్: సాయిస్ఫూర్తితో కేరళకు చెందిన సాయి భక్తులు పుట్టపర్తిలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఆదివారం నగర పంచాయతీ పరిధిలో సత్యం రీసార్ట్స్ ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. పుట్టపర్తిలో 200 మందిఆటో కార్మికులకు బీపీ,షుగర్ వైద్యప రీక్షలు నిర్వహించి ప్రథమ చికిత్సకిట్టును, సాయిప్రసాదాన్ని అందించారు.

ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకోండి



శైలజా

ఓబుళదేవరచెరువు : జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రెడ్డీస్ లేబ రోటరీలో పనిచే యడానికి ఆసక్తిగల అభ్యర్థి నుండి దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు జాబ్ రిసోర్స్ పర్సన్ ఎస్ శైలజా పేర్కొన్నారు. ధర ఖాస్తు దారులు 2017 సంవత్సరం ఇంటర్‌లో ఎంపీసీ, బైపీసీ 60 శాతంతో ఉత్తీర్ణత పొంది ఉండా లన్నారు. 18 సంవత్సరాల నుండి 21 సంవత్సరాలలోపు యువకులే ఇందుకు అర్హత అన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 22 న ఉదయం 10 గంటలకు అనంతపురంలో జరుగు ఇంటర్వ్యూలకు ఒరిజినల్ సర్టిఫికే ట్లతో అనంతపురం టీటీడీసీ ఫంగల్ రోడ్డు నందు హాజరు కావాలన్నారు. రేషన్ కార్డు, ఆధార్‌కార్డు , విద్యార్హత సర్టిఫికేట్లు, రెండు పాసుపోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకుని రావాలన్నారు.

పంటనష్ట పరిహారం జమ చేయండి : సీపీఐ

నల్లమాడ : గత ఏడు ఖరీఫ్‌లో పంట సాగు చేసిన నష్టపోయిన అర్హులైన రైతుల ఖాతాల్లో పంటనష్ట పరిహారం జమ చేయాలని మండల సీపీఐ నాయకులు కుంచపు చంద్ర పేర్కొన్నారు. ఆదివారం నల్లమాడ లోని నాగలకట్టవద్ద సీపీఐ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ అర్హులైన రైతుల ఖాతాల్లో పంటనష్టపరిహారం జమకాకుండా.. ఇతర ఖాతాల్లో జమ అయ్యిందని, రైతులు కార్యాలయాల చుట్టూ ప్రద క్షిణలు చేస్తున్నారన్నారు. సమస్యను పరిష్కరించకపోతే కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామన్నారు.

మద్యం బాటిళ్ల పట్టివేత

నల్లమాడ : మండలంలోని చౌటకుంటపల్లి గ్రామానికి చెందిన మహిళ 14 మద్యం బాటిళ్ళు తీసుకెళ్తుండగా పోలీసులు ఆమెను నల్లమాడ - చౌటకుంటపల్లి మార్గమధ్యలో పట్టుకున్నట్లు ఎస్ఐ గోపీ తెలిపారు. ఆమెపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ట్లు ఎస్ఐ తెలిపారు.

చిన్నారికి డెంగీ లక్షణాలు

బుక్కపట్నం: చంద్రాయుని పల్లి గ్రామానికి చెందిన గొర్రెలకాపరి చెన్నుడు కుమారుడు ఐదునెలల హర్షకు డెంగీలక్షణాలు ఉన్నట్టు ఆదివారం వైద్యులు, తండ్రి చెన్నుడు తెలిపారు. ఐదు రోజుల నుంచి చిన్నారి హర్ష తీవ్ర జ్వరంతో బాధపడుతున్నట్టు తెలిపారు. ఆదివారం అనంత పురంసర్వజన ఆస్పత్రికి తీసుకెళ్లగా అక్కడ చికిత్సలు నిర్వహించిన వైద్యులు చిన్నారి డెంగీజ్వరంతో బాదపడుతున్నాడని బెంగుళూర్ ఆస్పతికి తీసుకెళ్లాలని వైద్యులు తెలిపారని తండ్రి పేర్కొన్నారు.

పాఠశాలకు బీరువాల వితరణ

హంపాపురం(రాప్తాడు): 30 ఏళ్ళ తరువాత పూర్వ విద్యార్థులు సమావేశమయ్యారు. మండలంలోని హంపాపురం ఉన్నత పాఠశాలలో 1984-85 సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు ఆదివారం ఆ పాఠశాలలో కలుసుకున్నారు. వారికి విద్య నేర్పిన ఉపాధ్యాయులు వెంకటదాసు, పూజారి నారాయణను ఘనంగా సన్మానించారు. చదువుకున్న పాఠశాలకు 3 బీరువాలు అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.... చదువుకున్న పాఠశాలను, విద్య నేర్పిన గురువులను మరువకూడదన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నా రాయణస్వామి, శ్రీనివాసులు, పోతులయ్య, రంగనాయకులు, శ్రీరామ్, వెంకటేశ్, క్రిష్ణ, రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

అనంత కళాకారులకు అవార్డులు రావడం అభినందనీయం

- ఎల్‌కేపీ కార్యదర్శి నారాయణస్వామి

అనంతపురం టౌన్: అనంత కళాకారులకు బళ్లారి రాఘవ అవార్డులు దక్కడం జిల్లా ఖ్యాతిని మరింత పెంచడమేనని లలితకళాపరిషత్ కార్యదర్శి నారాయణస్వామి అన్నారు. 2016-17 సంవత్సరానికి సంబంధించి బళ్లారి రాఘవ రాష్ట్రస్థాయి అవార్డు పొందిన రాముడు, జిల్లాస్థాయి అవార్డు పొందిన సంగాల నారాయణస్వామికి ఆదివారం సాయంత్రం లలితకళాపరిషత్‌లో అవార్డు ప్రదానోత్సవం నిర్వహించారు. తదనంతరం చల్‌మోహన్‌రంగా హాస్యనాటికను ప్రదర్శించి వీక్షకులను అలరించారు. కార్యక్రమానికి కంటివైద్య నిపుణుడు డాక్టర్ అక్బర్ సాహెబ్‌తోపాటు ఎల్‌కేపీ గౌరవాధ్యక్షుడు మేడా సుబ్రహ్మణ్యం, కార్యదర్శి నారాయణస్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో కవి ఏలూరి యంగన్న, బీఎస్ఎన్ఎల్ రాజశేఖర్, నాట్యాచార్యుడు పట్నం శివప్రసాద్, ఎల్‌కేపీ సిబ్బంది అస్లాం, లోకేష్ పాల్గొన్నారు.



అవార్డు గ్రహీతలను సత్కరిస్తున్న ఎల్‌కేపీ సిబ్బంది, కళాకారులు

నేడు చిరుధాన్యాల పంపిణీ

అనంతపురం సప్తగిరిసర్కిల్: అనంతపురం రూరల్ మండలం పరిధిలోని వేరుశెనగ, కంది సాగుచేయని రైతులకు సోమవారం నుంచి ప్రత్యామ్నాయ పంట విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయాధికారి వాసుప్రకాశ్ తెలిపారు. మండంలోని ఆలమూరు, కాట్నేకాలువ, కక్కలపల్లి లోని రైతులకు ఈ-క్రాపింగ్ ఆధారంగా రైతులకు విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పాస్‌బుక్, ఆధార్‌కార్డు తప్పనిసరిగా తీసుకునిరావాలన్నారు.

చెన్నేకొత్తపల్లి: ప్రత్యామ్నాయ పంటలకుసంబంధించి వంద శాతం సబ్సిడీతో సోమవారం నుంచి విత్తనాన్ని పంపిణీచేయడం జరుగుతుందని ఏఓ ఆదినారాయణ తెలిపారు. కొర్ర, సజ్జ, జొన్న విత్తనాలను పంపిణీ చేస్తామన్నారు.

మండలంలో రేపటినుంచి..

కనగానపల్లి: వేరుశనగ సాగుచేసేందుకు అదును దాటిపోయినందున ప్రత్యామ్నాయ పంటలు సాగుచేసుకోవాలని ఏఓజగదీశ్ తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా ప్రత్యామ్నాయ పంట విత్తనాలైన పెసలు, అలసంద, ఉలవ, జొన్న, కొర్రలు ఉచితంగా అందిస్తోందన్నారు.

రైతు సమస్యలు పరిష్కరించాలి

కనగానపల్లి: నియోజకవర్గంలోని రైతు, కూలీల సమస్యలను పరిష్కరించాలని సీపీఎం డివిజన్ కార్యదర్శి కదిరెప్ప డిమాండ్ చేశారు. రైతు సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 31న అన్ని తహసీల్దార్ కార్యాలయాల వద్ద సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ధర్నా కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలన్నారు.

మీకోసం కార్యక్రమానికి హాజరుకండి

అనంతపురం సప్తగిరిసర్కిల్: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగే మీకోసం కార్యక్రమానికి మండలంలోని అన్నిశాఖల అధికారులు హాజరుకావాలని తహసీల్దార్ అన్వర్ హుస్సేన్ పేర్కొన్నారు. తమ సమస్యలను అర్జీల రూపంలో తీసుకురావాలని ఆయన సూచించారు.

రేపటి నుంచి సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు

రాప్తాడు: సబ్సిడీ రుణాలకు సంబంధించి బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ అభ్యర్థులకు మంగళవారం నుంచి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసులు తెలిపారు. 22న గాండ్లపర్తి, బండమీదపల్లి, మామిళ్లపల్లి ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ పరిధిలోని లబ్ధిదారులకు, 23న రాప్తాడు, హంపాపురం, గొందిరెడ్డిపల్లి బ్యాంకుల పరిధిలోని వారికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామన్నారు.

వాహనాల తనిఖీ

ఆంధ్రజ్యోతి, అనంతపురం : నగరంలో ఆదివారం సీఐ మురళీకృష్ణ ఆధ్వర్యం లో ఎస్ఐలు క్రాంతికుమార్, జయపాల్‌రెడ్డి, నారాయణరెడ్డి సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా నెంబర్ లేని 8 ద్విచక్ర వాహనాలను ప్రాంతీయ రవాణా శాఖాధికారులకు అప్పగించారు. 25 త్రిబుల్ రైడింగ్ కేసులు నమోదు చేసి రూ. 2500 జరిమానా వసూలు చేశారు.

వన్‌టౌన్ పోలీసులు ఆధ్వర్యంలో నాకాబందీ.. వన్‌టౌన్ సీఐ సాయిప్రసాద్ సిబ్బందితో కలిసి ఆదివారం టీవీటవర్ సమీపంలోని వివిధ కాలనీల్లో పలు ఇళ్ళను సోదాచేశారు. గతంలో పలుకేసుల్లో ఉన్నవారిని విచారించారు.

ఆకట్టుకున్న 'రంగప్రవేశం'

అనంతపురం టౌన్: నాట్యాభ్యసనలో తొలి ప్రదర్శన అయిన రంగప్రవేశంను ఆదివారం సాయంత్రం ఆర్ఎఫ్ రోడ్డులోని లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించారు. శ్రీనృత్యకళానిల యం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కళ్యాణదుర్గం ఆర్డీఓ కేయస్ రామారావు, డాక్టర్ బాలకుమారి, న్యాయవాది పరిటాల శైలజ మఖ్య అతిథులుగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. చిన్నారులు తమ నృత్య ప్రదర్శనతో అలరించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకుడు ఏఎల్ఎన్ శాస్త్రి, శ్రీనిధి రఘు తదితరులు పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న చిన్నారులు

'భగవంతుడి ప్రతిరూపం తల్లిదండ్రులు'

అనంతపురం టౌన్ : సృష్టిలో భగవంతుడికి ప్రతిరూపం మన తల్లిదండ్రులేనని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం అనంతపురం జిల్లా ఇన్‌చార్జి శారద పేర్కొన్నారు. ఆదివారం సాయిసంస్థ ఆధ్వర్యంలో రామ్‌నగర్‌లోని సురక్ష వృద్ధాశ్రమంలో నిర్వహించిన హ్యాపీసండే కార్యక్రమం జోరుగా హుషారుగా సాగింది. కార్యక్రమానికి శారద ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ... రక్తం పంచి కనిపెంచి ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా తమ పిల్లలను ఉన్నతస్థితికి తీసుకువచ్చిన త ల్లిండ్రులను ఎలాంటి కనికరం లే కుండా బయటకు నెట్టివేస్తున్న ఈ కాలంలో కొందరు సేవాతత్పరులు ఆశ్రమాలద్వారా అలాంటి తల్లిదండ్రులకు ఆశ్రయం కల్పించి వారి బాగోగులు చూసుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సాయిసం స్థ అధ్యక్షుడు విజయసాయికుమార్, సిబ్బంది కిరణ్‌కుమార్, సురక్ష ఆశ్ర మం నిర్వాహకుడు రామకృష్ణ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్‌పై దాడి

ఆంధ్రజ్యోతి, అనంతపురం: రామ్‌నగర్‌కు చెందిన ఆటోడ్రైవర్ నరసింహపై చంద్రబాబు కొట్టాలకు చెందిన చోటు, మరో నలుగురు ఆటోడ్రైవర్లు ఆదివారం రాత్రి దాడి చేశారు. సప్తగిరి సర్కిల్ ఆటోస్టాండులో సీరియల్‌గా ఆటోలు పెట్టుకునే విషయంపై చోటు, నరసింహులు మధ్య వివాదం తలెత్తింది. దీంతో అక్కడే ఒకరిపై ఒకరు దూషణలకు దిగారు. ఇదే క్రమంలో రామ్‌నగర్‌లో వెళ్తున్న నరసింహను చోటుతో పాటు మరో ఐదుగురు దాడి చేయడంతో గాయపడ్డాడు. దీంతో నాల్గవ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

భజనమందిరాన్ని కూల్చివేసిన వారిని కఠినంగా శిక్షించాలి

అనంతపురం టౌన్: హిందూపురంలో వాసవీ మాత భజనమందిరం కూల్చివేతకు పాల్పడిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని వాసవీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ముడియం రమణ, సేవాదళ్ విద్యావిభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సత్రశాల మంజునాథ్ ఆదివారం ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

డాసరే ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ కార్యాలయం ప్రారంభం

అనంతపురం కార్పొరేషన్: అనంతపురం పోలీస్ వెల్ఫేర్ కాంప్లెక్స్‌లో షాప్ నెం.90 లో డాసరే ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్‌చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ గణేష్ నాయుడు మాట్లాడుతూ.... ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ యొక్క సమస్యలపై ఏకతాటిపై ఉండేందుకు కార్యాలయాన్ని ఏర్పరిచినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్ఓ సమాచార శాఖ ఏడీ జయమ్మ, అసోసియేషన్ సభ్యులు గణేష్, రామక్రిష్ణారెడ్డి, మోహన్‌రెడ్డి, జనార్ధన్ సీసీ మెంబర్లు, పాల్గొన్నారు.



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎస్పీ

విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

రామగిరి: మండలంలో వినాయచవితిని పురస్కరించుకుని వినాయక ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసుకునే వారు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని ఎస్ఐశేఖర్ తెలిపారు. ఉత్సవ విగ్రహాలను ఏర్పాటుచేసుకునే ముందు గ్రామపెద్దలు, కమిటీ రామగిరి పోలీస్‌స్టేషన్‌లో అనుమతి తీసుకోవాలన్నారు.

కరస్పాండెంట్లపై దాడి అమానుషం

-జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ డిమాండ్

అనంతపురం అర్బన్: కర్నూలులో కట్టమంచి రామలింగారెడ్డి స్కూల్ కరస్పాండెంట్లపై దాడి చేసిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని జిల్లా ప్రైవేట్ పాఠశాలల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం కమలానగర్‌లో జిల్లా కార్యాలయంలో సంఘం స మావేశం జరిగింది. ఈ సందర్భంగా తొలుత కర్నూలులో విద్యార్థిని మృతికి సంతాపం తెలిపారు. అనంతరం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గంగాధర్, ప్రధాన కార్యదర్శి గోపాల్‌రెడ్డి, సీఆర్ఓ రవిచంద్రారెడ్డి మాట్లాడుతూ.... కర్నూలులో కట్టమంచి రామలింగారెడ్డి పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవ డం బాధాకరమేనన్నారు. అయితే అమ్మాయి మృతదేహాన్ని చూడటానికి ఆస్పత్రికి వెళ్లిన కరస్పాండెంట్లు పుల్లయ్య, శ్రీనివాసులురెడ్డిలపై కొందరు విద్యార్థి సంఘాలు దాడి చేయడం సరికాదన్నారు. వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకుని దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు రక్షణ క ల్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

చెన్నేకొత్తపల్లి: ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందంజలో ఏపీటీఎఫ్‌శాఖ అని ఆశాఖ ధర్మవ రం జోన్ ఉపాధ్యక్షుడు బీకేముత్యాలప్ప పేర్కొన్నారు. స్థానిక బాలికల ఉన్నతపాఠశాలలో ఆదివారం చెన్నేకొత్తపల్లి మండల ఏపీటీఎఫ్ ఎన్నికలను బీకే ముత్యాలప్ప, రాష్ట్రకౌన్సిలర్ బలరాంఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ సభ్యుల అందరి ఆమోదంతో గౌరవాధ్యక్షుడిగా కుమారస్వామి, అధ్యక్షుడిగా మారెప్ప, కార్యదర్శిగా రవీంద్రరెడ్డిను ఎన్నుకున్నారు. అదే విధంగా ఉపాధ్యక్షులుగా నాగభూషణం, ప్రభాకర్,శ్రీనివాసులు, పద్మావతి,కార్యదర్శులుగా శివయ్య, సూర్యప్రకాశ్, లింగారెడ్డి, హేమలత, జి ల్లా కౌన్సిలర్లగా శ్రీదేవి, హేమలత, రామ్మోహన్, బాబయ్య, రవికుమార్, ఆడిటర్స్‌గా నారాయణస్వామి, చంద్రశేఖర్, ఆనంద్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేశామని వారు పేర్కొన్నారు.

పరస్పర దాడి

ఆంధ్రజ్యోతి, అనంతపురం : అనంతపురం రూరల్ మండలం ఎన్ఆర్ కాలనీలో నివాసముంటున్న వన్నూరువలి, అశోక్ అనే యువకులు ఆదివారం పరస్పరం దాడిచేసుకున్నారు. డబ్బులు విషయంలో వీరిద్దరూ ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఇరువర్గాల ఫిర్యాదుల మేరకు రూరల్ పోలీసులు కేసులు నమోదు చేశారు.

'ప్రతిఒక్కరూ సేవాదృక్పథం అలవర్చుకోవాలి'

అనంతపురం వైద్యం : ఈమేరకు సినీహీరో, పద్మభూషన్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి సినీ ప్రస్థానం 40వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆదివారం అంతర్జాతీయ చిరంజీవి ఫెడరేషన్ అధ్యక్షుడు రాజపాళెం శ్రీనివాసులు అధ్యక్షత స్థానిక రెడ్‌క్రాస్‌లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా చిరంజీవి ప్యాన్స్ ఫౌండర్ ప్రసాద్‌రెడ్డి, రెడ్‌క్రాస్ సొసైటీ ఆర్గనైజర్ డాక్టర్ రామాంజినేయులు, కర్ణాటక స్టేట్ ఎసీఎఫ్ అధ్యక్షుడు రాజబాబు, చిరంజీవి సేన అధ్యక్షుడు కాయగూరల లక్ష్మిప్రసాద్ హాజరయ్యారు.

'మంత్రి ఆదినారాయణరెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలి'

అనంతపురం వైద్యం : ఎస్సీలు, డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ తెచ్చిన రిజర్వేషన్‌లపై ఇటీవల మంత్రి ఆదినారాయణరెడ్డి చేసిన వ్యాక్యలను తక్షణమే ఖండించి ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని ఏపీ షెడ్యూల్ కులాల వేల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బాబు, రామాంజినేయులు, ప్రధాన కార్యదర్శి పుల్లన్న, సెక్రటరి సురేష్‌బాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు ఆదివారం ఒక ప్రకటన విడదల చేశారు.

వైసీపీ యూత్ కమిటీ ఎంపిక

రాప్తాడు: మండలంలోని మరూరు గ్రామంలో వైసీపీ నాయకులు ఆ పార్టీ యూత్‌కమిటీని ఎంపిక చేశారు. యూత్‌కమిటీ కన్వీనర్‌గా దాసరి కరుణాయకర్, కార్యదర్శిగా అనీల్‌కుమార్, విరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శులుగా వరుణాధర్‌రెడ్డి, హుస్సేన్, వెంకటేశులు, విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా పవన్, ప్రధాన కార్యదర్శిగా ఓబిరెడ్డి, రైతు విభాగం కమిటీ అధ్యక్షుడిగా వరదారెడ్డి, ప్రధానకార్యదర్శిగా ఈశ్వరయ్యను ఎన్నుకున్నారు.

నేటి నుంచి ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ

గార్లదిన్నె: ప్రత్యామ్నాయ పంటలు వేసే రైతులకు ప్రభుత్వం సోమవారం నుంచి ఉచితంగా విత్తనాలను పంపిణీ చేస్తోందని వ్యవసాయ అధికారి శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఇల్లూరు, కల్లూరు, అగ్రహారం, 22న కనుంపల్లి, సిరివరం, అంకంపేట, ముంటిమడుగు, 23న మర్తాడు, కోటంక, 24న గార్లదిన్నె, బూదేడు, కృష్ణాపురం, 25న పెనకచెర్ల, యర్రగుంట్ల, ఓబుళాపురం, జంబులదిన్నె, 26న కొప్పలకొండ, కేశవాపురం, గ్రామాలకు పంపిణీ చేస్తామన్నారు. విత్తనాలు కావాల్సిన రైతులు భూమి పాసుబుక్కు, ఆధార్‌కార్డుతో స్థానిక వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

గుంటి సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

గార్లదిన్నె: మండల పరిధిలోని కోటంక గ్రామ సమీపంలో వెలసిన గుంటి సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం చివరి వారం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం స్వామివారిని వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం పురోహితులు స్వామివారికి పలు అభిషేకాలు చేశారు. భక్తులు స్వామివారికి బియ్యం, బేడలు సమర్పించి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయంలో స్వామివారి కీర్తనలు పాడుతూ, భజనలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు. అలాగే గార్లదిన్నె, మర్తాడు, కల్లూరు, పెనకచెర్ల డ్యాం తదితర గ్రామాల్లో ఉన్న దేవాలయాల్లో భక్తులు పూజలు చేశారు.

శింగనమలలో : శ్రావణ మాసం చివరి ఆదివారం కావడంతో గంపమలయ్యస్వామికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఏడుకొండల మధ్య వెలసిన స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే అమ్మవారి దేవాలయం వద్ద ఆదివారం భక్తులు పూజలు చేశారు. శివపురం పెద్దమ్మ, నిదనవాడ సుంకులమ్మ, కల్లుమడి నల్లలమ్మ దేవాలయాలకు వందలాది మంది భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు.

గ్రామాల్లో తాగునీటి సమస్య రానివ్వం : జేఈ

శింగనమల: మండలంలోని గ్రామాల్లో తాగునీటి సమస్య రానివ్వమని ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ శ్రీలత తెలిపారు. శింగనమల, చిన్నజలాలపురం, నిదనవాడతోపాటూ పలు గ్రామాల్లో ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామన్నారు. బోర్లలో భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతి గ్రామానికి ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నామన్నారు.

మీకోసంకు హాజరుకండి

శింగనమల: ప్రతి సోమవారం నిర్వహించే మీకోసం కార్యక్రమానికి మండలస్థాయి అధికారులు తప్పక హాజరుకావాలని తహసీల్దార్ జీ నాగేంద్ర తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించే కార్యక్రమానికి ఉదయం 10 గంటలకు అధికారులు రావాలన్నారు.

నార్పలలో : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే మీకోసం కార్యక్రమానికి మండలస్థాయి అధికారులు హాజరుకావాలని శ్రీధర్‌బాబు తెలిపారు. ఆయా గ్రామాలనుంచి సమస్యలపై వచ్చే అర్జీలను స్వీకరించి పరిష్కరించాలన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు

పుట్లూరు : మండలంలోని కడవకల్లుకు చెందిన కుళ్లాయప్ప మద్యం తాగి ద్విచక్రవాహనం నడుపుతుండగా ఆదివారం అరెస్టు చేశామని ఎస్‌ఐ సురేష్‌బాబు తెలిపారు. ఇతన్ని కోర్టుకు హాజరుపరచున్నట్లు తెలిపారు.

వయోజనులకు పరీక్ష

నార్పల: స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఆదివారం మండల కోఆర్డినేటర్ షేర్‌ఖాన్ ఆధ్వర్యంలో వయోజనులకు ఎన్‌ఐఓఎస్ పరీక్షలు నిర్వహించారు. పరీక్షలకు సీ గ్రేడ్‌లో ఉన్న 97 మంది వయోజనులు హాజరయ్యారు. పరీక్షల ద్వారా నిరక్షరాస్యులను అక్షరాశ్యులుగా తీర్చిదిద్దడానికి దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ సాల్మాన్, ఏపీఓ విజయకుమార్, గ్రామ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

నేడు ఎంపీ జేసీ గ్రామాల పర్యటన

యాడికి : మండలంలోని లక్షుంపల్లి, చందన, రాయలచెరువు, యాడికి గ్రామాల్లో సోమవారం ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి పర్యటించనున్నట్లు ఎంపీపీ రంగయ్య తెలిపారు. మండలంలో జరిగిన అభివృద్ధి పనులపై, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలతో చర్చించి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఎంపీ పర్యటిస్తున్నట్లు ఆయన తెలిపారు. పర్యటనకు మండలంలోని ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు.

ద్విచక్ర వాహనాలు ఢీ: ఒకరికి తీవ్రగాయాలు

ఆంధ్రజ్యోతి, అనంతపురం: నగర శివారులోని టీవీ టవర్ సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రామచంద్ర నగర్‌లో నివాసముంటున్న శివ అనే యువకుడు తీవ్ర రక్తగాయాలకు గురయ్యాడు. సదరు యువకుడు జంగాలపల్లి నుంచి ద్విచక్ర వాహనంలో నగరంలోకి వస్తుండగా.... ఇటువైపు నుంచి వెళ్తున్న మరో ద్విచక్ర వాహనం ఢీకొంది. దీంతో శివ బైకు మీద నుంచి కిందపడటంతో తీవ్ర రక్తగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం అతన్ని స్థానికులు అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ట్రాఫిక్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.





పుట్లూరులో నీటితో కళకళలాడుతున్న చెక్‌డ్యాం, పెద్దపప్పూరులో నిండిన ఫారంపాండ్

పుట్లూరులో భారీ వర్షం

పుట్లూరు : మండలంలో శనివారం రాత్రి భారీ వర్షం కురిసింది. రెండు గంటల పాటు కురిసిన వర్షానికి వంకలు పొంగి పొర్లాయి. చెక్‌డ్యాంలు, నీటికుంటలు, ఫారం పాండ్లు నీటితో కళకళలాడుతున్నాయి. తడి ఆరిన వెంటనే జొన్న, పొద్దుతిరుగుడు పంటలు వేస్తామని రైతులు చెబుతున్నారు.

పెద్దపప్పూరులో : మండలవ్యాప్తంగా రెండురోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో మండలంలోని అన్ని ఫారంపాండ్లు, నీటి కుంటలు జలకళను సంతరించుకున్నాయి. రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. భూగర్భజలాలు పెరిగి పంటలకు నీటి అవసరాలు తీరుతాయని రైతులంటున్నారు. అలాగే నీటికుంటలు నిండడంతో నీటి అవసరాలు తీరనున్నాయని రైతులు తెలిపారు.

వయోజనులకు పరీక్షలు



పరీక్షలు రాస్తున్న వయోజనులను ప్రశ్నిస్తున్న స్టేట్ డైరెక్టర్

యాడికి : మండలంలోని రాయలచెరువు, చందన గ్రామాల్లో ఆదివారం సాక్షరభారత్ కేంద్రాల్లో చదువుకుంటున్న వయోజనులకు పరీక్షలు నిర్వహించారు. పరీక్షలను స్టేట్ డైరెక్టర్ అమ్మాజీరావు, డిప్యూటీ డైరెక్టర్ ఉమాదేవి పరిశీలించారు. సాక్షరభారత్ కేంద్రాల్లో చదువు నేర్చుకుంటున్న వయోజనుల సామర్థ్యాన్ని పరీక్షించేందుకు ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. గతంలో నిర్వహించిన పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినవారికి ఇప్పుడే 7వ దశ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్టేట్ డైరెక్టర్ సాక్షరభారత్ కేంద్రాల నిర్వహణను, పరీక్షల నిర్వహణను చూసి సంతృప్తి వ్యక్తంచేశారు. ఆయనతోపాటు సాక్షరభారత్ సూపర్‌వైజర్ జయచంద్రారెడ్డి, మండల కోఆర్డినేటర్ శివయ్య, ఇన్విజిలేటర్ రాధమ్మ, గ్రామకోఆర్డినేటర్లు దేవి, విశ్వనాథ్ పాల్గొన్నారు.

దసరా ఉత్సవాల నిర్వహణపై ఎమ్మెల్యే సమావేశం

తాడిపత్రిటౌన్ : స్థానిక సంజీవనగర్ 2వ రోడ్డులో ఉన్న గాయత్రిమాత దేవాలయంలో రానున్న దసరా ఉత్సవాల నిర్వహణపై ఆదివారం ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి ఆలయ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఉత్సవాలకు ఏర్పాట్లు, పూజాకార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర విషయాలపై ఎమ్మెల్యే కమిటీసభ్యులతో చర్చించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఉత్సవాలు పకడ్బందీగా జరపాలని కమిటీసభ్యులకు సూచించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీసభ్యులు అన్నవరం రాఘవరెడ్డి, నరసింహులు, అంకిరెడ్డి, మహేష్, హర్ష పాల్గొన్నారు.



ఆలయ కమిటీసభ్యులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి

వైభవంగా నాగుల విగ్రహాల ప్రతిష్ఠ

గార్లదిన్నె: స్థానిక సర్పంచు గట్టు ఉషారాణి తోటలో ఆదివారం నాగుల విగ్రహాల ప్రతిష్ఠను వైభవంగా నిర్వహించారు. వేదపండితుల నడుమ హోమాలు, వివిధ పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. వర్షాలు సకాలంలో కురిసి పాడిపంటలు పచ్చగా ఉండి ప్రజలు సుఖశాంతులతో ఉండాలని విగ్రహాలను ప్రతిష్ఠించినట్లు సర్పంచు తెలిపారు.



ప్రతిష్ఠించిన నాగుల విగ్రహాలు

బుక్కరాయసముద్రంలో పోలీసుల నాకాబందీ



బ్రీత్ అనలైజర్ ద్వారా చెక్ చేస్తున్న పోలీసులు

బుక్కరాయసముద్రం : ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రతా చర్యల్లో భాగంగా పోలీసులు ఆదివారం మండల కేంద్రంలో నాకాబందీ చేపట్టారు. ఇటుకలపల్లి సీఐ రాజేంద్రనాథ్ యాదవ్, ఎస్‌ఐ సుధాకర్‌యాదవ్ ఆధ్వర్యంలో వడియంపేట దగ్గర జాతీయ రహదారి-44పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. అధిక వేగంతో వెళ్లే వాహనాలను గుర్తించి వాటికి జరిమానా విధించారు. పోలీసులు డ్రైవ్‌లో ఉండగానే వడియం దగ్గర ప్రమాదాలు జరగకుండా అప్రోచింగ్ రోడ్డుపై ఉంచి డ్రమ్ములను, వాటిపైన ఉంచిన ఎరుపు రంగు జెండాలను మద్యం మత్తులో అనంతపురం నగరంలోని రెవెన్యూ కాలనీకి చెందిన చరణ్‌రెడ్డి, రూరల్ మండలం కక్కలపల్లికి చెందిన షేక్షావలి, రాజీవ్‌కాలనీకి చెందిన తారక్‌నాథ్, రుద్రంపేటకు చెందిన నాగార్జునరెడ్డి అనే నలుగురు యువకులు వాటిని తొలగించి ధ్వంసం చేశారు. ఇది గమనించిన పోలీసులు బ్రీత్ అనలైజర్ ద్వారా వారు మద్యం సేవించినట్లు గుర్తించి వారి దగ్గరున్న నాలుగు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ రద్దు చేయండి

పెద్దపప్పూరు : చిలపలనూలు, శిల్కు, జరీ, చేనేతలకు అవసరమైన రంగులు, రసాయనాలు, చేనేత ఉత్పత్తులపై విధించిన జీఎస్టీ పన్నును పూర్తిగా రద్దుచేయాలని రాష్ట్ర చేనేత జన సమైక్య సభ్యుడు వీరనాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మండలంలోని చేనేత కార్యాలయంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం జులై 1, 2017 నుంచి అన్ని నూలు వస్త్రాలపై జీఎస్టీ విధించిందని, దీని వల్ల 1790-1793మధ్యకాలంలో చేనేత మగ్గాలపై, చేనేత వస్త్ర ఉత్పత్తులపై ఈస్టిండియా కంపెనీ విధించిన పన్నులు గుర్తుకు వస్తున్నాయన్నారు. నూలు, వస్త్రాలపై జీఎస్టీని వెంటనే రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చింతా పురుషోత్తం, చేనేత నాయకుడు పుల్లయ్య పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జేసీ, కళాతపస్వి విశ్వనాథ్‌కు జ్ఞాపికను అందజేస్తున్న ఎమ్మెల్యే, అన్నమయ్య గళార్చనలో పాల్గొన్న చిన్నారులు

కళాతపస్వి కాలుమోపడం తాడిపత్రి ప్రజల అదృష్టం : ఎమ్మెల్యే జేసీ

తాడిపత్రిటౌన్ : దాదాసాహెబ్‌పాల్కే అవార్డు గ్రహీత కళాతపస్వి కే విశ్వనాథ్ తాడిపత్రి పట్టణంలో కాలుమోపడం ఇక్కడి ప్రజలు చేసుకున్న అదృష్టమని ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని పల్లవి ఫంక్షన్ హాలులో ఆదివారం రాత్రి కళాతపస్వికి ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి శాలువాకప్పి మెమొంటోతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదర్శ భావాలు, నైతిక విలువలు కలబోసిన ఆధ్యాత్మిక వాది అని విశ్వనాథ్‌ను పొగడ్తలతో ముంచెత్తారు. అనేక ప్రయోగాలు చేసి సాంఘిక దురాచారాలను తన చిత్రాల ద్వారా ఖండించిన ఆధునిక సంస్కర్త అన్నారు. మరుగునపడిపోతున్న సంగీతానికి జీవం పోశారన్నారు. అందరిలాగా విశ్వనాథ్‌కు వ్యాపార దృష్టి లేదని, జీవితానికి డబ్బే ప్రధానం కాదని తెలిపారు.

కళాతపస్వికి పలువురి సన్మానం : కళాతపస్వి కే విశ్వనాథ్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటలక్ష్మి, వైస్‌చైర్మన్ జిలాన్‌బాషా, మార్కెట్‌యార్డు చైర్మన్ వేలూరి రాజశేఖర్ నాయుడు, మున్సిపల్ కమిషనర్ శివరామక్రిష్ణ సన్మానించారు. ఆయనకు పూలమాలలు వేసి శాలువా కప్పి జ్ఞాపికలతో సన్మానం చేశారు. అంతకుమునుపు బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు జానకిరామయ్యశర్మ, బాలయల్లయ్య, రాఘవేంద్ర, బీసీ సంఘం, టీజేఎఫ్ సంఘం, లయన్స్‌క్లబ్, రోటరీక్లబ్, వాసవిక్లబ్, ఆర్యవైశ్యసంఘం, యాదవసంఘం తదితర సంఘాలు కే విశ్వనాథ్‌ను సన్మానించాయి.

ఆకట్టుకున్న ఏకాదశ అన్నమయ్య గీత గళార్చన : కళాతపస్వి కే విశ్వనాథ్ సమక్షంలో ఏకాదశ అన్నమయ్య పంచశత గీత గళార్చన విశేషంగా ఆకట్టుకుంది. అన్నమయ్య కీర్తనలను చిన్నారులు ఆలపించారు. ఇంటర్నేషనల్ జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్ కార్యక్రమంలో భాగంగా 501మంది చిన్నారులతో గీత గళార్చన నిర్వహించారు. కార్యక్రమంలో తిరుపతికి చెందిన వాద్యబృందం నాగేశ్వరరావు, విజయ్‌కుమార్, ముగళి, సునిల్, హైదరాబాద్‌కు చెందిన మోహన్‌కుమార్‌గాంధీ, శ్రీవాణి విద్యాసంస్థల చైర్మన్ గంగాధర్, ప్రిన్సిపాల్ బాలస్వామి, వాసవిక్లబ్ సభ్యురాలు నాగరాగిణి, మద్దిలేటయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్

localguide



తాడిపత్రి మార్కెట్‌లో

కూరగాయల ధరలు

పచ్చి మిరపకాయలు-రూ.30, టమోట-30, ఉల్లిగడ్డలు-40, ఉర్లగడ్డలు-15, అంకుర వంకాయలు- 30, ముల్లంకాయలు: 40, చిక్కుడుకాయలు-30, మొటిక్కాయలు- 24, బెండకాయలు-24, బీరకాయలు-20, కాకరకాయలు-24, క్యారెట్-40, క్యాబేజీ-20, క్యాలీఫ్లవర్-35, బీట్ రూట్- 25, దోసకాయలు:20, ముల్లంగి : 20, బీన్సు - రూ.50.

తాడిపత్రి సినిమాలు

బీహెచ్ మహల్ : బాహుబలి-2 (సెల్ ఫోన్ :08558222772), లక్ష్మీనారాయణ : జయ జానకీ నాయక (సెల్‌ఫోన్: 9848957005), విజయలక్ష్మి: లై (సెల్‌ఫోన్: 08558-223078), వరలక్ష్మి: నేనే రాజు నేనే మంత్రి (సెల్‌ఫోన్:08558-223078), జయలక్ష్మి: ఫిదా (సెల్‌ఫోన్: 08558- 223078), సాయితేజ: గౌతమ్ నందా (సెల్‌ఫోన్: 08558 -221100), దాదా: ఆనందో బ్రహ్మ

యాడికి: లక్ష్మీప్రియ: నక్షత్రం (సెల్‌ఫోన్: 90592 90284)

మాంసం ధరలు

చికెన్ (కేజీ) : రూ.140, స్కిన్‌లెస్ చికెన్ : 160, మటన్ : 440, చేప: 120, గుడ్లు (100) : రూ.410

గ్యాస్ సమాచారం

అందుబాటులో ఉన్న సిలిండర్లు
ఇండియన్ : 340 హెచ్‌పీ గ్యాస్ : 325

ఎమ్మెల్యే డైరీ

తాడిపత్రి : ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి సోమవారం ప్రజలకు అందుబాటులో ఉంటారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

పెద్దవడుగూరు : మండలంలోని కిష్టిపాడు సమీపంలో ఉన్న ప్రధాన రహదారి వద్ద ద్విచక్రవాహనం, ఆటో ఢీకొన్న ప్రమాదంలో ఒకరు గాయపడ్డారు. కిష్టిపాడుకు చెందిన బాషా పనినిమిత్తం పెద్దవడుగూరుకు వెళుతుండగా ఎదురుగా వచ్చిన ఆటో ఢీకొంది. దీంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు. ఇతన్ని చికిత్స నిమిత్తం రాయలచెరువులోని ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు.

కొళాయి అక్రమ కనెక్షన్లున్న వారికి నోటీసులు

యాడికి : మండలకేంద్రంలో నివాస గృహాలకు అక్రమంగా తాగునీటి కొళాయి కనెక్షన్లు కలిగిన యజమానులకు ఈఓఆర్‌డీ అలివేలమ్మ ఆదేశాల మేరకు పంచాయతీ సిబ్బంది జయరాముడు నోటీసులు జారీచేశారు. 30వ తేదీ లోపు అక్రమ కనెక్షన్లను క్రమబద్ధీకరించుకోవాలన్నారు. లేనిపక్షంలో కనెక్షన్ తొలగించడమే కాకుండా రూ.10వేలు చెల్లిస్తే కొత్త కనెక్షన్ మంజూరు చేస్తామన్నారు.

నేడు పట్టుపరిశ్రమ శాఖ కార్యాలయం ముట్టడి



సమావేశంలో మాట్లాడుతున్న రంగయ్య

తాడిపత్రిటౌన్ : చేనేతల సమస్యలపై సోమవారం పట్టుపరిశ్రమ శాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తున్నట్లు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి రంగయ్య తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేనేత కార్మికులకు పట్టురాయితీ రూ.600 ఇవ్వగా, ప్రస్తుత ప్రభుత్వం రూ.1000కి పెంచిందన్నారు. కానీ అధికారులు సర్వేచేస్తామని చెప్పి పుస్తకాలు తీసుకెళ్లి అర్హులైన చేనేత కార్మికులను తొలగించారన్నారు. ఇది అధికారుల నిర్లక్ష్యమే అన్నారు. ముట్టడి కార్యక్రమానికి చేనేతలందరూ తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో పెద్దపప్పూరు కార్యదర్శి పురుషోత్తం, టౌన్ కార్యదర్శి గంగరాజు, చిరంజీవి, రామమోహన్, రాజగోపాల్, కృష్ణమాచారి పాల్గొన్నారు.

'వాల్మీకులను ఎస్టీలో చేర్చేవరకు ఉద్యమిస్తాం'



సమావేశంలో మాట్లాడుతున్న గుడిసె సీతారాం

తాడిపత్రి : ఎన్నో సంవత్సరాలుగా వాల్మీకులను ఎస్టీలో చేర్చడానికి ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు చేస్తున్న వాగ్దానాలు నీటిమూటలవుతున్నాయే తప్ప ఆచరణ సాధ్యం కాలేదని గుడిసె సీతారాం విమర్శించారు. స్థానిక కార్యాలయంలో ఆదివారం వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి పోరాట సమితి సంఘం రాష్ట్ర నాయకులు గుడిసె సీతారాంను ఘనసన్మానించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాల్మీకులను కేవలం ఓటుబ్యాంకుగా ఉపయోగించుకుంటూ రాజకీయనాయకులు పదవులు పొందుతున్నారన్నారు. ఎన్నికలు వచ్చిన సమయంలో మాత్రం తాము గుర్తొస్తున్నామని, అధికారపీఠం ఎక్కినతర్వాత నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ఆర్థిక, రాజకీయంగా వెనుకబడిన వాల్మీకులను వెంటనే ఎస్టీలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా వాల్మీకుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. ఎస్టీ రిజర్వేషన్ ఉద్యమం కోసం త్వరలో కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. వాల్మీకులను ఎస్టీలో చేర్చాలన్న డిమాండ్‌తో రెండు నెలల క్రితం కర్నూలు జిల్లా మంత్రాలయంలో పాదయాత్ర ప్రారంభించిన తాను ఈనెల 9న అమరావతికి చేరుకున్నానని తెలిపారు. పాదయాత్రలో 1850కి.మీలు నడిచి ప్రతి గ్రామం, పట్టణంలో కులస్థులను కలిసి వారిని చైతన్యవంతులను చేసే ప్రయత్నం చేశానన్నారు. కార్యక్రమంలో సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాధ్యక్షుడు రంగయ్య, వాల్మీకి సంఘం నాయకులు జేవీ గిరి, పోతులయ్య, రాజు, హనుమంతు, నాగరాజు, గంగరాజు, శీన పాల్గొన్నారు.

ఉల్లాసంగా హ్యాపీ సండే

తాడిపత్రిటౌన్ : పట్టణంలోని అశోక్‌పిల్లర్ సర్కిల్ వద్ద ఆదివారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో హ్యాపీ సండే నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ శివరామక్రిష్ణతో పాటు పలువురు ఉద్యోగులు, వార్డు సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. మ్యూజికల్‌చైర్స్, సైకిల్ రేస్ తదితర ఆటలు ఆడారు. ప్రజలు పెద్దఎత్తున గుమికూడి కార్యక్రమాలను తిలకించారు.




మ్యూజికల్ చైర్స్ ఆడుతున్న విద్యార్థినులు, డ్యాన్స్ చేస్తున్న విద్యార్థిని

ఘనంగా బ్లాక్‌లెవెల్ స్పోర్ట్స్



ప్రశంసా పత్రాలు అందచేస్తున్న ఎంఈఓ

తాడిపత్రిరూరల్ : మండలంలోని యర్రగుంటపల్లి జడ్పీహెచ్ స్కూల్‌లో ఆదివారం జాతీయ యువజన సంక్షేమ శాఖ, ప్రగతి పథం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్లాక్‌లెవెల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ నాగరాజు హాజరయ్యారు. వివిధ మండలాల నుంచి క్రీడాకారులు హాజరయ్యారు. వాలీబాల్ క్రీడలో ముచ్చుకోట జట్టు మొదటిస్థానం పొందగా, తాడిపత్రి ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టు రెండో స్థానంలో నిలిచింది. వీరికి ఎంఈఓ నాగరాజు ప్రశంసాపత్రాలు అందచేశారు. కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్రం జిల్లా సమన్వయకర్త శివకుమార్, డీడీఓ శ్రీనివాసులు, దివాకర్‌రెడ్డి, అడ్వకేట్ రాజగోపాల్, ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, భరత్, ఎంసీ నారాయణస్వామి, ప్రగతి పథం యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు నవీన్‌కుమార్, జీవన్ నాగేంద్ర పాల్గొన్నారు.

ఘర్షణలకు పాల్పడకండి

యాడికి : వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా గ్రామాల్లో ఎలాంటి ఘర్షణలకు పాల్పడకూడదని ఎస్ఐ కత్తిశ్రీనివాసులు సూచించారు. ఆదివారం మండలంలోని వెంగన్నపల్లి, పుప్పాల, పుప్పాల తండా, నగరూరు, వేములపాడు గ్రామాల్లో ఆయన పర్యటించారు. గ్రామాల్లోని ఇరువర్గాలవారిని సమావేశపరిచి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలన్నారు. ఎవరైనా ఘర్షణలకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్ఐతో పాటు సిబ్బంది ఉన్నారు.

వాహనాల తనిఖీ

వజ్రకరూరు: మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయం వద్ద ఉరవకొండ, గుంతకల్లు ప్రధాన రహదారిలో ఆదివారం ఎస్ఐ జనార్దన నాయుడు వాహనాల తనిఖీ నిర్వహించారు. అధిక లోడుతో వస్తున్న ఆటోలు, రికార్డులు సక్రమంగా లేని వాహనాలకు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు బాష, కుళ్లాయిస్వామి, పోలీసులు నాగరాజు, షఫి, వెంకటేశ్‌నాయక్, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

వివాహానికి హాజరైన పయ్యావుల శ్రీనివాసులు



వరుడికి శుభాకాంక్షలు తెలుపుతున్న పయ్యావుల శ్రీనివాసులు

ఉరవకొండ: మండల కేంద్రంలోని తొగవీర క్షత్రీయ కల్యాణ మండపంలో ఆదివారం జరిగిన టీడీపీ మైనార్టీ నాయకుడు బేల్దారి బాషా కుమారుడి వివాహానికి పయ్యావుల శ్రీనివాసులు హాజరయ్యారు. వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట టీడీపీ నాయకులు ప్యారం కేశవ, మైనార్టీ నాయకులు రహంతుల్లా అల్లాబకాష్, శివ, తదితరులు ఉన్నారు.

నేటి నుంచి ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ

ఉరవకొండ: స్థానిక మార్కెట్‌యార్డు ఆవరణలో సోమవారం నుంచి 24వ తేదీ వరకు ప్రత్యామ్నాయ పంటలకు అవసరమైన విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు ఏఓ శ్యాంసుందర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆమిద్యాల, రాకెట్ల, కౌకుంట్ల, మైలారంపల్లి, వై రాంపురం, 22వ తేదీన చిన్నముష్టూరు, పెద్దముష్టూరు, మోపిడి, ఇంద్రావతి, రేణుమాకులపల్లి, నిబంగల్లు, 23వ తేదీన లత్తవరం, షేక్షానుపల్లి, రాచర్ల, కోనాపురం, పెన్నహోబిలం, ఉరవకొండ, 24వ తేదీన బూదగవి, వెలిగొండ, రాయంపల్లి, నెరమెట్ల, వ్యాసాపురం గ్రామాలకు అందజేయడం జరుగుతుందన్నారు. ఉదయం 9 గంటల నుంచి 4 గంటల వరకు విత్తనాలు అందజేస్తామన్నారు.

రైతులందరికి జింక్ సల్ఫేట్ ఇవ్వాలి : సీపీఐ

కూడేరు: పంట సాగు చేసిన రైతులందరికి జింక్ సల్ఫేట్‌ను పంపిణీ చేయాలని సీపీఐ మండల కార్యదర్శి పెరుగు సంగప్ప డిమాండ్ చేశారు. ఆదివారం కూడేరులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ఒక్కొక్క రైతుకు 50 కేజీల జింక్ సల్ఫేట్ అందించాలన్నారు.

నిరక్షరాస్యులకు ఎన్ఐఓఎస్ టెస్ట్



ఎన్ఐఓఎస్ పరీక్ష పత్రాలు తీసుకుంటున్న వయోజనులు

కూడేరు: మండలంలోని సాక్షరభారత్ కేంద్రాల్లో ఎన్ఐఓఎస్(నేషనల్ ఇనిస్టిట్యూల్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్) టెస్ట్ నిర్వహించారు. ఆదివారం మండలంలోని వివిధ సాక్షరభారత్ కేంద్రాల్లో దాదాపు 260 మందికి ఎన్ఐఓఎస్ టెస్ట్ నిర్వహించి నట్లు కోఆర్డినేటర్ కృష్ణమూర్తి తెలిపారు. సాక్షరభారత్ కేంద్రాలకు వస్తున్న వారికి ఈ టెస్టులు నిర్వహిం చామని ఆయన తెలిపారు.

నేత్ర మనోహరంగా మాస శివరాత్రి వేడుకలు

కూడేరు: ప్రసిద్ధి చెందిన జోడులింగాల సంగేమేశ్వర ఆలయంలో మాసశివరాత్రి వేడుకలు నేత్రమనోహరంగా సాగాయి. ఆదివారం ఆలయంలో పార్వతీ పరమేశ్వరులకు అభిషేకాలు నిర్వహించారు. మహాన్యాస పూర్వక ఏకవార రుద్రాభిషేకం చేశారు. వేదపండితులు పార్వతీ పరమేశ్వరులకు 30 రకాల ద్రవ్యాలతో అభిషేకం చేశారు. సోమవారం ఆమావాస్య, సూర్యగ్రహణం ఉండటంతో గర్భగుడిని శుద్ధి చేసి స్వామివారికి అభిషేకాలతో పూజలు ప్రారంభిస్తామని పురోహితులు తెలిపా రు.

కార్యకర్త మృతికి సీపీఎం నాయకుల నివాళి

విడపనకల్లు: మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో సీపీఎం కార్యకర్త తిమ్మక్క పదిరోజుల క్రితం మృతి చెం దింది. దీంతో ఆదివారం పెద్దకర్మ సందర్భంగా జిల్లా సీపీఎం నాయకులు ఓబులు, నియోజవర్గం నాయకులు రంగారెడ్డి, తిమ్మక్క చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిమ్మక్క పార్టీకి ఎనలేని సేవలు చేసిందన్నారు. తిమ్మక్క మృతి పార్టీకి తీరనిలోటు అన్నారు.

పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలి

- సీపీఎం రాయలసీమ జిల్లాల సబ్ కమిటీ కన్వీనర్ ఓబులు

ఉరవకొండ: రాయలసీమలోని పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని సీపీఎం రాయలసీమ జిల్లాల సబ్‌కమిటీ కన్వీనర్ ఓబులు డిమాండ్ చేశారు. మండలంలోని మోపిడి, ఇంద్రావతి గ్రామాల్లో ఆదివారం సీపీఎం నాయకులతో కలిసి ఆయన పొలాలను పరిశీలించారు. వరి, మిరప రైతులతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 42 లక్షల ఎకరాల సాగు భూమిలో 25 లక్షల ఎకరాల్లో మాత్రమే పంటలు సాగు చేశారన్నారు. రాష్ట్రంలో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొని ఉన్నాయన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేశారన్నారు. కరువు సమస్యలపై ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకుని రావడానికి సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. పంట బీమా కూడా సరిగా రైతుల ఖాతాల్లోకి జమ కాలేదన్నారు. రైతుల నుంచి కంపెనీలు బీమా సొమ్మును కట్టించుకుని మోసం చేశాయన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఆంజినేయులు, రంగారెడ్డి, విరుపాక్షి, తదితరులు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

బంగారు పతకం సాధించిన విద్యార్థినికి అభినందన

వజ్రకరూరు: బంగారు పతకం సాధించిన విద్యార్థినిని గ్రామస్థులు, బంజారా నాయకులు అభినందించారు. మం డలంలోని వెంకటాంపల్లి పెద్దతండాకి చెందిన ఆరవతరగతి విద్యార్థిని కల్పనబాయి ఆగస్టు 15వ తేదీన అనంతపురంలో సొసైటీ ఫర్ అడ్వాన్స్ యాడ్ అండ్ సైన్స్ టెక్నాలజీ సంస్థ నిర్వహించిన పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించింది. గ్రామంలో బంజారా నాయకులు విద్యార్థినికి ఆదివారం అభినందన సభ ఏర్పాటు చేశారు. స ర్పంచు రామక్క, గ్రామపెద్ద దాసునాయక్, గ్రామస్థులు విద్యార్థిని కల్పనబాయిని అభినందించారు. ఈ సందర్భంగా బంజార జాతీయ నాయకుడు కేశవనాయక్, బం జా రా కాంత్రిదళ్ నాయకుడు సుబ్రహ్మణ్య నాయక్ మాట్లాడుతూ కల్పనబాయి జిల్లా స్థాయిలో వెంకటాంపల్లితండాకు, పాఠశా లకు మంచి పేరును తీసుకు వచ్చిందన్నారు.



బంగారు పతకం చూపుతున్న కల్పనబాయి

గ్రామాల్లో ప్రబలుతున్న విషజ్వరాలు

కూడేరు: మండలంలోని కొర్రకోడు గ్రామంలో విషజ్వరాలు విజృంభించాయి. గ్రామంలో డెంగీ లక్షణాలతో రోగులు ఆస్పత్రుల పాలవుతున్నారు. గ్రామానికి చెందిన గణేష్ అనే యువకుడు అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రిలో డెంగీకి చికిత్స పొందుతున్నారు. గత వారం పదిరోజులుగా విషజ్వరాలు ప్రబలుతున్నా వైద్యులు అటువైపు కన్నెత్తి చూడలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మండలంలో డెంగీ జ్వరాల బారిన పడుతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతోంది. ఇప్పటివరకూ అరవకూరు, కరుట్లపల్లి, శివరాంపేట తదితర గ్రామాల్లో డెంగీ విజృభించింది. కొర్రకోడు గ్రామంలో కూడా డెంగీ లక్షణాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు బాధితులు తెలిపారు. ఇప్పటికే వైద్య ఆరోగ్యశాఖ జాబితాలో కూడేరు మండలం హైరిస్క్ మండలంగా పేరున్నా స్థానిక వైద్యులతోనే సేవలందిస్తున్నారే తప్ప జిల్లా యాంత్రాంగం నుండి ప్రత్యేక క్యాంప్‌లు నిర్వహించి వైద్య సేవలు అందించిన దాఖలాలు లేవు. గ్రామాల్లో పారిశుధ్యం లోపించడం వల్ల దోమలు పెరిగి విషజ్వరాలు వ్యాపింపజేస్తున్నాయని బాధితులు తెలిపారు. గ్రామాల్లో తక్షణం వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని బాధితులు కోరుతున్నారు.

వినాయక చవితిని ప్రశాంతంగా జరుపుకోవాలి : డీఎస్పీ

గుంతకల్లుటౌన్: వినాయక చవితి పండుగను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని డీఎస్పీ శ్రీధర్‌రావు పేర్కొన్నారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ఆదివారం రాత్రి పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ విగ్రహాలను కొలువు దీర్చడానికి పోలీసుల అనుమతి తప్పని సరిగా తీసుకోవాలని అన్నారు. నిమజ్జనం రోజు ఎలాంటి గొడవలు, అల్లర్లకు పాల్పడకుండా ప్రశాంతగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కమిటీ సభ్యులను కోరారు. సమావేశంలో అర్బన్ సీఐ రాజా, అంజుమన్ కమిటీ సభ్యులు, మసీదు కమిటీ సభ్యులు, నగర ఉత్సవ సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హ్యాపీ సండే

గుంతకల్లుటౌన్: మున్సిపాలిటీ ఆధ్వర్యంలో హ్యాపీ సండే కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సరోజీనినాయుడు మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఇంజనీర్ ఈశ్వరయ్య మాట్లాడుతూ కాలుష్య నివారణ, ప్రజల ఆరోగ్యం, తదితర అంశాలపై అవగాహన కల్పించడానికి హ్యాపీ సండే కార్యక్రమాన్ని ప్రతి నెలా ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. విద్యార్థులు ఖోఖో, బ్యాడ్మింటన్, కబడ్డీ, తదితర ఆటలు ఆడారు. యోగా గురువు చింతా మునిస్వామి విద్యార్థుల చేత యోగాసనాలు వేయించారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ వెంకటచలపతి, డీపీఆర్వో రామాంజినేయులు, అర్బన్ ప్లానర్ జావిద్, ఏఈ మహేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయినులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

ఏపీటీఎఫ్ మండల కమిటీ ఏర్పాటు

ఉరవకొండ: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్(ఏపీటీఎఫ్) ఉరవకొండ మండలశాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. స్థానిక విశ్రాంత ఉద్యోగుల సమావేశ భవనంలో ఆదివారం ఏపీటీఎఫ్ జోనల్ సమావేశాన్ని నిర్వహించారు. ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు మండలాల నూతన కమిటీలను ఎంపిక చేశారు. ఉరవకొండ మండల అధ్యక్షుడిగా కిశోర్, ప్రధాన కార్యదర్శిగా సలీంబాషా, గౌరవ అధ్యక్షుడిగా తంబన్న, జిల్లా కౌన్సిలర్లుగా నసీరాబేగం, జయలక్ష్మి, నాగేంద్ర, దాదాఖలందర్, భువనేశ్వరచౌదరి, చంద్రశేఖర్, ఎర్రప్ప, ఉపాధ్యక్షుడు, కార్యదర్శులను కూడా ఎన్నుకున్నారు. వజ్రకరూరు అధ్యక్షుడిగా రాజేశ్, ప్రధాన కార్యదర్శిగా ఇమాంసాబ్, జిల్లా కౌన్సిలర్లుగా వెంకటేశ్వర్లు, జాకీర్‌హుసేన్, వీణాకుమారి, అబ్దుల్ ఖాదర్‌లను ఎన్నుకున్నారు. విడపనకల్లు అధ్యక్షుడిగా మహేశ్వరప్ప, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసులు నియమితులయ్యారు.

కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

ఉరవకొండ: మండల కేంద్రంలోని డ్రైవర్స్, లక్ష్మీనరసింహ కాలనీల్లో మౌలిక సదుపాయలు కల్పించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. కాలనీల్లో వర్షంనీరు నిల్వ ఉన్న గుంతల్లో ఆదివారం వరినాట్లు వేసి నిరసన తెలిపారు. కాలనీలు ఏర్పడి 30 ఏళ్లు కావస్తున్నా సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమం లో వన్నూర్‌సాబ్, మల్లికార్జున, ఏఐటీ యూసీ నాయకులు భీమ, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

నక్కలపల్లిలో వనం - మనం

బెళుగుప్ప: మండలంలోని నక్కలపల్లిలో ఆదివారం ఉపాధి హామీ పథకం కిం ద వనం - మనం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఆంజనేయస్వామి ఆల య మాన్యం ఐదు ఎకరాల్లో టీడీపీ నా యకులు, ఉపాధి కూలీలు మొక్కలు నా టారు. 1000మొక్కలు నాటామని, వాటి సంరక్షణ బాధ్యత కూడా చేపట్టేందుకు ఉపాధి హామీ పథకం కింద చర్యలు తీసుకుంటున్నట్లు ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ అవినాష్ తెలిపారు. టీడీపీ నాయకులు ప్రతాప్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, ఉపా ధి కూలీలు, ఎఫ్ఏ సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

బీసీలు అన్ని రంగాల్లో రాణించాలి

పామిడి: బీసీలు అన్ని రంగాల్లో రాణించాలని బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేశ్‌గౌడ్ పేర్కొన్నారు. స్థానిక అటవీశాఖ కార్యాలయంలో ఆదివారం బీసీ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి బాబావలి, బీసీ సంఘం మండల నాయకులు నారాయణమూర్తి, మనోహర్, రఘు, షేక్షా పాల్గొన్నారు.

బోరు బావులు పూడ్చివేయండి

పామిడి : నగర పంచాయతీ పరిధిలో వృథాగా ఉన్న బోరు బావులను పూడ్చివేయాలని మున్సిపల్ కమిషనర్ నాసీర్‌హుసేన్ పేర్కొన్నారు. పట్టణంలోని పలువీధుల్లో ఆదివారం ఆయన సిబ్బందితో కలిసి పర్యటించారు. నీరులేని ఐదు బోరుబావులను పూడ్పించారు. ప్రజలు తమ వీధుల్లో, ప్రాంతాల్లో ఉన్న బోరుబావులపై సమాచారం అందిస్తే వెంటనే పూడ్చివేస్తామన్నారు.